తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నెల్లూరు fb.com/vaartha

PUBLISHED FROM NELLORE, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

16-12-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 316, పేజీలు : 10+4 వెల : 6.50



సాహితి గత వారం సాహిత్యంపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



ప్రధాని మోడీకి 14 దేశాల అత్యున్నత పురస్కారాలు 5లో

ఇజ్రాయెల్‌కు మొదలైన కౌంట్ డౌన్: బైడెన్




## భారీ ఎన్‌కౌంటర్

## మావోయిస్టు టాప్ కమాండర్ హిడ్మా హతం

**భోపాల్, డిసెంబరు 15:** కరుడుగట్టిన మావోయిస్టు నాయకుడు టాప్ కమాండర్ మడ్కమ్ హిడ్మా అలియాస్ చైతును మధ్యప్రదేశ్ పోలీసులు ఎన్‌కౌంటర్‌లో మట్టుపెట్టారు. బాలాఘాట్ జిల్లాలో హిడ్మా ఉన్నట్లు సమాచారం అందడంతో అటుగా వెళ్లారు. 30 ఏళ్ల హిడ్మా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌జిల్లా మీర్టూర్ ప్రాంతానికి చెందినవాడు. ఆతనిపై 14 లక్షల రివార్డుకూడా ఉంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ పోలీసుల హిట్‌లిస్ట్‌లో ఉన్నాడు. రాష్ట్ర పోలీస్ హాక్‌ఫోర్స్ హిడ్మాను గాంధీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఖాంకోదాదర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హతమయినట్లు ప్రకటించారు. సెక్యూరిటీ దళాలపై అటవీప్రాంతాల్లో అనేకసార్లు ఈ మావోయిస్టు నాయకుడు దాడులకు పాల్పడ్డాడు. మరికొన్ని సార్లు పేల్చివేతలకు పథకరచన చేసినట్లు పోలీస్‌రికార్డుల్లో ఉన్నాయి. మూడు రాష్ట్రాల్లో సంయుక్తంగా 14 లక్షల ≫2

# పెన్షన్ ఇక 3వేలు

### ఆరోగ్యశ్రీ రూ.25లక్షలకు పెంపు

### కేబినెట్ భేటీలో 45 అంశాలకు ఆమోదం

### 11 వైద్యకళాశాలల్లో నెఫ్రాలజీ, న్యూరాలజీ

### ఖాళీ వైద్యపోస్టుల భర్తీకి ఆమోదం

### 7 మెడికల్ కాలేజీల్లో కేన్సర్ విభాగాలు

### ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతికి సంతాపం తెలిపిన సీఎం, మంత్రులు

**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి ఒక్కరు బాగుండాలనే లక్ష్యంతోనే పాదయాత్ర,ఎన్నికల ప్రణాళికలో పలు వాగ్దానాలను చేసామని సీఎం జగన్ వెల్లడించారు. చేసిన ప్రతి వాగ్దానాన్ని నాలుగన్నర ఏళ్ళ తమ పాలనలో అమలు చేసామన్నారు.వైఎస్సార్ ఫించను కానుక పరిధిలో అన్ని వృద్దాప్య,తదితర పెన్షన్లను గరిష్టంగా పెంచామన్నారు.ఇప్పుడు రూ.2750 ఉన్న పెన్షన్ ఇకపై నెలకు రూ. 3000లభిస్తోందన్నారు. ఏపీ మంత్రి మండలి సమావేశం సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన సచివాలయంలోని కార్యనిర్వాహక సమావేశ ప్రాంగణంలో జరిగింది. సీఎం జగన్ ప్రతిపాదన మేరకు రాష్ట్రంలో వైఎస్సార్ పెన్షన్ కానుక మొత్తాన్ని రూ.3వేలకు పెంపు ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.మొత్తం 45అంశాల అజెండా సాగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకున్న పంట నష్టం గురించి చర్చించింది. భారీ వర్షాలతో దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం చెల్లింపు,వారికి అవసరమైన అన్ని సహాయకచర్యలపై మంత్రివర్గం చర్చించింది.ఈ సందర్భంలో సీఎం మాట్లాడుతూ మన రాష్ట్ర కీలక ఆదాయ వనరు వ్యవసాయం అన్నారు. మిచౌంగ్ తుఫాను కారణంగా పంటలు దెబ్బతిని రైతులు భారీగా నష్టపోయారన్నారు.వారిని ప్రభుత్వం సకాలంలో పంటనష్ట పరిహారాన్ని అందిస్తుందన్నారు. వచ్చే సంక్రాంతి నాటికి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలో దెబ్బతిన్న పంటల ఎన్యూమరేషన్ ఈ నెల18 వరకు జరుగుతుందన్నారు.ఈ నెల19నుంచి 22 వరకు సామాజిక తనిఖీ కోసం రైతుభరోసా కేంద్రాల్లో జాబితాలు ఉంచనున్నట్లు తెలిపారు. ఈ నెల 23 నుంచి 25 వరకు రైతులు జాబితాలను పరిశీలించి సవరణలను,అభ్యంతరాలను అధికారులకు తెలియజేయాలన్నారు.ఈ నెల 26వ తేదీన అవి పరిశీలించి జిల్లా కలెక్టర్లు తుది జాబితా ప్రకటిస్తారని సీఎం తెలిపారు. మిచౌంగ్ తుఫాను బాధితులకు నష్టపరిహారం చెల్లింపు అంశంపై చేసిన ప్రతిపాదనలన్నింటిని మంత్రి మండలి ఆమోదించింది.ఆరోగ్యశ్రీ పరిధిలో ఉచిత వైద్యసేవల పరిమితిని రూ.25లక్షల వరకు పెంచుతూ సీఎం స్వయంగా ప్రతి పాదించిన తీర్మానాన్ని మంత్రిమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. ఎట్టి పరిస్థితుల్లో రాష్ట్రంలో వైద్యంఅందక ఒక పేదవాడు మరణించాడనే వ్యాఖ్యను ఎవ్వరు చేయకూడదన్నారు. ఈ కార్యక్రమ పరిధిలో నూతన ఆరోగ్యశ్రీ ≫2

# ముందే ఎన్నికలు!

### నిర్దేశిత షెడ్యూల్ కంటే కొంత ముందుగానే ఎన్నికలు జరిగే అవకాశం ఉందన్న సీఎం జగన్

### మళ్లీ అధిక సీట్లతో గెలుస్తాం

### మంత్రులతో భేటీలో ముఖ్యమంత్రి



**విజయవాడ,డిసెంబర్15,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో నిర్దేశిత షెడ్యూల్ కన్నా కొద్ది రోజులు ముందుగానే ఎన్నికలు జరిగే అవకాశం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అభిప్రాయపడ్డారు.దేశ వ్యాప్తంగా పార్లమెంటు ఎన్నికలతో పాటుగా,మన రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయన్నారు.ఈ ఎన్నికలు దశలు వారీగా జరిగే క్రమంలో మన ఎన్నికలు ఒక 20రోజులు ముందుగా జరిగే అవకాశం ఉండవచ్చునన్నారు. తెలంగాణ వచ్చినట్లు ఏపీలో ముందుగా నోటిఫికేషన్‌కు అవకాశాలున్నాయన్నారు. శుక్రవారం సచివాలయంలో మంత్రిమండలి భేటీ అనంతరం ఆయన అందుబాటులో ఉన్న మంత్రులు, శాసన సభ్యులతో మాట్లాడారు.మనం ఎన్నికలకు పూర్తి సన్నద్ధంగా ఉన్నామన్నారు. అయినప్పటికి క్షేత్ర స్థాయిలో మరింత సమర్థవంతంగా పనిచేయాలన్నారు.గతంలో కంటే ముందుగా ఎన్నికలు షెడ్యూల్ విడుదల కావొచ్చు అన్నారు. మార్చిలో,ఏప్రిల్ నెలల్లో కరెంట్ కోతలు ఉండే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఫిబ్రవరిలో షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందన్నారు. మనం గతంలో కన్నా ఎక్కువ సీట్లు ఈ పర్యాయం ఎన్నికల్లో గెలుస్తామన్నారు.ఆయా నియోజక వర్గాల పరిస్థితులను అంచనా వేసి, అభ్యర్థులను మారుస్తున్నామన్నారు. ఇది లక్ష్యసాధనలో భాగంగా జరుగుతుందన్నారు.అభ్యర్థిని మార్చామంటే ఉన్నవారు అసమర్థులు కాదన్నారు.వారి సేవలను మనం అన్ని విధాలుగా ఉపయోగించుకుంటామన్నారు.వారికి మంచి స్థాయిలో పదవులుంటాయన్నారు.ఈ అంశంలో ఎవ్వరు మరో ఆలోచన చేయవద్దన్నారు.ఏపీలో మళ్ళీ తమ ప్రభుత్వమే వస్తుందని, ప్రజలను నమ్ముకున్నాం, వారికిచ్చిన వాగ్దానాలన్నింటిని నేరవేర్చాం కాబట్టే ఇంత నిర్భయంగా,దీమా ఈ విషయం చెబుతున్నానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.వైఎస్సార్సీపీ తప్ప ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న పార్టీ దేశంలోనే లేదన్నారు.2018లో ప్రజలు మనపై ఎంతో నమ్మకంతో అధికారం ఇచ్చారన్నారు.వారి ఆశల మేరకు పాలన అందించామన్నారు.ప్రజలు మనలను ఈ సారి ఎన్నికల్లో గతంలో కన్నా ఘన విజయం అందిస్తారని తెలిపారు.56 నెలలుగా ప్రజలకు తొలి సేవకుడిగా బాధ్యతగా వ్యవహరించానన్నారు. అధికారం బాధ్యతను ఇచ్చిందన్నారు. మన ప్రభుత్వం సువర్ణాక్షాలతో ≫2

## యలమంచిలిలో 'యువగళం'

**యలమంచిలి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** అనకాపల్లి జిల్లాలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు విశేష స్పందన 22వ రోజు పాదయాత్రకు దారి పొడవున మహిళలు, యువ కులు హర్షధ్వానాలతో హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. యలమంచిలి నియోజక వర్గం మూడవరోజు పాదయాత్ర రాంబిల్లి మండలం పంచదారులలో రాత్రి బస అనం తరం శుక్రవారం ఉదయం 9.45ని.కు పాద యాత్రలో స్తానిక గ్రామాల ప్రజలు పరిష్కరించాలని తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పత్రాలను లోకేష్‌కు టీడీపీ జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు. నారా లోకేష్‌తో పాటు యలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు జనసేన యలమంచిలి నియోజకవర్గం ఇన్‌చార్జి సుందరపు విజయ్‌కుమార్‌లు లోకేష్‌తో పాటు పాదయాత్రలో పాల్గొన్నారు.

## జగన్ పాలనలో 1.47 కోట్ల కుటుంబాలకు సంక్షేమం: సజ్జల



**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్త ప్రతినిధి:** సీఎం జగన్ ప్రభుత్వ పాలనలో 1.47కోట్ల కుటుంబాలకు నేరుగా సంక్షేమం అందుతుందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 31లక్షల మందికి ఇంటిస్థలాలు ఇచ్చామన్నారు. నాడు,నేడు కింద స్కూళ్ళ రూపు రేఖలు మార్చామన్నారు, సంక్షేమ పథకాలను ప్రజలు తమ హక్కుగా వినియోగించుకుంటున్నారన్నారు. వైకాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని ప్రజలు తమ హక్కుగా పొందుతున్నారన్నారు.2014-19 మధ్య సీఎం జగన్ ఉన్న చంద్రబాబు ఉద్దానానికి ఏం చేసాడు. ఉద్దానం కోసం పవన్ కల్యాణ్ ఏం చేసాడు. చంద్రబాబు ఎవరికి కథలు చెబుతాడన్నారు, తుఫాన్లు సంభవించినప్పుడు ఫలానా తక్షణ సాయం చేసానని చంద్రబాబు లెక్కలు చెప్పగలరా? అని ప్రశ్నించారు.తుఫాన్ విషయంలో రూ.22లక్షల 10వేల కోట్లు నష్టం వాటిల్లిందని కేంద్రానికి ≫2

# టిడిపిలోకి ఇద్దరు వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు

### మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఉండవల్లి శ్రీదేవిని పార్టీలోకి స్వాగతించిన చంద్రబాబు, ఇవి రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకొనే ఎన్నికలు: టిడిపి అధినేత

**అమరావతి, డిసెంబర్ 15,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇపుడు డిసెంబర్..జనవరిలో సైకిల్ స్పీడు పెరుగుతుందని, ఫిబ్రవరి నాటికి సైకిల్‌స్పీడ్‌కు ఫ్యాన్ ముక్కలు ముక్కలవుతుందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. కుల, మత,ప్రాంతాలకు అతీతంగా ప్రజలంతా తమ భవిష్యత్, తమ పిల్లల భవిష్యత్ బాగుండాలని కోరుకుంటున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం టిడిపి జాతీయ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉదయగిరి వైకాపా ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖరెడ్డి, తాడికొండ వైకాపా ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవితో సహా రామచంద్రాపురం, తంబళ్లపల్లి, మంత్రాలయం, కోవూరు, ఉదయగిరి, తాడికొండ నియోజకవర్గాల నుంచి భారీ సంఖ్యలో వైకాపా, ఇతర పార్టీల నేతలు, కార్యకర్తలు టిడిపిలో చేరారు. ఈసందర్భంగా చంద్రబాబు అందరికీ పేరుపేరునా స్వాగతం పలుకుతూ మనస్ఫూర్తిగా తెలుగుదేశంపార్టీలోకి ఆహ్వానిస్తున్నామని తెలిపారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. వైకాపాలో ఇప్పటికే ప్రకంపనలు మొదలయ్యాయని అన్నారు. వైకాపా నావకు చిల్లుపడిందని, ఒకసారి చిల్లుపడితే ఎవరూ బయటపడే పరిస్థితి ఉండదన్నారు. దూకేసిన వారుప్రాణాలు కాపాడుకుంటారని చెప్పారు. దానిలోనే ఉన్నవారు మునిగిపోతారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో నాయకులు, ఎవరైనా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రజల సొమ్ముకు ట్రస్టీలుగా ఉండాలన్నారు. హుందాతనంతో కూడిన రాజకీయాలు చేయాలన్నారు. ఈ ప్రభుత్వం వచ్చి నాలుగేళ్ల 9 నెలలు అయ్యిందని, 3 నెలల తర్వాత జగన్ ఎక్కడికి పోతారో కూడ తెలియదన్నారు. ఇన్నేళ్లలో జగన్ ఎపుడైనా ప్రజల్ని కలిశారా? అని అన్నారు. వారి దగ్గరగా చేరి వారి కష్టసుఖాలు తెలుసుకున్నారా ? అని ప్రశ్నించారు. ఆయన అపరిచితుడు అని, సొంతపార్టీ ఎమ్మెల్యేలకు అపాయింట్‌మెంట్ ఇవ్వడని అన్నారు. అమ్మకు, చెల్లికి కూడ అపాయింట్‌మెంట్ ఇవ్వడన్నారు. బాబాయ్‌ను ఏంచేశాడో అందరికీ తెలుసన్నారు. ఆత్మగౌరవం ఉన్నవారు ఎవరూ జగన్ వద్దకు వెళ్లరన్నారు. ఈ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంపైకి ఒక అరాచక సైన్యాన్ని వదిలిపెట్టారని, వైకాపా ఎమ్మెల్యేలు కూడా సిఎం బాటలోనే నియంతలుగా మారారన్నారు. సొంతపార్టీ ఎంపి రఘురామరాజుని పోలీసు కస్టడీలో వేధించారని, ఎవరైనా ఇలా చేస్తారా అని అన్నారు. తనపార్టీ ఎమ్మెల్యేలను ఇష్టమొచ్చినట్టు మార్చేస్తున్నారని, ఎమ్మెల్యేని ప్రజలు ఎన్నుకుంటారని, అలాంటి వారి గౌరవాన్ని కపాడటం అంటే ప్రజల గౌరవాన్నికాపాడటమే అన్నారు. గెలిచినప్పటి నుంచి తన పార్టీ ≫2





శుక్రవారం చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన ఉండవల్లి శ్రీదేవి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి

# సిఎం జగన్‌తో కేంద్రబృందం భేటీ

### వర్షాభావం, తుఫాను అనంతర పరిస్థితిపై సమీక్ష

**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వర్షాభావం, తుఫాను అనంతర పరిస్థితులపై కేంద్ర పరిశీలనా బృందంతో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్, రాష్ట్రప్రభుత్వ ఉన్నతాధికారులు భేటీ అయ్యారు.రాష్ట్రంలో తుఫాను, కరువు పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన రెండు అధికారుల బృందాలు సీఎం జగన్‌తో జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్నారు.క్షేత్ర స్థాయిలో తాము గుర్తించిన అంశాలను చర్చించిన కేంద్ర బృందం. తుఫాను బాధిత ప్రాంతాల్లో విస్తారంగా పర్యటిందామంటూ తాము చూసిన పరిస్థితులను కేంద్ర బృందం వివరించింది.ముందస్తుగానే రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం కావడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించగలిగారని కేంద్రబృందం సీఎం జగన్‌తో వ్యాఖ్యానించారు.సచివాలయాల ద్వారా గ్రామ స్థాయిలో బలమైన వ్యవస్థ ఉందన్న కేంద్ర బృందం. విపత్తు వచ్చిన సందర్భాల్లో క్షేత్ర స్థాయిలో అనుసరిస్తున్న మార్గాలు చూపుతాయన్నారు.కేంద్రం బృందం ఇ-క్రాపింగ్ లాంటి విధానం దేశంలో ఎక్కడా లేదని తెలిపిన కేంద్ర బృందం. ఇవి ఇతర రాష్ట్రాలూ అనుసరించదగ్గవని, ఆయా ప్రభుత్వాలకు తెలియజేస్తామని కేంద్రబృందం తెలిపింది.తుఫాను కారణంగా జరిగిన పంటనష్టం, మౌలిక సదుపాయాలకు ఏర్పడ్డ నష్టాలపై సమగ్ర నివేధిక కేంద్రానికి సమర్పిస్తామని వెల్లడి. రాష్ట్రంలో కరువు పరిస్థితులపై ఈ సమావేశంలో చర్చించిన కేంద్రకమిటీ. తాము పరిశీలించిన అంశాలను వివరించిన కేంద్ర బృందం అధికారులు, అనంతరపురం జిల్లా నుంచి పర్యటన ప్రారంభమై మొత్తంగా ఏడు జిల్లాలో తిరిగామని వెల్లడిచేసారు. మూడు బృందాలుగా జిల్లాల్లో పర్యటించి వర్షాభావ పరిస్థితులపై పరిశీలన చేశామన్న కేంద్రబృందం. అనంతపురం, కర్నూలు, నంద్యాల, సత్యసాయి, చిత్తూరు, అన్నమయ్య, ఎన్టీఆర్ జిల్లాల్లో పర్యటిందామని సభ్యులు తెలిపారు. వర్షాభావం కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలిందామనీ, స్థానిక రైతులతో మాట్లాడి వారి కష్టసుఖాలు తెలుసుకున్నామన్న కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం వ్యవసాయం, ఉద్యానవన పంటలు, పశువులు,తాగునీరు తదితర అంశాలపై చర్చ, జలవనరులు పరిస్థితి, రిజర్వాయర్లలో నీటిమట్టాల పరిస్థితిని ≫2

# ఆ అమాత్యులకు అగ్నిపరీక్ష!

### వైఎస్సార్సీ 'సీట్ల మార్పు' వ్యూహం ఫలించేనా?, దిద్దుబాటులో నిమగ్నమైన అధికారపార్టీ







మంత్రులు ఆదిమూలపు సురేష్ విడదల రజని మేరుగ నాగార్జున

**ఎం.అల్లూరి రెడ్డి/ ఒంగోలు**

రానున్న సార్వత్రిక ఎన్నికలు అధికార పార్టీకి అగ్నిపరీక్షగా మారనున్నాయి. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే పట్ల వ్యక్తమవుతున్న వ్యతిరేకతను చక్కదిద్దేందుకు అధికార వైకాపా శ్రీకారం చుట్టింది.ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గాలతో పాటు జనరల్ నియోజకవర్గాల్లో కూడా పెద్దఎత్తున మార్పులతో దిద్దుబాటులో అధికార పార్టీ నిమగ్నమైంది. తొలి విడతలో ప్రకటించిన 11 నియోజకవర్గాలకు సంబంధించి నియోజకవర్గాల మార్పుల్లో ఆ ముగ్గురు అమాత్యులకు రానున్న ఎన్నికలు సవాళ్లుగా మారనున్నాయి. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయ లోపం, ఎమ్మెల్యేల పనితీరు పట్ల అసంతృప్తి తోడవడంతో అధికారపార్టీ అభ్యర్థుల విజయాలు కష్టసాధ్యంగా మారనున్నాయి. తొలివిడత దిద్దుబాటులోని ఆ ముగ్గురు అమాత్యులకు గడ్డు పరిస్థితులు ఎదురు కానున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని చిలకలూరిపేట, వేమూరు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని సంతనూతలపాడు, యర్రగొండపాలెం, అద్దంకి నియోజకవర్గాలకు కొత్త అభ్యర్థులను ఖరారు చేస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకోవడం జరిగింది. రాష్ట్ర మంత్రులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న విడుదల రజని చిలకలూరిపేట నుండి గుంటూరు పట్టణానికి, వేమూరు నియోజకవర్గం నుంచి ప్రాతినిద్యం వహిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున సంతనూతలపాడుకు, యర్రగొండ పాలెం నియోజకవర్గం నుంచి ప్రాతినిద్యం వహిస్తున్న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను కొండపికి, అద్దంకి జనరల్ నియోజకవర్గానికి హనిమిరెడ్డిని వైకాపా అధిష్టానం నియమించడం జరిగింది. మంత్రుల నియోజకవర్గాల్లో ఒక్క యర్రగొండపాలెం నియోజకవర్గం మినహా మిగిలిన నాలుగు నియోజకవర్గాల్లో అధికార పార్టీకి ప్రతికూల పరిస్థితులు ఎదురుకానున్నాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ విడదల రజని చిలకలూరిపేట నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకోవడంలో విఫలం కావడమే కాకుండా నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నియోజకవర్గానికి చుట్టపు చూపుగా రావడం మినహా ప్రజా సమస్యలు పరిష్కారంలో నిర్లక్ష్యంచేశారంటూ ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయని ప్రజలు వాపోతున్నారు. నియోజకవర్గంలో నెలకొన్న పరిణామాల నేప ≫2

# ఎమ్మెల్సీ షేక్ సాబ్జి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం



ఎమ్మెల్సీ షేక్ సాబ్జి(ఫైల్)

### స్కూలు టీచర్‌గా ప్రారంభించి ఉద్యమనేతగా ప్రస్థానం

### నివాళులర్పించిన నేతలు, అధికారులు

### గాయపడిన గన్‌మన్‌కు చికిత్స



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఎమ్మెల్సీ కారు

**ఉండి,ప్రభాతవార్త:** రాష్ట్ర శాసన మండలి సభ్యులు ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్.ఎల్.సి షేక్ సాబ్జి శుక్రవారం రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండలం చెరుకువాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన అక్కడకక్కడే చనిపోగా గన్‌మెన్ తీవ్ర గాయాలకు గురికావడంతో ఆయనను భీమవరం ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులు హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరారు.ఆయన పిఎను, గన్‌మెన్‌ను మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి ≫2




శుక్రవారం జైపూర్‌లో రాజస్థాన్ కొత్త సీఎం భజన్‌లాల్ ప్రమాణ స్వీకారానికి హాజరైన ప్రధాని మోదీ

# ముందే ఎన్నికలు!

≫లభించేలా పాలన అందించామన్నారు. పేదరికంలో ఉన్నవారు ఉన్నత స్థానానికి వచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు.పేదవాడి గురించి ఆలోచించే ప్రభుత్వం మనదన్నారు, కేబినెట్‌లోను సామాజిక న్యాయం పాటించామన్నారు. అవినీతికి తావులేకుండా పాలన అందించామన్నారు. ఫిబ్రవరిలో ఎన్నికల ప్రణాళిక వస్తుందన్నారు. బహుశా మార్చి,ఏప్రిల్ నెలల్లో రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతాయన్నారు.మనం ఘన విజయం సాధిస్తామన్నారు.చంద్రబాబు అతని దత్తపుత్రుడు ఎన్నో కట్టుకథలు అల్లుతారు. వాటిని వాళ్ళ అనుకూల మీడియాలు నిజం అని నమ్మించాలని చూస్తారు.అయితే ప్రజల్లో మనం ఏమిటనే అంశంపై స్పష్టత ఉంది. మనం అందరికి సంక్షేమాన్ని అందిస్తున్నామన్నారు. అందువలన ప్రజలు మనం మాట ఇస్తే చేస్తామనే నమ్మకంతో ఉంటారన్నారు.వారి పట్ల మనం విశ్వసనీయతతో ఉన్నంత కాలం మనతోనే వారుం టున్నారు.చంద్రబాబు మన వాళ్లని ఆకట్టుకో వడానికి ఈ నాలుగున్నరేళ్లుగా ఎన్నో ఆటలు ఆడుతున్నారు.ప్రజలు ఛీత్కరించిన వారు ఒకరో, ఇద్దరిని ఆకట్టుకున్నారు.ఆ దశలో వారికి ప్రజలు గుణపాఠం చెబుతారు. బాబు, అతని దత్తపుత్రుడు ఎన్ని కుట్రలు చేసినా, విష్షప్రచారం చేసినా మన ఘన విజయాన్ని ఆపలేరన్నారు.




శుక్రవారం న్యూఢిల్లీలో 'మంథన్ శిబిర్'ను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి అర్జున్ ముందా

## టిడిపిలోకి ఇద్దరు వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు

≫ ఎమ్మెల్యేలతో తప్పుడు పనులు చేయించి, ఇపుడు వాళ్లను సీఎం మారుస్తున్నారన్నారు.. జగన్ నియోజకవర్గాలు మార్చిన వారిలో అయిదుగురు దళితులే ఉన్నారని తెలిపారు. బీసీ ఎమ్మెల్యేలను కూడ బలిచేస్తున్నారన్నారు.. పులివెందుల స్థానం బీసీలకు ఇచ్చి అక్కడ బీసీ అభ్యర్థిని గెలిపించాలే, జగన్ ఆదర్శాలు పల్లెవేయాలన్నారు. ఏవో నాలుగు చిల్లర పదవులు దళితులు, బీసీలకు ఇచ్చి, ఉన్నత పదవులు తనవద్దానికి ఇచ్చి, వారిని అక్కున చేర్చుకున్నారన్నారు. ఇదేనా జగన్ సామాజిక న్యాయం? ఆర్థికంగా సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన వర్గాలు, దళితుల్ని బలపరిచినపుడే నిజమైన సామాజిక న్యాయం అమలవుతుందన్నారు.. సొంత పార్టీ ఎమ్మెల్యేలు జగన్‌ముందు మాట్లాడలేరని, మంత్రులు నోరెత్తలేరన్నారు. ఎంపిలు గుమాస్తాల కంటే హీనంగా తయారయ్యారని అన్నారు. ఇవన్నీ చూశాక జగన్‌రెడ్డి 151 మందిని మార్చినా తన ప్రభుత్వం రాదన్నారు..గెలిచే ప్రసక్తే లేదన్నారు. రానున్న ఎన్నికలు నేను ముఖ్యమంత్రిని కావటానికి కాదని, టిడిపి-జనసేన పార్టీలు గెలవటానికి కాదని, రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకునే ఎన్నికలు అని అన్నారు.. మన భవిష్యత్, మన పిల్లల భవిష్యత్ కాపాడుకునే ఎన్నికలు చెప్పారు. ఈ విషయం ప్రతి ఒక్కరూ విజ్ఞతతో ఆలోచించాలని అన్నారు.

## సిఎం జగన్‌తో కేంద్రబృందం భేటీ

≫ చూశామని వెల్లడి. అలాగే ఉపాధిహామీ పథకంపైనా పరిశీలన చేశామన్న కేంద్ర బృందం. ఆర్బీకేలు, ఉచిత పంటల భీమా, డీబీటీ పథకాలు, ఇన్‌పుట్ సబ్సిడీ, కంటిజెన్సీ కింద విత్తనాలు పంపిణీ, అమూల్ పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా మిల్క్ కలెక్షన్ సెంటర్ల ఏర్పాటు, గ్రామ సచివాలయాల వ్యవస్థవన్నీ కూడా తాము స్వయంగా చూశామని వివరించారు. ఈ కార్యక్రమాలు చాలా బాగున్నాయని వెల్లడించారు.కౌలు రైతులకు కూడా ఎక్కడా లేని విధంగా రైతు భరోసా అందించడం అభినందనీయమని పేర్కొన్న కేంద్ర బృందం. వరి కాకుండా ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్లించేలా రైతుల్లో అవగాహన కల్పించాలని కేంద్ర బృందం సూచన చేసింది. ఇదే అంశంపై రాష్ట్రప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను అధికారులు వివరించారు.ఉపాధిహామీ పథకం కింద విస్తారంగా కల్పిస్తున్న పనిదినాలపైనా కేంద్ర బృందానికి వివరాలు తెలిపిన రాష్ట్రాధికారులు. పెండింగులో ఉన్న ఉపాధిహామీ పథకం పనుల బిల్లులను రాష్ట్రానికి వెంటనే వచ్చేలా చూడాలని రాష్ట్రప్రభుత్వ అధికారులు కోరారు.

## 2003లో అలిపిరి దాడిఘటనలో మరో ముగ్గురు నిర్దోషులు

**తిరుపతి,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగరంలో తిరుమలకు ప్రధాన ముఖద్వారమైన అలిపిరివద్ద 2003వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై క్లైమోర్‌మైన్స్ పేల్చి దాడికి పాల్పడిన ఘటనలో ముగ్గురిని నిర్దోషులుగా తిరుపతి కోర్టు ప్రకటించింది. శుక్రవారం తిరుపతి కోర్టులో ఈ కేసు విచారణ జరగడంతో న్యాయమూర్తి ఘటనలో నిందితులుగా శిక్షపడిన రామ్మోహన్‌రెడ్డి, నరసింహారెడ్డి,చంద్రలను నిర్దోషులుగా న్యాయస్థానం ప్రకటించింది. అప్పట్లో 33మందిపై ఈ ఘటనలో కేసు నమోదు చేసిన పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఇంకా కొందరిపై ట్రయల్ కొనసాగుతోంది. ఇప్పటికే ఈ ఘటనలో నిర్దోషులుగా కొల్లం గంగిరెడ్డి, మావోయిస్టునేత సాగర్‌తో సహా పలువురు విడుదలయ్యారు.

## పెన్షన్ ఇక 3వేలు

≫ కార్డులను ఈ నెల18వ తేదీ నుంచి లబ్ధిదారులకు అందిస్తా న్నారు.జనవరి1 నుంచి జగనన్న సురక్ష-2 కార్యక్రమం మొదలవుతుందన్నారు. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల గురించి కీలకంగా ఆలోచన చేయాలన్నారు.ఆయన ప్రతిపాదనను అనుసరించి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రాష్ట్రంలో పెన్షనర్లుకు, కోర్టు ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఏడీ,డీఆర్ చెల్లింపులపై మంత్రివర్గంలో చర్చించి,అందుకు అనుకూలరీతిలో తీర్మానం చేసారు. 50 ఎకరాలలోపు ఉన్న 110 భూకేటాయింపులను ఏపీఐఐసీకి కేటాయింపుపై చర్చ జరిగింది.ఏపీ స్టేట్ సీసీ టీవీ సర్వైలెన్స్ ప్రాజెక్ట్‌కి రూ.552కోట్లు బ్యాంకు నుంచి రుణంగా తీసుకునే అంశంపై మంత్రివర్గంలో చర్చించారు.వివిధ జిల్లాల్లో రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్లు ఏర్పాటుకు ఈ రుణమొత్తాన్ని వినియోగించాలని మంత్రివర్గం నిర్ణయించింది. పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెంలో అదనపు జిల్లా సెషన్స్‌కోర్టు ఏర్పాటు ప్రతిపాదనకు మంత్రివర్గంలో ఆమోదం లభించింది. సాధారణ ఎన్నికల నిర్వహణ దృష్ట్యా 982 పోస్టుల అదనంగా క్రియేట్ చేయడంపై మంత్రివర్గంలో చర్చించారు.సీఐడీ ప్రాంతీయ కార్యాలయం నిర్మాణానికి విజయవాడలోని రాయనపాడులో 20 సెంట్లు కేటాయింపునకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వైఎస్సార్ జగనన్నశాశ్వత భూహక్కు, భూరక్షపథకం కోసం కేబినెట్ ఉపసంఘం,స్టీరింగ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలకు కేబినెట్ అనుమతి నిచ్చింది. యాంటి నక్సల్ ఆపరేషన్‌లో పనిచేసే వారికి 15శాతం అలవెన్స్ పెంపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది.విశాఖలోని నాలుగు కారిడార్లలో లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టు ఉద్దేశించిన డీపీఆర్‌ను మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మఛిలీపట్నంలో ఓ ప్రైవేటు విద్యాసంస్థకు 11 ఎకరాలు కేటాయింపుకు,11 వైద్యకళాశాలల్లో నెఫ్రాలజీ,న్యూరాలజీ విభాగాల్లో 287 పోస్టుల భర్తీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. శ్రీకాకుళం, కాకినాడ,విజయవాడ,ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, అనంతపురంలో వైద్యకళాశాలల్లో అంకాలజీ(క్యాన్సర్) విభాగం ఏర్పాటుకు మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది.కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల మంజూరులో సంస్కరణలకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. వైఎస్సార్ ఆసరా,వైఎస్సార్ చేయూత పథకాల అమలుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.8వ తరగతి విద్యార్థులకు ఇచ్చే బైజూస్ ట్యాబ్‌లు అందజేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గ్రామస్థాయినుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో దేశంలోనే అతిపెద్ద క్రీడా టోర్నమెంట్ అని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.దీనిపై మంత్రి మండలి కీలకంగా చర్చించారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించే దిశలో ఆమోదం తెలిపింది.ఈ మాసాంతం నుంచి జనవరి నెలలోను నిర్వహించే పలు సంక్షేమ కార్యక్రమాలకు మంత్రిమండలి తీర్మానం చేసింది. పీఎస్‌డీ ఎంఎల్సీ షేక్‌సాబ్జీ మృతికి మంత్రిమండలి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది. పీఎస్‌డీ ఎంఎల్సీ షేక్‌సాబ్జీది విలువలు,నిబద్ధతతో కూడిన వ్యక్తిత్వమని సీఎం వ్యాఖ్యానించారు.ఆయన మృతిపట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసారు.ఆయన ఒక దుర్ఘటనలో మరణించడం అత్యంత బాదాకరమన్నారు. ఆయన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని స్పష్టం చేసారు.

# ఆ అమాత్యులకు అగ్నిపరీక్ష!

≫ ధ్యంలో విడదల రజనిని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థిగా ఖరారు చేస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే ఈ నియోజకవర్గంలో నాలుగు గ్రూపులు, ఆరు వర్గాలుగా విడిపోయి ఉన్న నాయకులు, కార్యకర్తలను చక్కదిద్దడం, అంత తేలికయ్యే పని కాదనేది పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, ఏసుపాదం, మున్సిపల్ మేయర్ కావేటి మనోహర్‌నాయుడు, టీడీపీ నుండి వైసీపీలోకి వచ్చిన ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాలి గిరి ఇలా ఎవరికి వారు వర్గాలుగా విడిపోవడంతో ఆ నియోజకవర్గంలో వైసీపీ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. నియోజకవర్గ పరిస్థితులపై అధ్యయనం చేసిన విడదల రజిని మరో నియోజకవర్గానికి వెళ్లే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. కాగా వేమూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జునను సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థిగా ఖరారు చేయడం జరిగింది. సంతనూతలపాడు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సుధాకర్‌బాబు పట్ల వ్యక్తమవుతున్న వ్యతిరేకతను చక్కదిద్దేందుకు మేరుగ నాగార్జునను తీసుకురావడం జరిగింది. అయితే ఈ నియోజకవర్గంలో గ్రూపులతో సతమతమవుతున్న పార్టీని చక్కదిద్దే పనికి ఏనాడు ఎమ్మెల్యే పట్టించుకోలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నియోజకవర్గంలోని పరిస్థితులను చక్కదిద్దేందుకు మూడు జిల్లాల కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి విఫలయత్నం చేశారు. ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రకాశం ఎస్సీ నియోజకవ్గం అయిన యర్రగొండపాలెం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర పట్టణ, పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను కొండపి నియోజకవర్గ అభ్యర్థిగా ఖరారు చేయడం జరిగింది. టీడీపీకి కంచుకోటగా ఉన్న ఆ నియోజకవర్గంలో అధికార పార్టీలో నెలకొన్న గ్రూపుల తగాదాలు సురేష్‌ను అయోమయ్యానికి గురి చేసే పరిస్థితి ఏర్పడింది. గ్రూపులను చక్కదిద్ది బాలినేని ప్రత్యేక చొరువ తీసుకుంటే తప్ప మంత్రి సురేష్ ఈ నియోజకవర్గంలో విజయం సాధించడం అంత తేలికయ్యే పని కాదని పలువురు భావిస్తున్నారు. స్థానభ్రంశ వ్యూహం 90 రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో ఎంత మేరకు సత్ఫలితాలు ఇస్తుందో వేచిచూడాల్సిందే. కొండపి నియోజకవర్గం నుంచి రెండు పర్యాయాలు వరుసగా విజయం సాధించిన బాలవీరాంజనేయస్వామి పట్ల ఎదురవుతున్న వ్యతిరేకతను సొంతం చేసుకుని విజయం సాధించాలన్న ధీమాతో మంత్రి సురేష్ పావులు కదుపుతున్నారు. అద్దంకి నియోజకవర్గం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ఈ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న గొట్టిపాటి రవికుమార్‌ను ఢీకొట్టడం ఏ నేతకు అంత సులువైన పని కాదు. ఆ నియోజకవర్గ సమన్వయకర్త బాచిన కృష్ణచైతన్యను పక్కన పెట్టి హనిమిరెడ్డిని అభ్యర్థిగా ఖరారు చేసింది. మాజీ పార్లమెంటు సభ్యులు వైవీ సుబ్బారెడ్డి సొంత నియోజకవర్గం అయిన అద్దంకి నుంచి వైకాపా జెండా ఎగురవేయాలన్న ఏకైక లక్ష్యంతో హనిమిరెడ్డిని రంగంలోకి దించనున్న వైకాపా అధిష్టానం ఏ మేరకు సత్ఫలితాలు సాధిస్తుందో చూడాల్సిందే. అయితే అసంతృప్తి వ్యక్తం చేసిన ఆ నియోజకవర్గ సమన్వయకర్త కృష్ణచైతన్యను బుజ్జగించడంతో పాటు నియోజకవర్గంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకువచ్చే చర్యలు చేపడితే సమర్ధవంతంగా రవికుమార్‌ను ఢీకొట్టవచ్చన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. వేమూరు నియోజకవర్గానికి వైకాపా అభ్యర్థిగా ఖరారు చేసిన వరికూటి అశోక్‌బాబు గడ్డు పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంది. వేమూరు నియోజకవర్గంలో మంత్రి నాగార్జున నాయకులు, కార్యకర్తలను పట్టించుకోలేదని నియోజకవర్గంలో అధికార పార్టీకి తీవ్ర వ్యతిరేకత ఉందని, రానున్న ఎన్నికల్లో ఇక్కడి నుంచి విజయం సాధించడం కష్టసాధ్యమేనని అధికార పార్టీ నాయకులే బహిరంగంగా వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేయడం జరిగింది. ఒక్క యర్రగొండపాలెం నియోజకవర్గం మినహా గుంటూరు పశ్చిమ, కొండపి, సంతనూతలపాడు, వేమూరు నియోజకవర్గాల నుంచి అధికార పార్టీ అభ్యర్థులు పెద్ద సవాల్‌ను ఎదుర్కోనున్నారు. నాలుగున్నారేళ్ల పాటు నియోజకవర్గ పరిస్థితులను పరిణామాలపై ప్రత్యేక దృష్టి సారించని వైకాపా అధిష్టానం మూడు నెలల కాలంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయవం సాధించేందుకు చేపట్టిన స్థానభ్రంశ వ్యూహం ఏ మేరకు ఫలిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

## ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి టిడిపిలోకి

≫ ట్టుకున్నానని ఉదయగిరి టికెట్టు తనకు ఇవ్వాల్సిందిగా జగన్మోహన్‌రెడ్డిని అభ్యర్థిస్తే నీకు టికెట్టు లేదు వేరే వాళ్లకి ఇచ్చాను అని మోహమాటం లేకండా చెప్పడం చాలా భాధకలిగించిందని ఉదయగిరి నియోజకవర్గంలో వైయస్సార్ సీపీకి నన్ను మించిన క్యాండెట్ లేదని అది ప్రతి ఒక్కరికీ తెలుసని కానీ నాపట్ల జగన్మోహన్‌రెడ్డి మోసం చేసి నన్ను నమ్మించి నట్టేట ముంచాడని తెలిపారు.ఎన్‌టిఆర్ అంటే తనకు యనలేని అభిమానం,గౌరవమని ఆయన ఆశయాలను సిద్ధాంతాలను చంద్రబాబునాయుడు తూచా తప్ప కుండా పటిష్టంగా నిర్వహిస్తున్నాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో నారా లోకేష్‌ను పొగడ్తలతో ముంచెత్తిన ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ లాంటి తెలివిగల యువకుడిని నేను ఇంతవరకు చూడలేదని,ఇప్పుటు పరిపాలిస్తు ముఖ్యమంత్రి, మంత్రుల కంటే నారా లోకేష్ చాలా తెలివైన వాడని,సమర్ధుడని కొనియాడారు. రాబోయే రోజుల్లో తండ్రి కొడుకులు ఈ రాష్ట్రాన్ని,పేదలకు రక్షించేది వారేనని వారిని నమ్మి ఓట్లు వేసి గెలిపించుకుంటేనే జగన్మోహన్‌రెడ్డి రాక్షసపాలనకు అంతం వస్తుందని లేకపోతే అందరం అన్యాయమైపోతామని ఆయన తెలిపారు. మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి తెలుగుదేశం పార్టీ కండుగా కప్పిసాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## జగన్ పాలనలో 1.47కోట్ల కుటుంబాలకు సంక్షేమం: సజ్జల

≫చంద్రబాబు లేఖ రాయడానికి బుద్ధి ఉందా? అని ప్రశ్నించారు,.అసలు చంద్రబాబుకి ఈ రాష్ట్రంతో సంబంధం ఏంటన్నారు.హైదారాబాద్‌లో కూర్చుని రాష్ట్రానికి గెస్ట్‌లా వస్తాడన్నారు. 2019లోనే చంద్రబాబును జనం తిరస్కరించారన్నారు. వాలంటీర్లుకు ఎన్నికలకు సంబంధం లేదన్నారు.చీఫ్ సెక్రటరీ చేసిన ఎల్వీ సుబ్రహ్మణ్యానికి తెలియదా?, నిమ్మగడ్డ రమేష్ తెలియదా? సిటిజన్ ఫోరమ్ చం ద్రబాబు చేత చంద్ర బాబు కోసం ఏర్పాటు చేసిందన్నారు.

**వారం - వర్జ్యం**

తేది : 16-12-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
చవితి రా.8.00, ఉత్తరాషాఢ ఉ.11.05,
వ.ఉ.10.06-11.35,
దు.ఉ.6.29-7.13
శుభసమయం ఉ.7.50-8.30,మూల కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

**వార్తాఫలం**

**మేషం:** ఇతరులు అడిగే ప్రశ్నలకు ఓర్పుగా సమాధానం చెప్పడం మంచిది. గోప్యతకు ప్రాధాన్యతనిస్తారు.

**వృషభం:** ధనమే అన్నింటికీ మూలమనే ఆలోచనలు మీలో బలపడతాయి. దైవదర్శనం.

**మిథునం:** ఆర్థికపురోగతిని సాధించడానికి చేసే శ్రమఫలిస్తుంది. పలుకుబడి హోదా పెంపొందుతాయి.

**కర్కాటకం:** నిష్కారణమైన విమర్శలు,అపవాదులు చోటు చేసుకుంటాయి. దైవదర్శనం.

**సింహం:** నేడు వృత్తి, ఉద్యోగాల పరంగా అధికంగా శ్రమించి సానుకూల ఫలితాలనే సాధిస్తారు.

**కన్య:** ఎంతోకాలంగా కనుమరుగైన ఒకానొక ముఖ్యమైన ఆర్థిక పత్రం నేడు తిరిగి మీకు కనిపిస్తుంది.

**తుల:** విలువైనకాలాన్ని మీకు అనుకూలంగా మలచుకుంటారు. అలవాట్లలో మార్పులు చేస్తారు.

**వృశ్చికం:** క్రమశిక్షణాయుతమైన మీ పద్ధతుల వలన నేడు లాభపడతారు. ధనలాభం.

**ధనుస్సు:** మిత్రులకు మీ వంతు సహాయాన్ని అందజేస్తారు. రాజకీయాలు అమితంగా ఆకర్షిస్తాయి.

**మకరం:** ప్రతిఅధునాతన సాంకేతిక పరికరాలను ఉపయోగించు కొని లబ్ది పొందుతారు. వాహన యోగ సూచన.

**కుంభం:** వ్యాపారాలు మీ ప్రణాళికలు అంచనాల మేరకు అనుకూల దిశలో ఉంటాయి.

**మీనం:** ప్రజా సంబంధాలు అధికంగా కలిగినటువంటి వ్యాపారస్తులకు నేడు అనుకూలంగా ఉంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# టాప్ కమాండర్ హిడ్మా హతం

≫రివార్డు ఆతనిపై కొనసాగుతోంది. స్పెషల్‌జోన్ కమిటీ సభ్యుడు రాజేశ్ అలియాస్ దామాకు అత్యంత సన్నిహితునిగా మెలిగాడు. మావోయిస్టులు పిలుచుకుని రాజ్‌నందఖ్‌గాంవ్, బాలాఘాట్, గోండియా (జీఆర్‌బి) డివిజన్‌లో కీలక నేతగా ఎదిగాడు. హిడ్మాసోదరుడు సీతు మడ్కమ్ కూడా మావోయిస్టు కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్నాడు. మావోయిస్టు ప్లాటూన్‌కు డిప్యూటి కమాండర్‌గాపనిచేస్తున్నాడు. 2023లో ఇప్పటివరకరూ మావోయిస్టులపై మూడు కఠిన చర్యలు తీసుకున్నారు. వీటిలో నలుగురు కరుడుగట్టిన మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. ఎంపి పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన హిడ్మా కరుడుగు గట్టిన మావోయిస్టు అని తన టార్గెట్‌కోసం పోలీసులను కూడా ప్రలోభాలకు గురిచేస్తాడని అధికారులు వెల్లడించారు. 22 మంది సైనికులు మృతిచెంది, అనేకమంది తీవ్ర గాయాలపాలయిన బీజాపూర్ సుక్మా జిల్లా సరిహద్దుల్లో జరిగిన మందుపాతర పేల్చివేతలో కీలక వ్యక్తి. తప్పుడు సమాచారం ఇచ్చి హిడ్మా పోలీసులను ట్రాప్‌చేస్తుంటాడని కూడా గుర్తించారు. హిడ్మా ప్లాన్లు ముందే పసిగడుతూ వచ్చిన సైనికులు 15రోజులపాటు ఆప్రాంతానికి వెళ్లేవారుకాదని బస్తర్‌నుంచి 300 మంది సాయుధ దళసభునయలను తనవద్దకు పిలిపించుకునేవాడని తేలింది. కాగా హాక్ ఫోర్స్ ఎంపి పోలీసులు ఖాంకోదాదర్ అటవీప్రాంతంలో ఉన్నట్లు సమాచారం రావడంతో ముందు లొంగిపోవాలని హెచ్చరికలుచేసారు. మావోయిస్టులు కాల్పులు ప్రారంభించడంతో తమ బృందాలు కూడా ప్రతిగా కాల్పులుజరిపాయని ఆజిల్లా ఎస్‌పి సమీర్ సౌరభ్ వెల్లడించారు. కాల్పులు ముగిసిన తర్వాత హిడ్మా అలియాస్ చైతు మరణించినట్లు గుర్తించామని ఎస్‌పి తెలిపారు.

## ఎమ్మెల్సీ షేక్ సాబ్జి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం

≫ తరలించారు. 216 జాతీయ రహదారిపై వస్తుండగా చెరుకువాడ వద్ద ఈ ప్రమాదం జరిగింది. భీమవరం నుండి ఆకివీడు వెళ్తున్న కారు పంక్చర్ కావడంతో సాబ్జి కారును ఆ కారు ఢీ కొట్టింది. సాబ్జి వయస్సు 56 సంవత్సరాలు ఆయనకు భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. టీచర్స్ ఉద్యమాల్లో పోరాటయోధునిగా ఆయనకు మంచి పేరుంది. టీచర్స్ ఎమ్.ఎల్.సి.గా ఎంపికైన తరువాత అనేక ఉద్యమాల్లో సంఘీభావం వ్యక్తపరుస్తు వారికి అండగా నిలిచారు. సాబ్జి ప్రమాదంలో మరణించినా చివరిగా కూడా ఆయన ఉద్యమంకోసం ప్రాణాలు అర్పించినట్లు అయ్యింది. భీమవరంలో జరుగుచున్న అంగన్‌వాడీ టీచర్ల ఉద్యమానికి సంఘీభావం తెలిపేందుకు ఆయన కారులో బయలుదేరారు. ఈలోగా ప్రమాదానికి బలయ్యారు.స్కూల్ టీచర్‌గా ప్రస్థానం ప్రారంభించిన సాబ్జి ఉపాధ్యాయ సంఘాల్లో ఉద్యమ సూరీడుగా ఎదిగారు.ఆయన మరణవార్త వినగానే జిల్లా కలెక్టర్ పి. ప్రశాంత్, జాయింట్ కలెక్టర్ రామసుందర్‌రెడ్డి, జిల్లా ఎస్పీ. ఉప్పాడ రవిప్రకాశ్ , సిపియం నాయకులు, టీచర్స్ సంఘ నాయ కులు పాల్గొని నివాళులు అర్పించారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:15/12/23

| DAY - SINGAM SERIES Dr No:217 | DAY - KUIL SERIES Dr No:217 |
|---|---|
| 1st Prize Rs.100000/- 562399 | 1st Prize Rs.100000/- 228701 |
| 2nd Prize Rs.7000/- 87523 | 2nd Prize Rs.7000/- 33854 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04982 20724 21588 30623 43726 | 07956 25547 27550 31449 39397 |
| 49844 50972 53085 54561 81332 | 39444 70500 75035 80043 92610 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0618 1905 2109 2528 3211 3592 4820 | 0468 0849 3114 4075 4290 4670 6999 |
| 5016 5497 6363 | 7753 8946 9580 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0405 0510 2363 4755 5069 6083 6120 | 0511 2663 3880 4300 6168 7617 7875 |
| 7437 9758 9848 | 7910 7939 9359 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0062 1408 2624 4307 5469 7406 8986 | 0100 1112 2976 4538 5740 7516 8715 |
| 0198 1415 2802 4443 5584 7543 9146 | 0104 1146 3047 4565 5854 7563 8762 |
| 0214 1521 2900 4450 5737 7553 9193 | 0227 1334 3203 4735 5978 7590 8960 |
| 0257 1550 2906 4520 5849 7577 9205 | 0249 1372 3373 4738 6132 7624 9172 |
| 0364 1577 2980 4618 5887 7626 9370 | 0309 1650 3468 4814 6210 7673 9204 |
| 0428 1915 3179 4671 6085 7675 9403 | 0329 1794 3547 4815 6282 7768 9267 |
| 0561 1942 3390 4699 6253 7759 9770 | 0374 1881 3596 4944 6369 7847 9443 |
| 0562 2175 3403 4720 6281 7943 9778 | 0479 1961 3615 5044 6404 7850 9831 |
| 0747 2176 3449 4750 6450 7976 9959 | 0571 2627 3689 5088 6421 7918 9917 |
| 0846 2333 3548 4841 6591 8095 9961 | 0590 2654 3802 5143 6583 8215 9986 |
| 0865 2344 3966 5010 6779 8373 | 0683 2669 3935 5147 6676 8243 |
| 1004 2361 3983 5274 6811 8411 | 0750 2690 4214 5189 6721 8310 |
| 1108 2451 4179 5327 6927 8748 | 0830 2691 4286 5277 6744 8355 |
| 1125 2507 4195 5343 7280 8808 | 0888 2809 4396 5301 7126 8389 |
| 1385 2601 4282 5447 7351 8948 | 1041 2829 4410 5696 7469 8573 |

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:15/12/23

| DAY - ROSA SERIES Dr No:217 | DAY - DEAR SERIES Dr No:217 |
|---|---|
| 1st Prize Rs.100000/- 354821 | 1st Prize Rs.100000/- 144626 |
| 2nd Prize Rs.7000/- 16399 | 2nd Prize Rs.7000/- 74593 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04632 13808 38778 39813 41787 | 01499 28357 29644 43186 48373 |
| 78549 81907 84682 84744 95228 | 63810 67964 68386 75568 80631 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0199 0780 1430 5899 6067 8552 8572 | 0988 1199 1208 1586 2181 2445 4872 |
| 8799 9845 9910 | 5865 8061 9601 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0653 4451 5559 7674 7851 7957 8464 | 1109 1852 2538 4156 4447 4625 5210 |
| 8576 9299 9701 | 5470 5696 6963 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0289 1456 2893 4156 5635 6666 8934 | 0012 1220 3035 4591 6352 8039 9198 |
| 0314 1552 2895 4282 5680 6856 8935 | 0204 1223 3064 4612 6454 8100 9225 |
| 0371 1813 2983 4424 5706 6998 9173 | 0289 1738 3447 4629 6672 8114 9334 |
| 0401 2021 3253 4472 5781 7056 9212 | 0296 1744 3533 4853 6855 8123 9386 |
| 0469 2069 3287 4531 5833 7468 9326 | 0308 1892 3680 5136 6930 8187 9467 |
| 0551 2120 3306 4562 5928 7641 9423 | 0324 1984 4070 5200 6953 8305 9562 |
| 0586 2190 3525 4686 5964 7818 9555 | 0328 1996 4185 5355 6984 8361 9704 |
| 0644 2238 3559 4805 5977 8015 9627 | 0428 2169 4255 5448 7515 8374 9760 |
| 0704 2320 3683 4909 6018 8162 9629 | 0524 2192 4314 5740 7570 8385 9826 |
| 1141 2473 3710 4936 6532 8227 9633 | 0547 2258 4340 5818 7669 8434 9978 |
| 1260 2607 3766 5029 6544 8330 | 1002 2294 4353 5829 7688 8476 |
| 1302 2667 3823 5147 6560 8757 | 1008 2802 4354 5853 7704 8549 |
| 1316 2691 3830 5224 6580 8884 | 1133 2816 4361 6023 7816 8573 |
| 1367 2827 3927 5302 6617 8915 | 1162 2835 4417 6129 7819 8616 |
| 1426 2841 4067 5399 6634 8919 | 1216 2992 4580 6277 8006 8728 |

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:15/12/23

| DAY - THANGAM SERIES Dr No:217 | DAY - VAIRAM SERIES Dr No:76 |
|---|---|
| 1st Prize Rs.100000/- 464278 | 1st Prize Rs.50000/- 965843 |
| 2nd Prize Rs.7000/- 28952 | 2nd Prize Rs.7000/- 89418 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06967 20649 21455 39573 43190 | 08092 12181 13803 21371 22172 |
| 51663 55370 63809 81064 86112 | 22434 25537 47956 57382 92770 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0238 0505 2245 2966 3331 3774 4076 | 0750 1110 2191 5530 5666 6286 7683 |
| 5276 6143 9645 | 8051 8182 8243 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0516 0881 2388 6465 6781 6963 7795 | 0181 0856 3456 5475 5489 5875 6420 |
| 8220 8571 9627 | 8462 9265 9333 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0049 2084 3831 4615 5529 6535 8996 | 0050 2119 3770 4938 6110 8335 9174 |
| 0106 2097 3879 4721 5576 6855 9020 | 0109 2216 3938 4947 6274 8444 9185 |
| 0122 2141 3919 4746 5709 7016 9038 | 0211 2239 4029 5066 6444 8452 9246 |
| 0212 2165 4159 4760 5729 7071 9226 | 0305 2663 4121 5068 6448 8490 9314 |
| 0326 2178 4178 4913 5825 7174 9301 | 0400 2792 4174 5079 6466 8549 9332 |
| 0344 2473 4330 4947 5839 7583 9309 | 0414 2823 4293 5088 6528 8611 9613 |
| 0517 2484 4352 4988 5843 7697 9332 | 1176 2838 4309 5317 6794 8647 9675 |
| 0656 2628 4354 5080 5893 7718 9423 | 1242 2954 4345 5337 6805 8666 9728 |
| 0708 2674 4392 5166 5936 7787 9634 | 1385 2990 4382 5338 6820 8677 9846 |
| 0877 2783 4400 5311 6137 7817 9696 | 1490 2994 4520 5385 7208 8808 9889 |
| 0949 2864 4467 5379 6199 8009 | 1589 3197 4676 5527 7337 8833 |
| 1747 2937 4495 5401 6273 8811 | 1662 3293 4679 5728 7378 9016 |
| 1785 3603 4525 5407 6305 8845 | 1755 3494 4700 5812 7732 9062 |
| 1813 3718 4549 5493 6375 8876 | 1857 3531 4746 5896 8088 9076 |
| 1854 3808 4553 5513 6491 8914 | 2028 3629 4760 6090 8107 9158 |

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:15/12/23

| DAY - NALLANERAM SERIES Dr No:217 | DAY - MANI SERIES Dr No:76 |
|---|---|
| 1st Prize Rs.50000/- 618249 | 1st Prize Rs.50000/- 824330 |
| 2nd Prize Rs.7000/- 17118 | 2nd Prize Rs.7000/- 67648 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03002 22330 28670 33665 46295 | 07405 23612 27432 49787 52380 |
| 55854 56133 57901 66641 87622 | 61665 81115 96985 97462 99281 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0218 0509 1904 3587 6516 8197 8230 | 2708 2988 4535 5367 5415 5663 6675 |
| 8254 9131 9707 | 7000 7367 8685 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0364 0622 1120 3822 5824 7337 7617 | 0623 0867 2986 4099 5036 5481 6728 |
| 8483 8500 9640 | 6782 8057 9634 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0089 1307 2938 4328 5701 7511 8954 | 0032 1134 2885 3826 5636 7129 8723 |
| 0147 1311 3039 4438 5711 7615 9218 | 0163 1367 2941 3921 5820 7183 8799 |
| 0274 1327 3130 4600 5748 7713 9281 | 0292 1405 2944 3991 5939 7550 8813 |
| 0278 1338 3322 4630 5764 8210 9362 | 0327 1515 3009 4113 6249 7727 9339 |
| 0360 1456 3474 4666 5778 8300 9395 | 0540 1642 3157 4114 6277 7826 9402 |
| 0516 1517 3524 4865 6293 8336 9411 | 0592 1804 3238 4332 6445 7860 9464 |
| 0531 1639 3563 4877 6401 8459 9440 | 0729 2032 3326 4364 6482 8059 9577 |
| 0705 1679 3592 4923 6614 8471 9511 | 0762 2279 3339 4396 6568 8100 9708 |
| 0711 1946 3730 5199 6824 8502 9563 | 0767 2347 3352 4484 6596 8151 9739 |
| 0849 1970 3836 5207 6870 8513 9564 | 0777 2474 3379 4858 6792 8335 9810 |
| 0888 1982 3850 5406 7256 8538 | 0857 2478 3524 4989 6800 8368 |
| 0998 2073 3956 5492 7323 8589 | 0925 2684 3538 5050 6923 8397 |
| 1079 2415 4164 5498 7363 8704 | 1086 2740 3644 5075 6960 8402 |
| 1129 2503 4166 5615 7391 8849 | 1087 2793 3666 5151 7065 8540 |
| 1198 2920 4225 5696 7504 8891 | 1092 2859 3698 5278 7126 8574 |

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:15/12/23

| DAY - KUMARAN SERIES Dr No:217 | DAY - VISHNU SERIES Dr No:217 |
|---|---|
| 1st Prize Rs.50000/- 443639 | 1st Prize Rs.50000/- 582516 |
| 2nd Prize Rs.7000/- 33935 | 2nd Prize Rs.7000/- 64409 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 29495 44266 44566 54156 65926 | 22912 30459 37579 47967 50108 |
| 68468 69384 73328 79351 90285 | 56894 57115 64512 95117 95780 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1732 1800 1891 2522 3736 5706 5910 | 0135 0778 1872 2038 2907 3104 5185 |
| 6210 6767 9148 | 5523 8962 9605 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0004 3887 4090 5018 6255 6984 7338 | 1963 3507 5826 6051 6210 7643 8122 |
| 9626 9742 9813 | 8415 9030 9833 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0059 1437 3755 5301 6377 7455 8896 | 0280 1511 2967 4254 5448 6790 8381 |
| 0100 1456 3777 5418 6602 7747 8999 | 0283 1557 2994 4312 5493 6860 8736 |
| 0147 1733 3799 5547 6619 7947 9187 | 0576 1881 3105 4414 5548 6929 8800 |
| 0320 1993 3864 5630 6761 8153 9211 | 0594 1950 3110 4439 5926 7044 8913 |
| 0578 2230 4417 5719 6911 8301 9461 | 0621 2044 3132 4494 5934 7137 9274 |
| 0630 2265 4446 5731 7004 8310 9574 | 0645 2060 3368 4637 5989 7551 9688 |
| 0678 2297 4464 5763 7105 8410 9662 | 0651 2091 3379 4694 6223 7767 9728 |
| 0710 2332 4472 5825 7112 8485 9757 | 0750 2402 3418 4717 6256 7892 9752 |
| 0988 2650 4687 5865 7148 8488 9858 | 0947 2450 3777 4809 6293 7923 9775 |
| 1028 2688 4854 6034 7167 8532 9886 | 1225 2545 3801 4892 6334 7989 9803 |
| 1196 2891 4997 6064 7173 8534 | 1326 2665 3841 5045 6337 8092 |
| 1329 3391 5035 6166 7175 8851 | 1355 2717 3847 5072 6373 8115 |
| 1335 3393 5096 6199 7291 8854 | 1358 2750 3902 5321 6555 8126 |
| 1377 3668 5211 6303 7310 8869 | 1400 2880 3966 5337 6613 8211 |
| 1394 3739 5227 6313 7380 8892 | 1401 2918 3980 5435 6730 8343 |

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:15/12/23

| SWARNALAXMI SERIES Dr No:217 | DAY - LION SERIES Dr No:76 |
|---|---|
| 1st Prize Rs.50000/- 192313 | 1st Prize Rs.50000/- 256979 |
| 2nd Prize Rs.7000/- 81249 | 2nd Prize Rs.7000/- 91463 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13279 13902 24716 35633 46859 | 12470 23710 34795 45527 56110 |
| 68117 68832 79490 81635 92626 | 67102 67952 78379 89756 91963 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0549 1901 5185 5186 5197 5441 5761 | 0171 0758 1904 2287 3552 4954 5374 |
| 5903 6521 9864 | 5591 7338 8343 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0430 1144 1149 1772 2343 3196 4209 | 1508 1882 2825 4701 5486 6462 7500 |
| 5684 7294 9581 | 8016 9206 9609 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1690 2615 3988 5347 7271 9043 | 0172 2142 3449 4297 6492 7734 8959 |
| 0251 1888 2699 4221 5474 7341 9100 | 0256 2199 3556 4548 6722 7758 8999 |
| 0463 2041 2753 4317 5712 7425 9349 | 0547 2206 3577 4730 6784 7771 9041 |
| 0592 2070 2891 4408 5718 7641 9374 | 0554 2328 3639 4943 6809 7828 9116 |
| 0723 2116 3124 4413 5847 7668 9422 | 0751 2364 3688 4986 6984 7878 9371 |
| 0975 2147 3255 4460 5856 7947 9590 | 0914 2468 3692 5110 7019 7907 9459 |
| 1140 2283 3437 4479 5980 8075 9592 | 1162 2589 3697 5119 7020 8067 9556 |
| 1194 2316 3463 4748 6140 8408 9767 | 1369 2644 3738 5253 7047 8245 9625 |
| 1214 2396 3633 4865 6442 8421 9892 | 1415 2672 3877 5283 7109 8319 9749 |
| 1288 2427 3703 4922 6446 8587 9976 | 1537 2875 3895 5347 7247 8340 9795 |
| 1531 2432 3759 4941 6642 8715 | 1736 2938 3939 5405 7270 8506 |
| 1581 2481 3767 4955 6670 8753 | 1826 2949 4096 5429 7324 8582 |
| 1623 2509 3842 5116 6854 8837 | 1834 2983 4101 5539 7633 8610 |
| 1651 2540 3894 5174 6948 8850 | 2002 3275 4188 6361 7635 8682 |
| 1674 2551 3938 5319 6973 8933 | 2139 3415 4265 6416 7693 8885 |


# పాండ్రంగి వంతెన కల సాకారం చేసిన ముత్తంశెట్టి శ్రీనివాస్



**విశాఖపట్నం, డిసెంబర్ 15, ప్రభాతవార్త** భీమిలి నియోజకవర్గంలో పద్మనాభం మండలం 16కోట్ల 50లక్షల రూపాయలతో పాండ్రంగి వంతెన నిర్మాణ పనులను ప్రారంభించడానికి విచ్చేసిన ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాషనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముందుగా భీమిలి నియోజకవర్గం మూడు మండలాలు , జివిఎంసీ భీమిలి జోన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహారాజుపేట జంక్షన్ వద్ద నుంచి పాండ్రంగి వరకు 400బైకుల ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శంకుస్థాపన చేసిన పెద్దలు పాండ్రంగి గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో 2009 శాసనసభ్యులు ప్రజారాజ్యం పార్టీ తరుపున శాసనసభ్యులుగా ఎన్నికల్లో గెలిచి ఆ రోజు ప్రాండ్రంగి వంతెన నిర్మాణం కోసం వాగ్దానం చెయ్యడం జరిగింది. అనివార్య కారణంగా అనకాపల్లి ఎంపీ గా పోటీ చేయ్యడం అనంతరం భీమిలి నియోజకవర్గంలో 2019 శాసనసభ్యులుగా ఎన్నికైన వెంటనే ముఖ్యమంత్రి పాండ్రంగి వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిందికాని కరోనా కారణంగా ఎస్టిమేట్ ఖర్చులు అధికంగా పెరగడం మంజూరు అయిన నిధులు వంతెన నిర్మాణానికి సరిపోక టెండర్లు రాకపోవడంతో మళ్ళీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దగ్గరకు వెళ్లి మరలా అదనపు నిధులు మంజూరు చేయాలని చెప్పిన వెంటనే ముఖ్యమంత్రి చేయాలని చెప్పిన వెంటనే ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేసి శుక్రవారం వై వి సుబ్బారెడ్డి చేతుల మీదుగా పనులు శంకుస్థాపన చేసుకున్నాం అని తెలిపారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులుగా వచేసిన వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ పాండ్రంగి వంతెన నిర్మాణం కోసం మీ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పట్టు వదలని విక్రమార్కుడిలా కృషి చేసి ముఖ్యమంత్రి తో నిధులు మంజూరు చేయించుకున్నారని పాండ్రంగి తో పాటు భీమిలి నియోజకవర్గం అభివృద్ధికి అవంతి శ్రీనివాస్ పనిచేస్తున్నారని వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో ఉన్న ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ పాండ్రంగి వంతెన నిర్మాణం కోసం వాగ్గానం చేసి తప్పించుకొని తిరిగారు కానీ ఒకే ఒక్కడు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కృషితో మా గ్రామం కల సాకారం చేసిన ముఖ్యమంత్రి అని గ్రామస్థులందరూ ఋణపడి ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో భీమిలి నియోజవర్గం వైయస్సార్ కా ంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జ్ఞానప్రసూనాంబ అమ్మవారికి పసిడి పుష్పాలతో అభిషేకం

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 15 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి.ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్యపూజలు,అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపధ్యంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక శుక్రవారం అమ్మవారికి బంగారు చీరతో ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంకరించారు.ఇటీవల ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఆలయ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం కార్తీక మాసం చివరి రోజు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు.శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది.ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది.



**నిత్యోత్సవం భక్తులకు సంబరం:** శ్రీకాళహస్తీశ్వ రాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీత మౌతుంది. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది.ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారు పుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు.దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది.

**నిత్యకళ్యాణం భక్తుల సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు.
ఆద్మాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్య కళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.

# సిఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్‌లో చేరిన టిడిపి పలమనేరు నేత ఆర్వీ సుభాష్ చంద్రబోస్



**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సమక్షంలో టీడీపీ నేత ఆర్వీ సుభాష్ చంద్రబోస్ వైఎస్సార్సీపీలో చేరారు.చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన ఆర్వీ సుభాష్ చంద్రబోస్ శుక్రవారం సీఎం మజిలీ కార్యాలయంలో సీఎం జగన్ సమక్షంలో వైకాంగ్రెస్ పార్టీలో చేరారు..ఆయనను వైకాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలో సీఎం జగన్ సాదరంగా ఆహ్వానించారు.2014 సార్వత్రిక ఎన్నికల్లో పలమనేరు నియోజకవర్గం నుంచి ఆర్వీ సుభాష్ చంద్రబోస్ టీడీపీ శాసనసభ అభ్యర్థిగా పోటీ చేసారు.ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్సీ కేఆర్‌కె భరత్,పలమనేరు ఎమ్మెల్యే వెంకటగౌడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్వీసుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ తాను రాజకీయ ప్రయో జనాలు ఆశించి అధికార పార్టీలో చేరలే దన్నారు. సీఎం జగన్ గత నాలుగున్నర ఏళ్ళలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడైన పార్టీలో చేరినట్లు తెలిపారు.రాష్ట్ర ప్రజలు మళ్ళీ సీఎంగా జగన్‌నే చూడాలనుకుంటున్నారని తెలిపారు. జగన్ నాయకత్వంలో తాను పనిచేస్తానన్నారు. పార్టీలో అందరితో కలిసి పనిచేస్తానని ఆయన స్పష్టం చేసారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా జనంలోకి తీసుకుని వెళ్ళాలని సీఎం జగన్ సుభాష్ చంద్రబోస్‌కు సూచించారు.

# 2024 ఎన్నికల్లో రాప్తాడు నుంచే మరోసారి పోటీ చేస్తా!

## - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



**అనంతపురం సిటీ, డిసెంబర్ 15 ప్రభాతవార్త** 2024 ఎన్నికల్లో రాప్తాడు నుంచే మరోసారి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందుతానని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో శుక్రవారం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గ పరిధిలో 33 రోడ్ల నిర్మాణానికి టిడిపి హయాంలో పరిటాల కుటుంబ సన్నిహితులు టెండర్లలో పాల్గొని పనులను ప్రారంభించి అర్ధాంతరంగా ఆపేశారన్నారు. ఆ పనులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఆ పనులు రద్దు చేసే అవకాశం కూడా లేకపోవడంతో వారితోనే చేయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వాటిని మెరుగు పర్చుతూ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నియోజకవర్గంలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రోడ్లు కూడా వేయించలేక పోతున్నారని అసత్య ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. ఆయా రోడ్ల విషయంలో వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలను ఆయా గ్రామాల పరిధిలో ఇంటింటికీ పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా నియోజకవర్గంలో 100 రోజుల్లో 100 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లను, డ్రైనేజీలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. దీంతోపాటు తోపుదుర్తి రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణకు నిధులు విడుదల కావాల్సి ఉందని ప్రభుత్వం నుంచి నిధుల విడుదల ఆలస్యమైతే నిర్వాసితులకు తమ సొంత నిధులను అందించి అయినా ఎన్నికల్లోపు తోపుదుర్తి రిజర్వాయర్ నిర్మాణపు పనులను ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. పేరూరు డ్యాంకు తమ హయాంలోనే నీళ్లు తీసుకొచ్చామని, లోకేష్ పాదయాత్ర వల్ల ఈ ఏడాది పేరూరు డ్యాంకు నీళ్లు రాలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తాను ఈ ప్రాంతంలోనే జన్మించానని, తాను మరణిస్తే రాప్తాడు నియోజకవర్గంలోనే కణణం చేస్తారని ఆ ప్రాంత ప్రజల కోసం తాను సంపాదించిన ప్రతి రూపాయిని ఖర్చు పెడతానని స్పష్టం చేశారు. 2024 ఎన్నికల్లో తాను రాప్తాడు నుంచి పోటీ చేస్తానని, రాప్తాడు నుంచి గెలుపొంది మరోమారు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తానని స్పష్టం చేశారు. విలేకర్ల సమావేశంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

# రైతుభేరిని అడ్డుకున్న పోలీసులు

## - అనుమతి లేదంటూ రామచంద్రయాదవ్‌ను ఇల్లు కదలనీయని వైనం

## - ఓటమి భయంతోనే ఆపారని యాదవ్ ఆగ్రహం

**పుంగనూరు, డిసెంబర్ 15 ప్రభాతవార్త :** సదుంలో రైతుభేరీ నిర్వహించడానికి బిసివై అధ్యక్షుడు రామచంద్రయాదవ్ చేసిన ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. గతంలో కూడా సదుం రైతుగర్జన కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు ఆయను వీధినుంచి కదలనీయకుండా చేశారు. శుక్రవారం ఈసీను రిపీట్ అయింది. వివరాలిలా ఉన్నాయి. శు క్రవారం సదుంలో రైతుభేరీ ఖచ్చితంగా నిర్వహిస్తానని ప్రకటించిన ఆయనకు మరోసారి విఘాతం ఎదురైంది. రైతుభేరీ కార్యక్రమానికి ఉదయం ఇంటి వద్దనుంచి యాదవ్ బయలుదేరాలి ఉండగా, పోలీసులు ఆయనను గృహనిర్బంధం చేశారు. అయితే, ఈకార్యక్రమం నిర్వహణకు రాష్ట్రప్రభుత్వం నుంచి అనుమతి లభించకపోవడంతో,రాష్ట్ర హైకోర్టునుంచి తనకు అనుమతి లభించిందని,అమేరకే రైతుభేరీ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లుచేసుకున్నట్లు రామచంద్రయాదవ్ వెల్లడించారు. సభ నిర్వహణకు పుంగనూరు నుంచి సదుం వరకు జెండాలు,ఫ్లెక్సీల ఏర్పాట్లు కూడా పెద్దఎత్తున నిర్వహించేశారు. అయితే, శుక్రవారం ఉదయం ఇంటి వద్దనుంచి సభకు వెళ్లనీయకుండా పోలీసు అధికారులు రామచంద్రయాదవ్ ఇంటిని చుట్టుముట్టారు. ఎటువంటి పరిస్థితుల్లో ఇంటినుంచి బయటకు వెళ్లేందుకు కూడా అనుమతి లేదంటూ పోలీసులు ఆయనను అడ్డగించారు.
ఈనేపథ్యంలో ఆయన తన ఇంట్లో విలేకరుల సమావేశం నిర్వహించి,మంత్రి పెదిరెడ్డిపై విమర్శలు చేశారు.
ఓటమి భయంతోనే సదుంలోనికి రానివ్వడం లేదనన్నారు. జిల్లా ఎస్పీరిషా ంత్ మంత్రి పెద్దిరెడ్డి వ్యక్తిగత పనులకు అంకితమయ్యారని ఆరోపించారు.



# ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టిశ్రీరాములు త్యాగం చిరస్మరణీయం - రాయలసీమ రంగస్థలి నివాళి

**తిరుపతి,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ఉన్న తెలుగువారికోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని భావించి, 57రోజులపాటు ఆమరణదీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని రాయలసీమరంగస్థలి కళాసంస్థ చైర్మన్ గుండాల గోపీనాధరెడ్డి తెలిపారు. తెలుగురాష్ట్రం కోసం తన ప్రాణాలను విడిచిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు. ఆయన మరణానంతరం కేంద్రం దిగివచ్చి ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటుచేసిందన్నారు. తెలుగుప్రజల గుండెల్లో చిరస్థాయిగా పొట్టి శ్రీరాములు నిలిచిపోయారని అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా తిరుపతిలోని పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి కళాకారులు గుండాల గోపీనాధరెడ్డి, కెవిన్ రాజ, అక్కిపల్లి మునికృష్ణయ్యయాదవ్, సుబ్రమణ్యంరెడ్డి, శాంబోలు హరినాథ్, జేజిరెడ్డి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల హక్కుల పోరాటయోధుడు

## - ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతికి లోకేష్ సంతాపం

**అమరావతి, డిసెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతిపట్ల టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ సంతాపం తెలియజేశారు.. ఈమేరకు ఆయన ప్రకటన చేశారు. ఎమ్మెల్యే సాబ్జీ మృతిచెందారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని పేర్కొన్నారు.. శాసన మండలిలో విన్పించే ప్రజల గొంతు మూగ బోయిం దని వ్యాఖ్యానించారు.. ఉపాధ్యాయుల హక్కుల పోరాట యోధుడు షేక్ సాబ్జీ మృతికి నివాళులర్పి స్తున్నానని, ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని లోకేష్ అన్నారు.



# జనసేన ప్రచార విభాగం చైర్మన్‌గా బన్నీ వాస్

**అమరావతి, డిసెంబర్ 15,ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ ప్రచార విభాగం చైర్మన్‌గా బన్నీ వాస్‌ను పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణన నియమించారు.. జాతీయ కేంద్ర కార్యాలయంలో ఈమేరకు నియామక ఉత్తర్వులను ఆయన అందించారు.. ప్రచారం విభాగం పార్టీకి కీలకమైందని, సమన్వయంతో ప్రచార విభాగాన్ని ముందుకు నడిపించాలని పవన్ సూచించారు. పార్టీ ఆశయాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లటంతోపాటు రానున్నఎన్నికల్లో పార్టీ గెలుపునకు వినూత్న కార్యక్రమాలను రూపొందించాలని చెప్పారు. పార్టీ ఉన్నతికి మరింతగా కష్టపడాలని ఈసందర్భంగా బన్నీవాస్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అనంతపురంపై సిపిఐ కన్ను

## - టిడిపి, జనసేన పొత్తుతో బరిలో దిగనున్న కె.రామకృష్ణ

## - అనంతపురం, కళ్యాణదుర్గం స్థానాలపై ప్రయత్నాలు



**అనంతపురం, డిసెంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రస్థాయిలో టిడిపి, జనసేన పార్టీలతో సిపిఐ పొత్తు పెట్టుకుని అనంతపురం జిల్లా నుంచి సిపిఐ తరపున బరిలో దిగాలని సిపిఐ నేతలు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకప్పుడు కమ్యునిస్టులకు అడ్డాగా గుర్తింపు ఉన్న అనంతపురం జిల్లా నుంచే ప్రస్తుతం కూడా ఆ పార్టీ అభ్యర్థులు ఎన్నికల బరిలో దిగాలని యోచిస్తున్నారు. టిడిపి, జనసేన పొత్తుకుదిరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. టిడిపి నేతలతో సిపిఐ నేతలకు మంచి సంబంధాలు, అవగాహన ఉంది. వైసీపీ ప్రభుత్వ విధానాలను సిపిఐ మొదటి నుంచి వ్యతిరేకిస్తూ, ఉద్యమాలు కూడా చేస్తూ వస్తోంది. అదే సమయంలో టిడిపితో మద్దతుగా పలు కార్యక్రమాలను సిపిఐ నేతలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సిపిఐ పొత్తుపెట్టుకుని ఎన్నికల బరిలోకి వెళ్లినట్లే రాబోయే ఎన్నికల్లో ఏపిలో కూడా టిడిపితో పొత్తు పెట్టుకుని సిపిఐ ఎన్నికల బరిలోదిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అందులో భాగంగా అనంతపురం జిల్లాలో అనంతపురం లేదా కళ్యాణదుర్గం శాసనసభస్థానం, గుంతకల్లు శాసనసభ స్థానాలను టిడిపి జనసేన పొత్తులో భాగంగా తమకు కేటాయించాలని సిపిఐ అడిగే అవకాశం ఉంది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విజయవాడ కేంద్రంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఇటీవల కాలంలో అనంతపురంపై ఫోకస్ పెట్టారు. ఇటీవల మాజీ ఎఎస్ఎఫ్ లీడర్లను మాజీ సిపిఐ లీడర్లను కమ్యునిస్టు సానుభూతి పరులతో కూడా సిపిఐ నేతలు ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు తెలియవచ్చింది. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని, పార్టీ బలోపేతం చర్యలు విస్తృతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఇటీవల అనంతపురంలోజరిగిన విస్తృతస్థాయి సమావేశంలో ఆదేశాలు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. అనంతపురం అసెంబ్లీ స్థానం నుంచి గతంలో కె.రామకృష్ణ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ సత్సంభంగాలతో అనంతపురం నగరంలో వివిధ వర్గాలతో పరిచయాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సిపిఐ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తూ వస్తోంది. 1985లో టిడిపితో పొత్తులో భాగంగా సిపిఐ తరుపున కె.రామకృష్ణ పోటీ చేసి అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి బి.నారాయణరెడ్డిపై గెలుపొందారు. ఆ ఎన్నికల్లో రామకృష్ణకు 68,294 ఓట్లు రాగా, బి.నారాయణరెడ్డికి 45,930 ఓట్లు వచ్చాచయి. 1996, 98లో టిడిపి పొత్తులో భాగంగా సిపిఐ అనంతపురం లోక్ సభ నుంచి పోటీ చేసింది. 1996లో అనంతపురంపార్లమెంట్‌కు సిపిఐ అభ్యర్థిగా అడ్వకేట్ రంగప్ప పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన అనంత వెంకటరామిరెడ్డి 78,859 ఓట్లతో గెలుపొందారు. 1998 ఎన్నికల్లో అనంతపురం లోక్ సభ స్థానం నుంచి సిపిఐ అభ్యర్థిగాపోటీ చేసి కె.రామకృష్ణపై కాంగ్రెస్ అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి 82,398 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ విధంగా అనంతపురం అసెంబ్లీలోనూ, అనంతపురం లోక్ సభ స్థానానికి కె.రామకృష్ణ పోటీ చేశారు. కళ్యాణదుర్గం, గుంతకల్లు కొన్ని సందర్భాల్లో సిపిఐ పోటీ చేసి మంచి ఓట్లు తెచ్చుకున్న సందర్భాలు ఉ న్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం టిడిపి, జనసేన కూటమితో ఆంధ్రప్రదేశ్‌లో పొత్తుకుదిరితే అనంతపురం లేదా కళ్యాణదుర్గం స్థానం నుంచి సిపిఐ రాష్ట్ర కార్దయర్శి రామకృష్ణ పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. గుంతకల్లు శాసనసభ స్థానం నుంచి సిపిఐ తరపున పోటీ చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జగదీష్ ఆశలు పెట్టుకున్నాడు. గుంతకల్లు ప్రాంతానికి చెందిన జగదీష్ గుంతకల్లు ప్రాంతంలో పార్టీ తరుపున వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. గుంతకల్లుప్రాంత నాయకులతో వ్యాపార వర్గాలు, కార్మిక వర్గాలతో సంబంధాలు ఉన్నాయి. ఇందులో భాగంగా రాబోయే రోజుల్లో టిడిపి, జనసేన కూటమితో సిపిఐ పొత్తుకుదిరితే అనంతపురం, కళ్యాణదుర్గం స్థానాన్ని గట్టిగా అడిగే అవకాశం ఉంది. కళ్యాణదుర్గం శాసనసభ స్థానంలో టిడిపిలో రెండు వర్గాలు నువ్వానేనా అని పోటీపడుతున్నాయి. ఒకరికిస్తే ఒకరికి కోపం అన్నరీతలో ఎవరికి లేకుండా సిపిఐకి కేటాయించినా ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదు. అనంతపురం అర్బన్ స్థానంలో సిపిఐతోపాటు జనసేన పార్టీ కూడా పొత్తులో భాగంగా అడిగే అవకాశం ఉంది. జనసేన పార్టీ నుంచి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి టిసి.వరుణ్ తదితరులు ఆశిస్తున్నారు. జనసేన తరుపున టిడిపి యువనాయకుడు జెసి పవన్‌రెడ్డి కూడా బరిలో దిగాలని ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

## గుంతల్లో రోడ్డు వెత్తుక్కోవటమే వైఎస్సార్సీ పాలనలో స్పెషల్: లోకేష్

**అమరావతి, డిసెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** సాధారణంగా దేశంలో ఎక్కడైనా రోడ్లపై గుంతలు సహజమని, అయితే జలగన్న జమానాలో గుంతల్లో అక్కడక్కడ మాత్రమే రోడ్డు కన్పించటం వెరైటీ అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.. ఇది యలమంచిలి నియోజకవర్గం తిమ్మరాజుపేట ప్రధాన రహదారి పొడవునా భారీగోతులలో నిండిపోయి రోడ్డు ఎక్కడుందా? అని వెతుక్కునే పరిస్థితి నెలకొంద న్నారు.. ఇటీవల పొరుగు రాష్ట్ర మాజీ సిఎం కెసిఆర్ డబుల్‌రోడ్డు అయితే తెలంగాణ, సింగిల్ రోడ్ అయితే ఎపి' అని ఎగతాళి చేసినా సైకో సిఎం జగన్‌కు పట్టదన్నారు.. అస్తవ్యస్తమైన పాలనతో 12 లక్షల కోట్ల అప్పుతో ఖజానా ఖాళీచేసి రోజువారీ ఖర్చులకు కూడ వెతుక్కునే పరిస్థితి తెచ్చారన్నారు. ఈ దివాళాకోరు సిఎం ముఖం చూసి కాంట్రాక్టర్లు పరారవుతున్నారని పేర్కొన్నారు.

# 20 వేల మంది సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లుకు శిక్షణ

## : రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీశాఖ శిక్షణా డైరక్టర్ జె.మురళి



**రాజవొమ్మంగి, డిసెంబరు 15, ప్రభాతవార్త** రాష్ట్రంలో అల్లూరి, మన్యం జిల్లాలో గల 43 మండలాల్లో 20 వేల మంది సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లకు 500 శిక్షణ పొందిన వారితో సచివాలయ సేవలు మరింత సమర్ధవంతంగా పనిచేస్తూ ప్రజలకు సేవలను అందించడానికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ శిక్షణా డైరక్టర్ జె.మురళి అన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలపరిషత్ వద్ద యంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన జరుగుతున్న శిక్షణా కార్యక్రమానికి ఆయన వచ్చారు. ఈసందర్భంగా ఆయన పాత్రికేయులుతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వారి ప్రత్యేక సూచనలతో మొట్టమొదటిగా అల్లూరి, మన్యం జిల్లాలో శిక్షణ ఇవ్వడం మొట్టమొదటిగా జరుగుతుందన్నారు. సమయపాలన, విధులు, సెలవులకు నిబంధనలు, ఒత్తిడిని అధిగమించి విధుల నిర్వహణ పట్ల యోగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 5కోట్లలో 2 కోట్ల మందికి కులధ్రువపత్రాలను ఇవ్వడం జరిగిందన్నారు. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఒక బృందంగా ఎలా పనిచేయాలనే అంశాలపై ప్రధానంగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో డైరక్టర్ జె.మురళి, యంపిపి గోము వెంకటలక్ష్మి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, శిక్షకులు జె.సుబ్రమణ్యం, యు.దేవప్రియుడు, కె.సుధారాణి, ఎస్,వి.వి.ఎస్.నాగేశ్వరరావు, యు.శ్రీనివాస సుబ్రమణ్యం, చెక్కా రమేష్, అన్వర్, 114 మంది సచివాలయ సిబ్బంది, 254 మంది వలంటీర్లు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల వ్యవస్థఅభివృద్ధి ఘనత చంద్రబాబుదే

**జగ్గయ్యపేట, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో, విభజనాంతరం కూడా అంగన్‌వాడీల వ్యవస్థను అభివృద్ధి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు వహించి ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది వద్దకు వెళ్ళిన రాజగోపాల్ వారికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

**AMARAVATI SMART AND SUSTAINABLE CITY CORPORATION LIMITED**
**Lenin Center, Governorpet, Vijayawada - 520002 (A.P.)**
**E-PROCUREMENT SHORT TENDER NOTICE**
**NIT No. ASSCCL/CITIIS/Phase-I, Dated: 15-12-2023**
**Name of Work:** Establishment of Anganwadi Center at Uddandarayapalem in Tadikonda Constituency under CITIIS Project (5th Call) - **Estimate Cost Rs.1.44 Crores.**
The bids can be downloaded on AP e-procurement portal from **16.12.2023 to 23.12.2023 up to 15:00 Hrs.** Due date for submission of Bid **23.12.2023 up to 15.30 Hrs,** Technical bid opening **23.12.2023 @16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.asscl.ap.gov.in** or **www.crda.ap.gov.in**
**Sd/- MD & CEO ASSCCL**

వార్త

ఒక మనిషిని అతని శత్రువులను బట్టి మాత్రమే కాక స్నేహితులను బట్టి కూడా నిర్ణయించాలి.

-జోసెఫ్ కన్రాడ్

# వరదనీటికి దారేది?

దేశంలో నగరాలు,పట్టణాలు సుందరీకరణకోసం యేటా వేలాది కోట్లరూపాయలు వెచ్చిస్తున్నా శక్తివంచన లేకుండా పాలకులు కృషి చేస్తున్నా ప్రకృతి చేస్తున్న బీభత్సంతో ఆశించిన లక్ష్యాలను చేరుకోలేకపోతున్నది.ప్రకృతిసహాయ నిరాకరణ,కొందరు అధికారులు,దళారుల అవినీతి, నిర్లక్ష్యం, ఆశ్రితపక్షపాతంతో నగరాలు, పట్టణాలు చివరకు కొన్ని గ్రామాలకు కూడా ముంపు నుండి కోలుకోలేకపోతున్నాయి.వాతావరణంలో ఇటీవల చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా ఒకేసారి కుండపోతవర్షాలు ఒకే ప్రాంతంలో కురియడంతో పరిస్థితి విషమిస్తున్నది. దేశంలోకానీ ఆ మాటకొస్తే ప్రపంచ వ్యాప్తంగా కూడా కోట్లాది మంది ముంపునకు గురై నిరాశ్రయులవుతున్నారు. ప్రపంచంలో రకరకాల కారణాలతో సొంత ఊరు, ఇళ్లు వాకిళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలిపోయేవారి సంఖ్యరెండుకోట్ల పదిహేను లక్షలకు చేరుకున్నదని ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంఘం ఇటీవల అంచనా వేసింది. మరొకపక్క మరో ఆరేళ్లలో నిర్వాసితులసంఖ్య ఇరవైఆరు కోట్లకు చేరుకుంటుందని ప్రపంచబ్యాంకు హెచ్చరిస్తున్నది. ఇక భారత్‌లోఎన్నో నగరాలు ముంపును తప్పించుకోలేకపోతున్నాయి. మొన్న చెన్నై నగరం కూడా మిచౌంగ్ తుఫాన్ సృష్టించిన బీభత్సం నుండి నేటికీ కోలుకోలేకపోతున్నది. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయ్యాయి. రహదారులు కాల్వలను తలపించాయి.పలు చోట్ల ఇళ్లల్లోకి వరదనీరు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చెన్నై నగరంతోపాటు పొరుగునున్న కాంచీపురం, చెంగల్‌పట్టు, తిరువళూర్ సహాఅనేక ప్రాంతాలు వరద తీవ్రతను ఎదుర్కొన్నాయి.ఆంధ్రప్రదేశ్ కూడా ఈ తుఫాన్‌తో అతలాకుతలం అయింది. వరదలు, తుఫాన్‌లు లాంటివి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వ్యవసాయరంగానికి జరుగుతున్న అపారనష్టాన్ని అటుంచి నగరాలు కూడాముంపునకు గురై వణికిపోతున్నాయి. విశ్వనగరంగా తీర్చిదిద్దాలని చేస్తున్న ప్రకటనలకు ఈబీభత్సాలు సవాలుగా మారుతున్నాయి. నగరీకరణ పెరుగుతుండడం, పల్లెల నుంచి పట్టణాలకు, నగరాలకు పెద్దఎత్తున జీవనోపాధి కోసం వలసలు పెరగడంతో ఒకపక్క ప్రణాళిక అంటూ ఏదీ లేకుండా విస్తరించిపోతున్నాయి. 1991లో భారత్‌లో దాదాపు మూడువేల ఏడువందల అరవై పట్టణాలకుపైగా ఉండగా, 2011 నాటికి అవి ఎనిమిదివేలకు చేరుకున్నది. ఇప్పుడది పదివేలకు చేరువలో ఉన్నట్టు చెబుతున్నారు. మరో మూడు దశాబ్దాల్లో దేశజనాభాలో సగానికిపైగా ప్రజలు నగరాలకు, పట్టణాలకు చేరుకుంటారని అంచనా వేస్తున్నారు. ప్రణాళిక అంటూ ఏదీలేకుండా విస్తరించిపోతున్నాయి. అయితే వలసవస్తున్న జనాభాకు అనుగుణంగా అవసరాలకు తగ్గట్టుగా పాలకులు పట్టణాలను విస్తరించలేకపోతున్నారు. మురికివాడల నిర్మూలన కార్యక్రమం పెద్దఎత్తున జరుగుతున్నా అంతకు రెట్టింపుస్థాయిలో మురికివాడలు పుట్టుకొస్తున్నాయి.మొత్తం మీదయేటా సంభవించే రకరకాల విపత్తుల్లో దేశం దాదాపు ఎనభైవేల కోట్ల రూపాయలకుపైగా నష్టాన్ని భరించాల్సి వస్తున్నది. అందులో వరదల వల్ల జరుగుతున్న నష్టమే అరవైవేల కోట్లకుపైగా ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. గత పదిహేనేళ్లుగా పడుతున్న వర్షాలు,వరదలు పరిశీలిస్తేఢిల్లీ, చెన్నై, బెంగళూరు,ముంబయి, హైదరాబాద్‌తోసహా ఎన్నో వందలాది నగరాలు, పట్టణాలు ముంపునకు గురయ్యాయి. జనజీవనం స్తంభించిపోతున్నది. రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా నగరాల్లో, పట్టణాల్లో ఉన్న చిన్ననీటి వనరులన్నీ ఆక్రమణలకు గురై అక్కడ కాలనీలు వెలియడంతో ఇళ్లల్లో వరద నీరు చేరి ప్రజలు తలదాచుకోవడానికి లేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి.దేశవ్యాప్తంగా పరిశీలిస్తే ఇలావేలసంఖ్యలో చిన్ననీటి వనరులు కనుమరుగైపోతున్నాయి. చెరువులు, కుంటలే కాదు అనుబంధంగా ఉన్న నాలాలు దురాక్రమణకు గురికావడం సమస్యను మరింత పెంచుతున్నది. పరిరక్షణకు కమిటీలను నియమించుకున్నా అవి కాగితాలకే పరిమితమైపోతున్నాయి. ఒక్క హైదరాబాద్ నగరంలో నాలుగువందలకుపైగా ఆక్రమణలకు గురయ్యాయని అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి.ముఖ్యంగానాలాలను ఆక్రమించుకొని ఏకంగా భవనాలు నిర్మించుకోవడంతో ఆ కాల్వల ద్వారా వెళ్లాల్సి ననీటికి దారిలేక ఇళ్లల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఆక్రమణలను తొలగించేందుకు తరచుగా ప్రయత్నాలు చేస్తున్నా రాజకీయ ఒత్తిడిలతో అర్థాంతరంగా ఆగిపోతున్నాయి. ఈ నీటిముంపును పరిష్కరించేందుకు కోట్లాది రూపాయల వ్యయంతో ఏనాడో ప్రారంభించిన నిర్మాణాలు ఇప్పటికీ పూర్తి కాలేదు. పట్టణాలు, నగరాలకు పెనుసవాలుగా మారుతున్న ఈ వరద నష్టాలను అరికట్టేందుకు ప్రభుత్వం వద్ద కూడా సమగ్రమైన, స్పష్టమైన ప్రణాళిక లేదని చెప్పొచ్చు. వరదలు వచ్చినప్పుడు ఏదో తాత్కాలిక సహాయ కార్యక్రమాలతో చేతులు దులుపుకుంటున్నారు. అందుకే యేడాదియేడాదికి వరదకష్టాలు పెరిగిపోతున్నాయి. రోడ్లమీదనే కాదు రైళ్లు, రైలుపట్టాలు, విమానాశ్రయాల్లోనూ నీరు నిలిచి రవాణా వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తున్నాయి. విద్యుత్ టెలికామ్ వ్యవస్థలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. నగరాలను ముంపు నుంచి కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం నెలకొల్పిన జాతీయ ప్రకృతి విపత్తుల శీఘ్ర స్పందన సంస్థ (ఎమ్‌డీఆర్ఎఫ్) వరద ప్రాంతాల్లో ప్రజలను కాపాడేందుకు కృషి చేస్తున్నది. ప్రాణనష్టాన్ని తగ్గించగలిగినా ఆస్తి నష్టం అపారంగా పెరిగిపోతున్నది. చట్టాలు, నిబంధనలతో సరిపెట్టకుండా ప్రజలు, రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలు అందరు కలిసి పరిష్కారంవైపు అడుగులువేస్తే వరదనీరు, మురికినీటికి దారి దొరుకుతుంది.

ప్రపంచంలో రెండు రకాల మనుషులున్నారు. పనిచేసేవాళ్లు, గొప్పలు చెప్పుకునే వాళ్లు. మొదటి తరహాలో ఉండటమే నయం. అక్కడ పోటీ తక్కువ.



మోతీలాల్ నెహ్రూ

నీ మనస్సును గొప్ప ఆలోచనలతో నింపు. వీరోచితంగా ఆలోచిస్తే వీరుడవవుతావు.



బెంజమిన్ డిజ్రాయిలి

# ప్రజావాక్కు



### విద్యాశాఖ తప్పటడుగులు

**తెలంగాణలో** విద్యా ప్రమాణాలు పెంచడానికి ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి, లక్ష్య అనే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీటిఅమలు, పర్యవేక్షణలో పాఠశాలస్థాయిలో ప్రధానోపాధ్యాయులు,మండలస్థాయిలో ఎంఈవో, ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ హెడ్‌మాస్టర్ ముఖ్యపాత్ర వహిస్తారు. వీరిపైన డిప్యూటీ డీఈవో,డీఈవో,ఆర్‌జెడి ఇలా అధికార క్రమం ఉంటుంది. ఇలా పర్యవేక్షక అధికారులను కాదని వేరే పాఠశాలల ఉపాధ్యాయులతో, ఉపాధ్యాయులను పర్యవేక్షించడం వ్యతిరేకం కూడా. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులతో వేసిన పర్యవేక్షక కమిటీలను రద్దు చేసి గెజిటెడ్ హెడ్‌మాస్టర్, ఎంఈవో, డిప్యూటీ డీఈవో లాంటి పోస్టులను భర్తీ చేయాలి. ఖాళీ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీచేస్తేనే విద్యాశాఖ అభివృద్ధి చెందుతుంది. నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుంది.

-విజయ భాస్కర్, కాజీపేట, హన్మకొండ జిల్లా

### ప్రజల సంక్షేమమే ముఖ్యం

**ఏ పార్టీ** వచ్చినా ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి. పార్టీలు వ్యక్తిగతం వేరు, ప్రజల సంక్షేమం వేరు. చదివేశక్తి ఉన్నా డబ్బు లేక కొందరు చదవలేరు. వ్యాధి ముదురుతున్నా, డబ్బులు లేక చికిత్స లేక మరణిస్తున్నవారెందరో. అలాగే నిరుద్యోగం,పేదరికం,వ్యాధులు, నిరక్షరాస్యత ఇలా సవాలక్ష సమస్యలపై పోరు సాగించాలి. ప్రజలను కులాలవారీగా విభజించి, పాలించడం అన్యాయం. ప్రజలకు ఉన్నవాడు, లేనివాడు పేరున విభజించి, ఉన్నవాడికి సహాయ నిరాకరణ, లేనివాడికి సహాయం ఇలా చేస్తే భారతావని ఇప్పటికే అభివృద్ధి చెందేది. కొత్త పాలకులు అయినా పాత విధానాలు వీడి కొత్త విధానాలతో పాలన చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి.

-వి.కనకమ్మ, విశాఖజిల్లా

### జయ జయహే తెలంగాణ

**తెలంగాణ** ఉద్యమ సమయంలో ముక్కోటి గొంతుకలు ఒక్కటై పాడిన గీతం జయజయహే తెలంగాణ. అందెశ్రీ గారురాసిన ఈ గీతం రాష్ట్ర గీతం కావాలని తెలంగాణ ప్రజలందరి కోరిక. రాష్ట్ర ప్రభుత్వం ఈ గీతాన్ని రాష్ట్ర గీతంగా అధికారికంగా ప్రకటించాలి.

-రంగు శశిగౌడ్, సిద్ధిపేట

### ఉచితాలతో సోమరిపోతులు

**నేటిరాజకీయ** నేతలు ఉచితమంత్రం జపిస్తున్నాయి. ప్రజలను బద్ధకస్తులుగా తయారుచేస్తున్నారు.అందరూ ఒకేలాగ ఉండరు. వారికి తెలిసిన విద్యతో బతకాలి. ఉచిత వైద్యం, ఉచిత విద్య, ఉచిత ప్రయాణం, ఉచిత భోజనం ఇలాంటి ఉచితం ఇస్తే ఎవ్వరూ కష్టపడి పనిచేయరు. అలా పనిచేయని దేశాల అభివృద్ధి కుంటుపడుతుంది. బాగా చదువుకున్న యువతీయువకులకు పోటీ పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇవ్వాలి. అలాగే మిగతా వాళ్లకి స్వయం ఉపాధి కల్పించాలి. వారికి ఐదు లక్షల వరకూ వడ్డీలేని రుసుం ఇవ్వాలి. సబ్సిడీ 50శాతం ఇవ్వాలి. అలాగే వ్యవసాయదారులకు పది లక్షల వరకు వడ్డీలేని రుణాలు, 30శాతం సబ్సిడీ ఇవ్వాలి. పేద విద్యార్థులకు ఉచిత విద్య, పేదరోగులకు ఉచిత వైద్యం ఇవ్వాలి.ఆదాయం ఉన్నవాళ్లు ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి.

-ఇ.సుందర్‌రావు, విశాఖపట్నం

### పాలకులు గుర్తించాలి

పాలన నచ్చకపోతే పాతవారిని మార్చేయడం,కొత్తవారిని ఎన్నుకోవటం సర్వసాధారణం. ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలే న్యాయనిర్ణేతలు. ఓటుహక్కే వారి చేతిలోని శక్తివంతమైన ఆయుధం. ఈ విషయం పాలకులు గుర్తించాలి.ప్రజలకు మేలు చేసేవిధంగా పాలన చేయాలి.

మా.శ్రీ.రాజు, పాల్వంచ

### చారిత్రక సంబంధాల బలోపేతం

**జి20లోకి** ఆఫ్రికన్ యూనియన్‌ని ఆహ్వానించి మూడో ప్రపంచ దేశాలపెద్దన్నగా భారత్ అవతరించింది.యాభై ఐదు దేశాల ఈ ఆఫ్రికన్ యూనియన్ చరిత్రలో గొప్ప ముందడుగు పడింది. ఆకలి చావులు కటిక పేదరికం అస్థిర ప్రభుత్వాలు ఉండి నిరంతరం ఏదో ఒక సమస్యతో బాధపడే ఆఫ్రికా జట్టుకు ఇది కొత్త ఊపిరి ఊదింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇటు భారత్ యూరప్ ఆఫ్రికా దేశాలను కలుపుతూ నిర్మించనున్న కారిడార్ ద్వారా ఆఫ్రికాను కూడా అభివృద్ధిలో భాగం చేయొచ్చు.అంతేకాదు అవసరం అయితే నైరోబి చైనా ఉచ్చులో చిక్కుకోకుండా ఇండియా, ఆఫ్రికాకు కూడా ఏకానోమిక్ కారిడార్‌ని నిర్మించి భారత్ ఆఫ్రికా దేశాల మధ్య ఉన్న చారిత్రక సంబంధాలను బలోపేతం చేసుకోవాలి. ఇక్కడ మహాత్మగాంధీ నెల్సన్ మండేలామధ్య ఉన్న అనుబంధం గమనించదగ్గ విషయమే.

-భారత అవినాష్, జనగామ జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# నిద్రావస్థలో భద్రతా వ్యవస్థలు

**నిఘా వ్యవస్థలో రాజకీయ జోక్యం పెరగడం వల్లనే ఇలాంటి దురదృష్ట పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయనే విమర్శలకు ఇది బలం చేకూరుస్తున్నది. ఏదిఏమైనా తీవ్రమైన ఈ భద్రతా వైఫల్యంపై లోతైన దర్యాప్తు చేయించాలి. పాత్రధారులను కాదు వారి వెనుక ఉన్నసూత్రధారులను బయటకు తీయాలి. భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా వర్ధిల్లుతున్న పార్లమెంటుకు, ప్రజాప్రతినిధులకు రక్షణ కల్పించలేని వారు ఇంతపెద్ద జనాభాకు భద్రత కల్పించగలరా అనే అనుమానాలు రాకమానవు.**

దామెర్ల సాయిబాబ

శాంతిలేనిదే అభివృద్ధి లేదు. ఎంత అభివృద్ధి చేసినా, మరెన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా శాంతి భద్రతలు లోపించిననాడు అవన్నీ బూడిదలో పోసిన పన్నీరే అవుతాయి. పూర్వం ఎందరో రాజులు శాంతిభద్రతలు కాపాడడంలో విఫలమై రాజ్యాలు కోల్పోయిన సంఘటనలు కోకొల్లలు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత శాంతిభద్రతలను కాపాడేందుకు అటు కేంద్రంకానీ, ఇటు రాష్ట్రాల పాలకులు కానీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు, ఇస్తున్నారు. చట్టమన్నా, చట్టాన్ని కాపాడే అధికారులన్నా ప్రజల్లో విశ్వాసమే కాదు భయభక్తులు ఉండాలి. ఆ భయభక్తులే శాంతిభద్రతలను కాపాడడంలో కీలకపాత్ర వహిస్తాయి.అవి సన్నగిల్లితే హత్యలు, దోపిడీలు, అత్యాచారాలు, ఒకటేమిటి అన్నిరకాల నేరాలు పెరిగి అరాచకం ప్రబలిపోతుంది. ఇప్పుడు తాజాగా బుధవారం దేశ అత్యున్నత ప్రజాస్వామ్యానికి ప్రాణప్రదమైన వేదిక పార్లమెంటులో జరిగిన సంఘటన భద్రత డొల్లతనాన్ని బయటపెట్టింది. అత్యంత పటిష్టమైన భద్రతలో ఉన్న పార్లమెంటులోకి ప్రవేశించడమే కాదు ఏకంగా ఇద్దరు అగంతకులు సందర్శకుల గ్యాలరీ నుంచి లోక్‌సభలోకి దూకారు. వెంట తెచ్చుకున్న గ్యాస్ క్యాన్‌ల ద్వారా దట్టమైన పొగను సభలోకి వదలడంతో ఊహించని పరిణామంతో భయాందోళనకు గురైన పార్లమెంటు సభ్యులు బయటకు పరుగులు తీశారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది పలువురు పార్లమెంటు సభ్యులు వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు.కొంతసేపు ఏం జరుగుతున్నదో తెలియని గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో లోక్‌సభ జరుగుతుండగా ఒక అగంతకుడు సందర్శకుల గ్యాలరీ నుంచి సభలోకి దూకి ఎంపిలు కూర్చున్న బల్లలమీదుగా పరుగెడుతూ స్పీకర్ స్థానంవైపు దూసుకువెళ్లేందుకు ప్రయత్నించాడు. మరొకపక్క ఇంకో అగంతకుడు గ్యాలరీ నుంచి సభలోకి దూకడంతో వారిని పట్టుకోవాలంటూ భద్రతా సిబ్బంది గట్టిగా కేకలు పెట్టారు. కొందరు ఎంపిలు, మరికొందరు భద్రతా సిబ్బంది వారిని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఓ అగంతకుడు తన బూట్లలో ఉంచిన పొగ బాంబులను వదిలాడు. దట్టమైన రంగులపొగ పార్లమెంట్ హాల్‌ను అలుముకున్నది.ఏదిఏమైనా వారు విషవాయువులు తెచ్చివదిలి ఉంటే పరిస్థితి ఎలాఉండేదో, ఎంతటి దారుణం జరిగేదో ఊహించలేం. భారత పార్లమెంటు భవనం శత్రుదుర్భేద్యంగా పటిష్టమైన అంచెలవారీ భద్రత కలిగి ఉంటుంది. ఈ భవనం ప్రజాస్వామ్య చిహ్నంగానేకాక ఎవరు ఏ పరిస్థితుల్లోనూ చొరబడలేని దుర్భేద్యమైన కోటగా చెప్పుకుంటారు. రక్షణ ఏర్పాట్లకు సంబంధించి పార్లమెంటు సెక్యూరిటీ సర్వీస్, ఢిల్లీ పోలీసులు పార్లమెంటు డ్యూటీలో సంబంధిత భద్రతా సంస్థల సమన్వయంతో ఎంతో పటిష్టమైన భద్రతా వలయంలోఉంటుంది. అత్యాధునిక సాంకేతిక సంప్రదాయబద్ధమైన చర్యలు బహుముఖ రక్షణ ఉండేలా భద్రతా వ్యవస్థను రూపొందించారు. అసలు ఆ భవనంవైపు ఇతరులు రాకుండా వ్యూహాత్మక ప్రాంతాల్లో టైర్ కిల్లర్ బలగాలు, రోడ్ బ్లాకర్స్ మోహరించి ఉంటారు. చొరబాటుదారులకు అవకాశం లేకుండా విద్యుత్ కంచెలు ఉంటాయి. అడుగడుగునా తనిఖీలు ఉంటాయి.పార్లమెంటు భవనం వెలుపల మరో ఇద్దరు పొగగొట్టాలతో కలకలం రేపారు. మెటల్‌డిటెక్టర్లు, మూడంచెల తనిఖీలను దాటుకొని దుండగులు పార్లమెంటు భవనం లోపలికి రంగుల పొగ గొట్టాలను ఎలాతీసుకువచ్చారనేది చర్చనీయాంశంగా మారింది. పార్లమెంటు భవనంలోకి ప్రవేశించాలంటే ఒకరోజు ముందు అప్లికేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఒక్కో ఎంపికి రోజుకు ఇద్దరికి ఇస్తారు.అదేరోజు చేసుకుంటే ఒక్కరికి మాత్రమే అనుమతి ఇస్తారు.ఈ సందర్శకులు రిసెప్షన్ ద్వారా ప్రవేశించేటప్పుడు మెటల్‌డిటెక్టర్లతో క్షుణ్ణంగా పరిశీలించి

## ఒక్క మాట

సెల్‌ఫోన్‌లు,తాళాలు,పర్సులు చివరకు దువ్వెనలు, చేతిరుమాళ్లు లాంటివి కూడా బయటపెట్టి లోపలికి పోవాల్సి ఉంటుంది.గ్యాలరీలోకి ప్రవేశించేటప్పుడు మళ్లీ తనిఖీలు ఉంటాయి.గ్యాలరీలో ప్రతివరుసకు చివరన భద్రతా సిబ్బంది కూర్చొని నిశ్చితంగా పరిశీలిస్తుంటారు. మొదటివరుసలో భద్రతా సిబ్బంది మాత్రమే కూర్చుంటారు.ఇంత పటిష్టమైన భద్రతా వ్యవస్థ అమలులోఉన్నా అగంతకులు అన్ని సెక్యూరిటీ పాయింట్లను దాటుకొని స్మోక్ కేన్‌లతో ఎంపిలు సమావేశమయ్యే హాలులోకి ఎలా ప్రవేశించగలిగారు?ఏ కోణంలో చూసినా ఇది భద్రతా వైఫల్యానికి పరాకాష్ఠగా చెప్పొచ్చు. అగంతకులు చెప్తున్న మాటలు ఎంతవరకు వాస్తవాలో పోలీసులు ఇంకా తెలుసుకోవడం లేదు. పక్కా ప్రణాళికలతోనే ముందుగా రెక్కి జరిపి ఈ దారుణానికి ఒడిగట్టినట్టు నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ నిందితులకు నాలుగేళ్లుగా ఒకరికొకరు పరిచయం ఉన్నట్లుగా చెబుతున్నారు. కొన్ని రోజుల ముందే పక్కా ప్రణాళిక రచించి ఇది ఒక వ్యూహం ప్రకారమే ఈ సంఘటనకు పాల్పడ్డారు. పార్లమెం టుపై దాడి జరగడం ఇది మొదటిసారి కాదు. 2001లో డిసెంబరు 13తేదీన పార్లమెంటుపైదాడి జరిగింది. అంతే కాదు 13వ తేదీలోగా పార్లమెంటు పునాదులు కదిలిస్తామని ఖలిస్థాన్ ఉగ్రవాది గురుపట్వన్‌సింగ్ పన్నూ ఈనెల ఐదున వీడియోరిలీజ్ చేశాడు. 2001లో పార్లమెంటుపై దాడిచేసిన అఫ్జల్‌గురు ఫొటోకూడా ఆ వీడియోలో కన్పిస్తుంది. ముందస్తుగా దాడిచేస్తామని ప్రకటించిన తర్వాత ఈ సంఘటన జరగడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. అంతేకాదు పార్లమెంటుపై 2001లో జరిగిన ఉగ్రదాడిలో అమరులైన వారికి రాష్ట్రపతి,ఉపరాష్ట్రపతి, ప్రధాని మోడీ, పలువురు ప్రముఖులు నివాళులు అర్పించిన కొద్దిసేపటికే ఈ సంఘటన చోటు చేసుకున్నది. ఇప్పుడే కాదు భద్రత విషయంలో డొల్లతనం బయటపడుతూనే ఉన్నది. గత యేడాది జనవరి మొదటి వారంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పంజాబ్ పర్యటనలో భద్రతా వైఫల్యం బయటపడింది. పంజాబ్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రధాని బఠింతా విమానాశ్రయంలో దిగి హెలికాప్టర్‌లో ఫిరోజ్‌పూర్‌లోని హుస్సేనీవాలాకు వెళ్లి ర్యాలీలో పాల్గొని ప్రసంగించాల్సింది. అయితే ఆయన హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం అనుకూలించకపోవడంతో ఇరవైనిమిషాలు విమానాశ్రయంలోనే ప్రధాని వేచిచూశారు. వాతావరణం మెరుగుపడకపోవడంతో రోడ్డు మార్గంలోనే ర్యాలీ జరిగే ప్రాంతానికి వెళ్లాలని భావించారు. ప్రధాని భద్రతా అధికారులు ఈ సమాచారాన్ని పంజాబ్ పోలీసులకు అందించారు.ఆరాష్ట్ర డిజిపినుంచి రోడ్డు మార్గం భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన అనుమతులు రావడంతో ప్రధాని బయలుదేరారు. గమ్యస్థానానికి మరో అరగంటలో చేరుకుంటారనగా ప్రధాని వాహనశ్రేణి ఒక వంతెనపై చేరుకున్న సమయంలో ఆకస్మాత్తుగా వందమంది రైతులు వచ్చి ఆ మార్గాన్ని దిగ్బంధించారు.ఎంతకీ పరిస్థితి మెరుగుపడక వారిని అడ్డుతొలగించే ప్రయత్నం సఫలంకాక ప్రధాని వెనుకకు తిరిగి విమానాశ్రయానికి చేరుకొని ఢిల్లీకి వచ్చేశారు. ఏదిఏమైనా సంఘటనాస్థలం నుంచి బఠింత విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని పంజాబ్ రాష్ట్ర అధికారులతో మాట్లాడు తూ విమానాశ్రయం వరకు ప్రాణాలతో తిరిగి రాగలిగాను. అందుకు ముఖ్యమంత్రికి తన తరపున ధన్యవాదాలు తెల పాలంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఏదిఏమైనా భద్రత విషయంలో అప్పుడప్పుడు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా 22 యేళ్ల నాటి సంఘటన దృష్టిలో ఉంచుకొని లోపాలను సరి దిద్దుకుంటూ భద్రతావ్యవస్థను మరింత పటిష్టం చేసినట్టు చెప్పుకున్నారు. అంతేకాదు అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శత్రుదుర్భేద్యంగా నిర్మించిన భవనంలో కూడా ఇలాంటి తప్పులు పునరావృతం కావడం దురదృష్టకరం.డిసెంబరు 13వ తేదీన దాడులు చేస్తామని ఎంతో ముందుగా హెచ్చరించినా అప్రమత్తం కాకపోవడం, కనీస భద్రతాచర్యలు తీసుకోకపోవడం భద్రతా వైఫల్యానికి పరాకాష్ఠగాచెప్పొచ్చు. సంఘవ్యతిరేకశక్తులకదలికలను పసిగట్టాల్సి న నిఘా వ్యవస్థలు ఎంతటి నిద్రావస్థలో ఉన్నాయో ఈ సంఘటన తేటతెల్లం చేస్తున్నది. నిఘా వ్యవస్థలో రాజకీయ జోక్యం పెరగడం వల్లనే ఇలాంటి దురదృష్ట పరిస్థితులు చోటుచేసు కుంటున్నాయనే విమర్శలకు ఇది బలం చేకూరుస్తున్నది. ఏదిఏమైనా తీవ్రమైన ఈ భద్రతా వైఫల్యంపై లోతైన దర్యాప్తు చేయించాలి. పాత్రధారులను కాదు వారి వెనుక ఉన్నసూత్రధారులను బయటకు తీయాలి. భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యంచేసినా ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా వర్ధిల్లుతున్న పార్లమెంటుకు, ప్రజా ప్రతినిధులకు రక్షణ కల్పించలేని వారు ఇంతపెద్ద జనాభాకు భద్రత కల్పించగలరా అనేఅనుమానాలు రాక మానవు. •

# సుప్రీం తీర్పుతో జమ్మూకశ్మీర్ ప్రజలకు ఊరట

బుగ్గన మధుసూదనరెడ్డి

ఇటీవల ఆర్టికల్ 370పై సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో కాశ్మీర్ ప్రజలకు ఎనలేని స్వేచ్ఛ వాయువులు లభించినట్లయింది. అంతేకాదు నరేంద్రమోడీ ప్రభుత్వం 2019లో తీసుకున్న ఈ అత్యంత సాహసోపేత నిర్ణయానికి డి.వై. చంద్రచూడ్ సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ముక్తకంఠంతో సమర్థించడంతో న్యాయస్థానం విలువ ఈ ప్రజాస్వామ్యంలో మరింతగా ఇనుమడించినట్లయింది. అంతేకాదు ఇదివరకే 1980ల నుంచి కూడా అక్కడ ప్రభుత్వపరంగా, ఇతరాత్ర జరిగిన మానవ హక్కుల ఉల్లంఘనపై స్వతంత్ర కమిషన్‌ను ఏర్పాటు చేయాలని జస్టిస్ కౌల్ కేంద్రానికి సిఫార్సు చేయడం ఎంతైనా హర్షణీయమైన విషయం. అదేవిధంగా ఇప్పటికే అనేక విధాలుగా జమ్మూకశ్మీర్ ప్రజలు ఎదుర్కొన్న దారుణ పరిస్థితులకు సుప్రీంకోర్టు వారు చలించిపోవడమే కాదు. వేర్పాటువాదం. మతిలేని మతోన్మాదం వల్ల కశ్మీర్ ప్రజల హృదయాలు ఎంతగా గాయపడ్డాయో సుప్రీంకోర్టు వారు అర్థం చేసుకొని మరీ ఎంతో మానవతా దృక్పథంతో ఇచ్చిన ఈ అత్యంత వివేకవంతమైన తీర్పు ఆ రాష్ట్ర ప్రజల పాలిట ఒక వరంగా చెప్పవచ్చు. అదే విధంగా ఈపాటికే కశ్మీర్‌లో జరగరాని నష్టం జరిగిపోయిందని, దేశ సమగ్రత, సార్వభౌమత్వమే ప్రమాదంలో పడి సైన్యాన్ని రంగంలోకి దించాల్సిన పరిస్థితులు తలెత్తాయని, విదేశీ చొరబాట్లను అరికట్టి దేశ సార్వభౌమత్వాన్ని పరిరక్షించుకునేందుకు సైన్యం చేపట్టిన చర్యలతో పరిస్థితులు మరో మలుపు తీసుకున్నాయని, తర్వాత పరిణామాల్లో ఏకంగా ఆడ,మగ, చిన్న, పెద్ద అందరూ భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చిందని, మూడు దశాబ్దాలు దాటినా నాటి అన్యాయాలను సరిదిద్దలేని దయనీయస్థితి కశ్మీర్ ప్రజలది అని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆవేదన వెల్లిబుచ్చిన తీరు ఎంతో ఆలోచించాల్సిన




విషయం. అంతేకాదు అక్కడి ప్రతికూల పరిస్థితులను చక్కదిద్దడంతోపాటు, కశ్మీర్ తాలూకు సామాజిక నిర్మాణానికి పునరుద్ధరించాల్సి ఉందని, తద్వారా కశ్మీరీలు సహనశీలత, పరస్పర గౌరవం, సహజీవనం సాగించేలా చూడాల్సిన బాధ్యత మన కేంద్ర ప్రభుత్వం వారి భుజస్కంధాలపై ఎంతైనా ఉందని డి.వై.చంద్రచూడ్ సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తమ అత్యంత అమూల్యమైన, వెలకట్టలేని సలహాను ఇవ్వడం అనేది ఎంతైనా అభినందనీయమైన విషయం.ఏదిఏమైన జమ్మూకాశ్మీర్ రాష్ట్ర విషయంలో కేంద్రం తీసుకున్న ఆ అమూల్యమైన నిర్ణయాన్ని సవాలు చేసేహక్కు అధికారం ఎవ్వరికిలేదని, స్వాతంత్ర్యానంతరం అది భారతదేశంలో సంపూర్ణంగా విలీనమై అంతర్భాగంగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదని సిజెఐ జస్టిస్ చంద్రచూడ్ స్పష్టం చేయడంతోపాటు ఆర్టికల్ '1' ప్రకారమే గాక, ఆర్టికల్ 370ని చూసిన జమ్మూకాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమే అని దానికి ప్రత్యేక సార్వభౌమాధికారం ఉండబోదని కుండబద్దలు కొట్టి చెప్పడం అనేది కశ్మీర్ ప్రజలకు ఒక గొప్ప ఊరటను కలిగించే శుభపరిణామం. ఏమైనా ఎంతో ముందుచూపుతో ప్రధాని నరేంద్రమోడీ ఐదేళ్ల క్రితం తీసుకున్న ఓ మహోన్నత నిర్ణయంతో జమ్మూకాశ్మీర్‌లో శాంతి నెలకొనడంతో పాటు సాధారణ పరిస్థితులు ఏర్పడ్డాయి.దాంతో ఒకప్పుడు హింసను అనుభవించిన ప్రజలు ఇప్పుడు శాంతియుతంగా జీవిస్తున్నారు. అయితే ఇప్పుడు దానికితోడు ఆ రాష్ట్రానికి సుప్రీంకోర్టు వంటి పెద్దన్న రూపంలో ఒక చట్టబద్ధత ఏర్పడటంతో జమ్మూకాశ్మీర్ ప్రజలకు ఇప్పుడు తమ భూభాగంపై వారికి పూర్తి న్యాయబద్ధమైన హక్కు లభించినట్లయింది అనడటంలో ఎలాంటి సందేహం లేదు.ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాల ప్రజలు ప్రతి ఒక్కరు మానవతావాదులు సైతం జమ్మూకాశ్మీర్ ప్రజల జీవితాలు సుఖ,సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకోవాలి. భారతదేశ పౌరులందరి కర్తవ్యం, గురుతర బాధ్యత కూడా. •

# ఎన్నెన్నో హామీలు! ఏవీ ఆర్థిక వనరులు?

గుర్రం రాంమోహన్‌రెడ్డి

రోజు కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీలకు వాగ్దానాలకు ఆర్థిక వనరుల సమీకరణ ఎలా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. పాత పథకాలు అమలు తలనొప్పిగా మారిన క్రమంలో కొత్తగా కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా పలు అమలు చేయాలంటే అదనంగా నిధులు సమకూర్చుకోవల్సిన అవసరం ఉంటుంది. ఇప్పటికే 5.80 లక్షల కోట్ల అప్పులతో తెలంగాణ ఆర్థిక ఇక్కట్లు ఎదుర్కొంటుంది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ 'ఆరు గ్యారంటీలతో పాటు పలు హామీలు ఇచ్చి అధికారం చేపట్టింది.ఆరు గ్యారంటీలో 'మహాలక్ష్మి' రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు అమలు చేసింది. మరో నాలుగు గ్యారంటీలతోపాటు,ఇచ్చిన హామీల అమలు చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి 50నుంచి 60 వేల కోట్లు అవసరం అవుతోందని అంచనా. ఇన్నివేల కోట్ల నిధుల సమీకరణ ఎలా సాధ్యం అవుతుంది. ప్రత్యామ్నాయ ఆర్థికవనరుల సమీకరణ ఎలా అన్నప్రశ్నలు వెలుగు చూస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా నాలుగు శాఖలు ఎక్సైజ్, వాణిజ్యపన్నులు, రవాణాశాఖ, స్టాప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలనుంచి ఆదాయం వస్తుంది.మిగత శాఖల నుంచి ఆదాయం వచ్చే అవకాశాలు చాలాతక్కువ.హామీలు అమలు చేయాలంటే అప్పులు తప్పవా? అన్న చర్చ సాగుతోంది. తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టి.ఎస్.ఆర్.టి.సి)కి ప్రతిరోజూ రూ.14 కోట్ల ఆదాయం వస్తుంది. ప్రభుత్వం 'మహాలక్ష్మి' పథకం అమలు చేసి ఆర్.టి.సి బస్సుల్లో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడంతో రోజుకు ఆర్‌టిసికి ఏడు కోట్లు నష్టపోవాల్సి వస్తుంది. నెలకు 210 కోట్లు అంటే యేటా 2,500 నుంచి 3000 కోట్లు నష్టపోవలసి వస్తుంది. ఈ లోటును ప్రభుత్వం భర్తీ చేస్తుందా లేదాఅన్న ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. ఆరోగ్యశ్రీ పథకం మంచిదే. అయినప్పటికీ ఐదు లక్షల నుంచి 20లక్షలకు పెంచారు. గృహలక్ష్మి పథకం కింద 2500,పెన్షన్ నాలుగు వేలు,దివ్యాంగులకు ఆరువేలు వంటి గ్యారంటీల అమలుకు అదనపు ఆర్థికభారం పడుతుంది. లక్షలోపు రుణమాఫీ పథకం గతంలో 7800 కోట్లు ఖర్చు కాగా కాంగ్రెస్‌పార్టీ



రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రక టించడంతో 16 వేలకోట్లు అవసరం అవుతోంది.రైతుబంధు పథకం అమలు చేసి ఎకరానికి 15వేలు ఇస్తే దాదాపు 22వేల కోట్లు నిధులు ఖర్చుచేయాల్సి ఉంటుంది. 48లక్షల పెన్షన్లు చెల్లించాలంటే 22వేల కోట్లు ఖర్చు అవుతోంది. 97 లక్షల గ్యాస్ కనెక్షన్స్‌కు రూ.500 సిలెండర్ ఇవ్వాలంటే ఆరువేల కోట్లు, ప్రతి క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వా లంటే మూడువేల కోట్లు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. 18 సంవత్సరాలు పై ఉన్న అమ్మాయిలకు ల్యాప్‌టాప్‌లు రెండువేల కోట్లు ప్రతి మహిళలకు రూ.2500 ఇవ్వాలంటే కనీసంగా 20వేల కోట్ల ఖర్చుఅయ్యే అవకాశం ఉంది. ఇంటి స్థలంఉంటే ఐదు లక్షలు, ప్రతిఒక్కరికి రూ.10లక్షల ఇన్సూ రెన్స్ అమ్మాయి పెళ్లికితులం బంగారం,వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్, రైతులకు మూడు లక్షలు వడ్డీలేని రుణాలు, వ్యవసాయ కూలీలకు, ఆటో డ్రైవర్లకు యేడాదికి రూ.12వేలు, అంగన్‌వాడీలకు నెలకువేతనం రూ.16వేలకు పెంపు, రేషన్ డీలర్లకు రూ.5వేలు గౌరవ వేతనంతోపాటు చిన్నచితక పథకాలను అమలు చేయాలంటే కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం ఆర్థికవ్యవస్థ గుదిబండగా మారనున్నది. సాగునీటి ప్రాజెక్టులు, నిర్మాణం ప్రభుత్వానికి సవాల్‌గా మారనున్నది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రెండువేల నుంచి రూ.3వేల కోట్లు ఉన్నాయి.రైతుభీమా,గొర్రెల పంపిణీ,రేషన్ బియ్యం పంపిణీవంటి పలు ఉచిత పథకాలు అమలు కావాలంటే భారీగా నిధులఅన్వేషణ చేసుకోవలసిన అవసరం ఉంటుంది. ప్రతినెల రాష్ట్రప్రభుత్వం నిర్వహించడానికి ఉద్యోగులకు వేతనాలు, పెన్షన్‌దారులకు పెన్షన్ చెల్లించాలంటే కనీసంగా రూ.25వేల కోట్లు అవసరంఅవుతుంది. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేయడం,ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులు చేపట్టాలంటే ఆర్థికంగా ప్రభుత్వానికి భారమే. ఇప్పటివరకు ఉన్న ఐదులక్షల 80వేల కోట్లఅప్పుకు 12వేల కోట్లువడ్డీ చెల్లించాల్సి ఉంటుంది.ప్రభుత్వం వేసే ప్రతిఅడుగు ఆర్థిక వనరులతో కూడుకున్నది.వేలకోట్ల రూపాయలు సమీకరించుకొని సర్కారును నడపాలంటే పెద్ద సవాల్.పాత, కొత్త పథకాలు అమలుచేయాలంటే అప్పులు చేయక తప్పే మార్గం ప్రభుత్వానికి కనిపించే పరిస్థితి లేదు. •

# గాంధీ విగ్రహం వద్ద 'ఇండియా' కూటమినేతల నిరసన




**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** పార్లమెంటులో విపక్ష కూటమి ఐడియా భాగస్వామ్య పార్టీలనాయకులు పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ముందురోజు 14 మంది ఎంపిలను సస్పెండ్‌చేయడంపై అధికారపక్షం ఏకపక్షంగా వ్యవహరిస్తోందంటూ విపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తంచేసారు. రాజ్యసభనుంచి సస్పెండ్ అయిన టిఎంసి ఎంపి డెరెక్ ఒబ్రయిన్ మౌనదీక్ష నిర్వహించారు. లోక్‌సభలో 13 మంది ఎంపిలలో కాంగ్రెస్, డిఎంకె కణిమోజిలు కూడా వారిలో ఉన్నారు. ఒబ్రెయిన్ ఈ నిరసనప్రదర్శనలో తాను మౌనదీక్షలో ఉన్నానన్న ప్రకటన ఉన్న టీషర్టును ధరించి విపక్ష ప్రదర్శనలో పాల్గొన్నారు. ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీసైతం దీక్షకు మద్దతుపలికారు. సస్పెండ్ అయిన ఎంపిలు ప్లకార్డులుధరించి లోక్‌సభలో స్వేచ్ఛగా మాట్లాడుతున్నందుకే తమను సస్పెండ్‌చేసారని, నిందితుడయిన బిజెపి ఎంపి మాత్రం స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ఈసందర్భంగా మాట్లాడుతూ బిజెపి ఎంపి ప్రతాప్ సింహాపై కఠిన చర్యలు తీసుకోవాలని, చొరబాటుదారులకు ఆయనే విజిటర్‌పాస్‌లు ఇచ్చారని పేర్కొన్నారు. నిరసన తెలుపుతున్న ఎంపిలు వెంటనే సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేసారు. సస్పెన్షన్,బహిష్కరించడం ఈ ప్రభుత్వానికి కొత్తేమీ కాదని, గతవారంలో మహువా మొయిత్రాను బహిష్కరించారని, ఈ వారంలో బిజెపి ఎంపి జారీచేసిన పాస్‌లతో చొరబాటుదారులు లోక్‌సభలోకి ప్రవేశిస్తే ఆయన్ను స్వేచ్ఛగా వదిలారని, తనతోపాటు తన సహచరులను మాత్రం సస్పెండ్ చేసారని దేశ ప్రజల వాణి వినిపించినందుకే తమను సస్పెండ్ చేసారన్నారు. కేవలం హోం మంత్రి, ప్రధానమంత్రి మాత్రమే లోక్‌సభలో మాట్లాడుతున్నారని ఎంపిల్లో ఒకరయిన హిబి ఏడెన్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎంపిలు టిఎన్ ప్రతాపన్, హిబి ఈడెన్, జ్యోతిమణి రమ్యహరిదాస్, డీన్ కురియకోస్, వికె శ్రీకందన్, బెన్ని బెహనన్, మహనమద్ జావైద్, మాణిక్క ఠాగోర్, సిపిఎం ఎంపి పిఆర్‌నటరాజన్, ఎస్ వెంకటేశన్, డిఎంకె కణిమోజి, సిపిఐ కె సుబ్బరాయన్‌లు లోక్‌సభనుంచి సస్పెండ్ అయిన సంగతి తెలిసిందే. రాజ్యసభలో టిఎంసి ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ సస్పెండ్ కాగా ఆయనపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం కూడా ప్రతిపాదించారు.

# పారాబోలిక్ డ్రగ్స్‌పై ఇడి దాడులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఢిల్లీ ఎన్సీఆర్, పంజాబ్‌లలోని కనీసం 12కుపైగా ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఛండీఘర్ కేంద్రంగా ఉన్న ఒక ఫార్మా కంపెనీ, ప్రమోటర్లు బ్యాంకును మోసం చేసారన్న అభియోగాలపై ఈ దాడులు సోదాలు నిర్వహించారు. మొదటిసారిగా ఈ మందుల కంపెనీ పారాబోలిక్‌డ్రగ్స్‌పై గత అక్టోబరులో కూడా సోదాలునిర్వహించారు. కేంద్ర ఏజెన్సీ అధికారులు ఈ కంపెనీ ప్రమోటర్లు వినీత్‌గుప్తా, ప్రణవ్ గుప్తాలతోపాటు సహ వ్యవస్థాపకులు సోనేపట్‌కు చెందిన అశోకా యూనివరిసటీ, సిఎ సుర్జీత్‌కుమార్ బన్సాల్‌లను కూడా అవినీతినిరోధక చట్టం పరిధిలో అరెస్టులు చేసారు. గుప్తాలు 2022లోనే అశోక యూనివర్సిటీనుంచి వైదొలిగారు. సిబిఐ అధికారులు గుప్తాలపై కేసునమోదుచేయడంతో వీరు అశోక బోర్డునుంచి వైదొలిగారు. 2021 సంవత్సరంలో ఒక బ్యాంకురుణం ఎగ్గొట్టారన్న అభియోగాలు వారిపై నమోదయ్యాయి. 1626 కోట్లకు సంబంధించి ఈకేసు ఇప్పటికీ నడుస్తోంది. అంతేకాకుండా ఈడీ అధికారులు మనీలాండరింగ్‌కేసును గత ఏడాది జనవరిలోనే నమోదు చేసారు. తీసుకున్న రుణాలను స్థిరాస్తులుగా మార్చారని, అంతేకాకుండా ఇతరప్రయోజనాలకు బదలీచేసారని, గ్రూప్‌కంపెనీలు వేదికగా పలు చోట్లకు బదలాయింపు చేసినట్లు ఈడీ ఆరోపించింది. డొల్లకంపెనీలు సాయంతఎఓ ప్రాథమిక సెక్యూరిటీలను అక్రమపద్ధతుల్లో పెంచి చూపించారని, దీనివల్ల బ్యాంకులను కూడా మోసం చేసారన్నారు. పారాబోలిక్‌డ్రగ్స్ బోగస్, అక్రమ గూడ్స్ ఇన్వాయిస్‌లను రూపొందించి డొల్లకంపెనీలనుంచి ఎంట్రీలు చూపించినట్లు ఏజెన్సీ వివరించింది. వారి అక్రమకార్యకలాపాలు, బోగస్ పద్ధతుల్లో నిధుల బదలాయింపువల్ల సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇతర బానయంకర్ల కూటమికి 1626.7 కోట్ల నష్టం వచ్చిందని సిబిఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కూడా కేసునమోదు చేసింది. ఈ అంశాలను కోర్టుకు తన అభియోగ పత్రంలో కూడా చూపించింది.





# ఎంపి ధీరజ్‌సాహు ఇంటిలో ఆభరణాల స్వాధీనంపై ఐటి నజర్

## అధునాతన జియో సర్విలెన్స్ పరికరాల సాయంతో మాళిగల గుర్తింపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ఒడిశా డిస్టిలరీ కంపెనీల యజమాని ధీరజ్‌సాహు ఆఫీసు,ఇల్లు, ఇతర కార్యాలయాలనుంచి ఇప్పటివరకూ 353.5కోట్లు స్వాధీనంచేసుకున్న ఆదాయపు పన్నుశాఖ అధికారులు ఇపుడు బంగారు ఆభరణాలను గుర్తించేందుకు హైటెక్ ఆధునిక పరికరాలను ఉపయోగిస్తున్నారు. బంగారం ఇతర ఆభరణాలను నేలమాళిగలో ఉంచినట్లు ఐటి అధికారులు అనుమానిస్తున్నారు. ఐటి బృందాలు జియో నిఘా వ్యవస్థను ఉపయోగిస్తున్నారు. సాహు ఇంటిపరిసరాల్లో భూమిలో దాచిన వీటిని గుర్తించేందుకు ఇవి సులువుగా ఉపకరిస్తాయని అధికారుల విశ్వాసం. జార్ఖండ్‌లోని రాంచి, లోహార్‌దాగాల్లో ఐటి అధికారులు ప్రస్తుతం దాడులు చేస్తున్నారు. ఈనెల ఆరవ తేదీ ఐటి అధికారులు సోదాలు ప్రారంభించారు. పన్ను ఎగవేత, రికార్డుల్లోకి లెక్కలు రాకుండా అక్రమపద్ధతులు అవలంభించారని చెపుతున్నారు. బౌద్ డిస్టిలరీలునుంచి భారీ ఎత్తున నగదు నిల్వలు స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ఎంపి కావడంతో బిజెపికి పెద్ద విమర్శనాస్త్రంగా లభించింది. ప్రధానమంత్రి మోడీ స్వయంగా వ్యాఖ్యానిస్తూ ప్రజలను దోపిడీచేసిన ప్రతి పైసా కూడా తిరిగి రాబడతామని లెక్కలు తేలుస్తామని ప్రకటించారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా కూడా కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. ధీరజ్ సాహు వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ మాత్రం దూరంగా ఉంది.

# రాజస్థాన్ సిఎంగా భజన్‌లాల్ శర్మ ప్రమాణం

## పక్కపక్కనే విరోధులు!

**జైపూర్, డిసెంబరు 15:** రాజస్థాన్ నూతన ముఖ్యమంత్రిగా భజన్‌లాల్ శర్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఇక్కడి ఆల్బర్ట్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ కల్‌రాజ్ మిశ్ర ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, సీనియర్ నేత వసుంధర రాజే తదితరులు హాజరయ్యారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో రాజస్థాన్‌లో బిజెపి అధికారంలోకి వచ్చింది. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన భజన్‌లాల్ శర్మ సిఎంగా ఎంపికయ్యారు. ఇక దియా సింగ్ కుమారి, ప్రేమ్ చంద్ బైర్వాలు డిప్యూటీ సిఎంలుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ సిఎం అశోక్ గహ్లోత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.

రాజస్థాన్ రాజకీయాల్లో విరోధులుగా భావించే గహ్లోత్, కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌లు పక్కపక్కనే కూర్చోవడం విశేషం. సంజీవని కుంభకోణంలో షెకావత్ హస్తం ఉందంటూ గహ్లోత్ అనేక సందర్భాల్లో ఆరోపించిన విషయం విదితమే. దీంతో గహ్లోత్‌పై ఢిల్లీ కోర్టులో షెకావత్ పరువు నష్టం దావా కూడా వేశారు. ఈ క్రమంలోనే కొత్త సిఎం ప్రమాణ స్వీకార సమయంలో వీరు మాట్లాడుకొంటూ కనిపించారు.



# బీజింగ్ సబర్బన్‌లో రైళ్లు ఢీ 515 మందికి తీవ్రగాయాలు



**బీజింగ్, డిసెంబరు 15:** చైనారాజధాని బీజింగ్ సబర్బన్‌లో రెండు సబ్‌వే రైళ్లు ఢీకొనడంతో 515 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో 102 మంది పక్కటెముకలు కూడా విరిగిపోయినట్లు అధికారులు తెలిపారు. గురువారం సాయంత్రం బీజింగ్‌లోని పర్వతశ్రేణులప్రాంతంలో పెద్ద ఎత్తునమంచుకురవడంతో అటుగా వస్తున్న సబ్‌వే రైళ్లు వెలుతురులేక ఢీకొన్నట్లు ప్రాథమికంగా తేలింది. సబ్‌వే సిస్టమ్ చాంగ్‌పింగ్‌లైన్‌లో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ముందువెళుతున్న రైలు ట్రాక్‌పైనుంచి స్లిప్ అయి ఆటోమేటిక్ బ్రేకింగ్‌లోకి వెళ్లిపోయింది. అదే దిశగా వెనుక నుంచి వస్తున్న రైలు ఒకటి దిగువప్రాంతానికి వెళ్లేందుకు దూసవుకువచ్చింది. సరైన సమయంలో బ్రేక్ వేయలేకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని సిటీ రవాణా అధికారిక సంస్థ ప్రకటించింది. అత్యవసర వైద్యసిబ్బంది, పోలీసులు, రవాణా అధికారులు వెంటనే ఆప్రాంతానికి చేరుకుని రాత్రి 11 గంటలకల్లా అందరు ప్రయాణీకులను తరలించారు. 25 మంది ప్రయాణీకులను ఇన్‌పేషెంట్లుగా ఉంచారు. మరో 27 మందిని కూడా పరిశీలనలో ఉంచినట్లు తెలుస్తోంది. విపరీతంగా మంచుకురుస్తుండటంతో పాఠశాలలకు సైతం శెలవులు ప్రకటించారు. కొన్ని సబర్బన్ రైళ్లను కూడా రద్దుచేసారు. ఐసుతో కూడుకున్న రోడ్లపై ఎక్కువ హెచ్చరికలు చేసారు. భారీ ఎత్తున చలి, మంచుకురుస్తుండటంతో మైనస్ 11 డిగ్రీల సెంటిగ్రేడ్‌లోకి వెళ్లిపోయింది.

# కోర్టు ఆవరణలోనే హత్యకేసు నిందితుడి కాల్చివేత



**పాట్నా, డిసెంబరు 15:** పాట్నాలోని కోర్టు కాంప్లెక్స్‌లో కోర్టుకు హాజరయిన ఒక హత్యకేసులో నిందితుడిని ఇద్దరు ఆగంతకులు కాల్చి హత్య చేసారు. అభిషేక్‌కుమార్ అలియాస్ ఛోటే సర్కార్‌పై కొన్ని హత్యకేసులు నమోదయ్యాయి. వీటితోపాటు మరికొన్ని ఇతర కేసులు కూడా ఉన్నాయి. పాట్నాలోని బేయూర్‌జైలులో ప్రస్తుతం విచారణ ఖైదీగా ఉన్నాడు. ఆతడిని కోర్టుకు తీసుకువచ్చేక్రమంలోనే హత్యకు గురయినట్లు పోలీసులు తెలిపారు. దానాపూర్ కోర్టుకు తీసుకు వచ్చిన సమయంలోనే ఇద్దరు వ్యక్తులు ఆతనిపై దాడిచేసారు. అక్కడికక్కడే నిందితుడు చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. అంతేకాకుండా దాడిచేసిన వారిని కూడా పోలీసులు అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. ఎవరు ఈ హత్యకు ప్రేరేపించారు. ఇద్దరు ఆగంతకులను ఎవరు పంపించారన్న సమాచారం వారినుంచి రాబడుతున్నారు. అంతేకాకుండా ఛోటేసర్కార్ హత్యకు అసలు కారణం కూడా వారినుంచి రాబట్టాలని ఆదేశించినట్లు పాట్నా వెస్ట్ సూపరిటెండెంట్ రాజేష్ కుమార్ తెలిపారు.

కాల్పులకు తెగబడిన ఇద్దరి పైనా పోలీసులు చాకచక్యంగా దాడిచేసి పట్టు కున్నారు. తర్వాత వారిని ఇతర పోలీసు బృందం లాఘవంగా పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించింది. ఆప్రాంతంనుంచి నాలుగు బుల్లెట్ డొల్లలను కూడా స్వాధీనంచేసుకున్నారు. దాడి చేసిన వారు ముజఫర్‌పూర్‌కు చెందిన వారని ఎన్ని బుల్లెట్లను వినియోగించింది కూడా ఆరా తీస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

# ఇజ్రాయెల్‌కు మొదలైన కౌంట్‌డౌన్

## అమెరికా అధ్యక్షుడు బైడెన్ సంచలన వ్యాఖ్యలు



**వాషింగ్టన్, డిసెంబరు 15:** గాజాలో గత రెండు నెలలుగా ఇజ్రాయెల్ జరుపుతోన్న దాడుల్లో ఇప్పటివరకూ 18 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. బాంబు దాడులతో కూలిన భవనాల శిథిలాల కిందే మరెంతోమంది చిక్కుకుపోయారు. వారి ఆచూకీ తెలియడం లేదు. మొత్తం 23 లక్షల మంది గాజా వాసుల్లో 80 శాతం తాము నివసిస్తున్న నివాసాలను వదిలేసి ప్రాణభయంతో వలస వెళ్లారు. ఇదిలా ఉండగా ఇజ్రాయెల్-హమాస్ మధ్య రెండు నెలలుగా సాగుతోన్న యుద్ధం విషయంలో అమెరికా స్వరం మారింది. ఆ దేశ ప్రధానమంత్రి బెంజిమిన్ నెతన్యాహును అగ్రరాజ్యాధినేత జోబైడెన్ కఠిన పదజాలంతో హెచ్చరించారు. ఇజ్రాయెల్‌కు ప్రస్తుతం అమెరికా, ఐరోపా సమాఖ్యసహా అంతర్జాతీయ మద్దతు ఉందని.. కానీ, క్రమంగా దానిని కోల్పోవడం మొదలైందని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా గాజాలో విచక్షణారహితంగా చేస్తున్న దాడులే దీనికి ప్రధాన కారణమని బైడెన్ పేర్కొన్నారు. అమెరికా రాజధాని నగరం వాషింగ్టన్ డీసీలో జరిగిన ఓ కార్యక్రమంలో బైడెన్ ఈ వ్యాఖ్యలు చేశారు. దీర్ఘకాలిక పరిష్కారానికి నెతన్యాహు ప్రభుత్వం అడ్డుపుల్ల వేస్తోందని ఆయన విమర్శించారు. గత అక్టోబరు 7వ తేదీ నాటి క్రూరత్వానికి ప్రతిస్పందనగా ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వాల్సిన అవసరాన్ని ఆయన పునరుద్ఘాటించారు. అయినప్పటికీ, అమాయక పాలస్తీనియనన్లను రక్షించే ప్రాముఖ్యతను కూడా బైడెన్ నొక్కి చెప్పారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో మిత్రరాజ్యాల చర్యలతో ప్రస్తుత పరిస్థితిని నెతన్యాహు పోల్చడంపై బైడెన్ కౌంటర్ ఇచ్చారు. అమెరికా అధ్యక్షుడు మాట్లాడుతూ యుద్ధం తర్వాత అంతర్జాతీయ సంస్థలు మళ్లీ అలా జరగకుండా చూసేందుకు ఏర్పాటు చేశాయన్నారు. 9/11 దాడుల తర్వాత అమెరికా గతంలో చేసిన తప్పులను కూడా అతను అంగీకరించారు.

'నెతన్యాహు నాకు మంచి మిత్రుడు..కానీ, ప్రభుత్వంతో సహా ఆయన మారాల్సిన అవసరం ఉంది..ఆయన ఓ నిర్ణయం తీసుకోవడాన్ని అక్కడి ప్రస్తుతం అతివాద సంకీర్ణ ప్రభుత్వం కఠినంగా మార్చేసింది. కొన్ని అంశాలను బిబి (నెతన్యాహు నిక్‌నేమ్) అర్థం చేసుకోడాడని నేను భావిస్తున్నాను. కానీ, ఆయన కేబినెట్, జాతీయ భద్రత మంత్రి బెన్‌గ్విర్ ఎంతవరకు అర్థం చేసుకొంటారో చెప్పలేను..ఆయనతో ఇప్పటికే పలుసార్లు మాట్లాడాను ఇజ్రాయెల్ రక్షణ బాధ్యత అమెరికాతో ముడిపడి ఉంది.. కానీ, గాజాలో విచక్షణారహిత బాంబింగ్ వల్ల ప్రస్తుతం వారు మద్దతు కోల్పోడం మొదలైంది' అని వ్యాఖ్యానించారు.

అంతేకాదు, 9/11 దాడుల అనంతర పరిణామాల నుంచి ఇజ్రాయెల్ పెద్దగా పాఠాలు నేర్చుకోలేదని బైడెన్ అభిప్రాయపడ్డారు. తాజా వ్యాఖ్యలతో జోబైడెన్, నెతన్యాహు తిరస్కరించారు. ముఖ్యంగా డెమొక్రటిక్ పార్టీకి విరాళాలు ఇచ్చే వారి నుంచి ఒత్తిడి పెరగడం బైడెన్ స్వరంలో మార్పునకు కారణమైంది. మరోవైపు ఎర్రసముద్రంలో హౌతీ రెబల్స్ తరచూ తమదేశ నౌకలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడంపై ఇజ్రాయెల్ ఆగ్రహంగా ఉంది. ఈ క్రమంలో అమెరికా చర్యలు తీసుకోకపోతే తామే రంగలోకి దిగుతామని నెతన్యాహు హెచ్చరించారు. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటి వరకు 18,400 మంది ప్రాణాలు కోల్పోయారని, వీరిలో ఎక్కువ మంది పౌరులే ఉన్నారని హమాస్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.



# గాజా ఆపరేషన్ తీవ్రత తగ్గించండి..

## ఇజ్రాయెల్‌ను కోరిన అమెరికా


**జెరూసలెం, డిసెంబరు 15:** గాజా ఆపరేషన్ తీవ్రతను తగ్గించాలని ఇజ్రాయెల్‌ను ఇటీవల అమెరికా కోరినట్లు తెలిసింది. అదే సమయంలో పౌరుల భద్రత విషయంలో మరింత శ్రద్ధ చూపాలని సూచించినట్లు తెలిసింది. ఇటీవల అమెరికా జాతీయ భనరదతా సలహాదారు జాక్ సలీవాన్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో భేటీ అయ్యారు. దీనికి సంబంధించిన విషయాలను వివరిస్తూ అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'పౌరుల ప్రాణాలు కాపాడడంపై దృష్టిపెట్టాలని తాను కోరుకుంటున్నట్లు వారికి చెప్పాను' అని బైడెన్ ఇటీవల వాషింగ్టన్‌లో వెల్లడించారు. మరోవైపు శ్వేతసౌధం కూడా ఈ విషయంపై స్పందించింది. 'సమీప భవిష్యత్తులో ఆపరేషన్ తీవ్రతను తగ్గించాలన్న అమెరికా విజ్ఞప్తిపై చర్చించేందుకు సలీవాన్ ఇజ్రాయెల్‌కు వెళ్లారు. దీనికి సంబంధించిన గడువు అయితే ఏమీ లేదు. ఈ అభ్యర్థనకు సంబంధించిన వాషింగ్టన్ ఎలాంటి షరతులను విధించలేదు. కానీ ప్రస్తుత ఆపరేషన్‌పై మాత్రం సలీవాన్ ఇజ్రాయెల్‌ను కఠిన ప్రశ్నలు అడిగారు. ఈ యుద్ధం త్వరగా ఆగిపోవాలని మేము అనుకొంటున్నాం. హమాస్ వెనక్కి తగ్గినా, ఇప్పటికిప్పుడు యుద్ధం ఆగిపోదు. హమాస్‌ను పూర్తిగా నాశనం చేస్తారు' అని శ్వేతసౌధం ప్రతినిధి జాన్ కిర్బీ పేర్కొన్నారు. యూదు సంస్థలపై దాడులకు కుట్రపన్నారన్న అనుమానంతో ఐరోపా దేశాల్లో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొన్నారు. వీరిలో నలుగురికి హమాస్‌తో సంబంధాలున్నట్లు తేలింది. వీరిలో ముగ్గుర్ని బెర్లిన్‌లో, ఒకరిని నెదర్లాండ్స్‌లో అరెస్టు చేశారు.ఇక జర్మనీలో అరెస్టైన వారు ఉగ్రదాడికి ఇప్పటికే సిద్ధమైనట్లు తెలుస్తోంది. వీరిని లెబనాన్‌లోని హమాస్ నాయకులు పంపించినట్లు సమాచారం.

# మోడీకి 14 దేశాల అత్యున్నత జాతీయ పురస్కారాలు




**న్యూఢిల్లీ,డిసెంబరు15:** ప్రధాని మోడీకి 2014 నుంచి ఇప్పటి వరకు 14 దేశాలు అత్యున్నత జాతీయ పురస్కారాలను అందజేశాయని విదేశీ వ్యవహారాల మంత్రి వి. మురళీధరన్ వెల్లడించారు. 2018లో అత్యున్నత పర్యావరణ అవార్డును మోడీకి ఐక్యరాజ్యసమితి ప్రధానం చేసిందని గుర్తు చేశారు. ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి రాజ్యసభకు వీటి వివరాలను తెలిపారు. ప్రపంచ స్థాయి, ద్వైపాక్షిక అంశాల్లో మోడీ చూపిన రాజనీతిజ్ఞత, నాయకత్వ పటిమకు గుర్తింపుకు ఆయా పురస్కారాలు లభించాయన్నారు. ఇజ్రాయెల్‌లో పనిచేస్తున్న పాలస్తీనా కార్మికుల స్థానంలో భారతీయ కార్మికులను నియమించే విషయాన్ని ఆ దేశంతో చర్చించలేదని విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి వి. మురళీధరన్ తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ దేశంలో చర్చించలేదని విదేశీవ్యవహారాల సహాయ మంత్రి వి.మురళీధరన్ తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ కె.సి. వేణుగోపాల్ అడిగిన ప్రశ్నకు మంత్రి ఈ సమాధానమిచ్చారు. హమాస్‌తో ఘర్షణల నేపథ్యంలో ఇజ్రాయెల్‌లోని నిర్మాణ రంగం దాదాపు లక్ష మంది కార్మికులను నియమించుకోవాలని భావిస్తోందని, దీనికిగాను భారతీయ కార్మికులవైపు ఆ దేశం చూస్తోందని వార్తలు వచ్చాయి. విమానాల్లో రేడియో అల్టీమీటర్లకు 5జీ నెట్‌వర్క్‌తో అంతరాయాలు ఏర్పడే అవకాశముందని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభకు వెల్లడించింది.అయితే, ఈప్రభావం అంచనా వేసేందుకు దేశీయంగా తాము ఎలాంటి అధ్యయనం చేయలేదని స్పష్టం చేసింది. ఇతర దేశాల అధ్యయనాలు, తీసుకొన్న చర్యలను విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) అధ్యయనం చేసినట్లు ఈ శాఖ సహాయ మంత్రి వికెసింగ్ తెలిపారు. అమెరికా అధికారులు గత అయిదేళ్లలో భారత్‌నుంచి 2,00,760 మంది అక్రమ వలసదారులను ఎదుర్కొన్నట్లు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి వి. మురళీధరన్ పార్లమెంటుకు తెలిపారు. అమెరికా ఆర్థిక సంవత్సరం 2022-23లో అత్యధికంగా 96,917 కేసులు ఇలాంటివి నమోదైనట్లు వెల్లడించారు. యూఎస్ సరిహద్దు దాటుతూ ప్రాణాలు కోల్పోయిన భారతీయుల వివరాలు అందుబాటులో లేవన్నారు.

# 'ప్లాన్-బి 'రచించి ఆధారాలు తగలబెట్టి!



**న్యూఢిల్లీ,డిసెంబరు15:** పార్లమెంటు అలజడిలో పాల్గొన్న వారితో సంబంధమున్న రాజస్థాన్‌కు చెందిన మహేశ్,కైలాశ్ మరో ఇద్దరు అనుమానితులను ఢిల్లీ పోలీసు విభాగానికి చెందిన స్పెషల్ సెల్ అరెస్ట్ చేసింది.పార్లమెంటులో అలజడికి సంబంధించి ఇప్పటికే ఐదుగురుకాగా ..కీలక నిందితుడిగా భావిస్తున్న లలిత్ ఝూ రాత్రి పోలీసులకు లొంగిపోయాడు. ఇదే సమయంలో వీరితో సంబంధమున్న కైలాశ్ అనే రాజస్థాన్‌కు చెందిన మరో ఇద్దరు అనుమానితులను ఢిల్లీ పోలీసుల విభాగానికి చెందిన స్పెషల్ సెల్ అరెస్టు చేశారు.లలిత్ ఝూతోపాటు ఈ ఇద్దరిని వేర్వేరుగా విచారించిన పోలీసులకు ఓ ఆసక్తికరమైన విషయం తెలిసింది. పార్లమెంటులో అలజడి సృష్టించేందుకు తాము పన్నిన ప్లాన్ విఫలమైతే..ప్రత్నామ్నాయ ప్రణాళికను కూడా సిద్ధం చేసుకున్నట్లు వెల్లడైంది. అంతేకాకుండా ఆధారాలను నాశనం చేసేందుకు నలుగురు నిందితుల మొబైల్ ఫోన్లను లలిత్ ఝూ దహనం చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఒరిజనల్ ప్లాన్ ప్రకారం నీలం..అమోల్‌లు పార్లమెంటుకు చేరుకొని నిరసన తెలియజేయాలి. ఒకవేళ ఇది సాధ్యం కాని పక్షంలో ప్లాన్-బి ప్రకారం మహేశ్.కైలాశ్‌లు మరో మార్గంలో అక్కడికి చేరుకొని మీడియా కెమెరాల ముందు రంగు పొగగొట్టాలను తెరచి ఆందోళన చేయాలని భావించారట. అయితే గుర్‌గ్రాంలో వీరంతా తలదాచుకున్న విక్కీ ఇంటికి చివరి నిమిషంలో మహేశ్,కైలశ్‌లు చేరుకోలేదు. దీంతో నీలమ్, అమోల్,శిందేలే ఈ ప్లాన్ అమలు చేయాలని చెప్పేశారు. పార్లమెంటులో అలజడి సంబంధించి ఇప్పటి వరకు ఐదుగురు అరెస్టయ్యారు. వీరితో సంబంధమున్న మహేశ్ కైలశ్ అనే రాజస్థాన్‌కు చెందిన మరో ఇద్దర్ని పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. వీరంతా సోషల్ మీడియాలో ఏర్పాటు చేసుకున్న 'జస్టిస్ ఫర్ అజాద్ భగత్ సింగ్ గ్రూపుకుచెందినవారు కాగా, వీరి నుంచి పోలీసులు కీలక విషయాలు రాబడుతున్నారు.

# లైవ్‌లో మరో పుతిన్..రష్యా అధినేత షాక్!



**మాస్కో, డిసెంబరు 15:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఓ అనూహ్య అనుభవం ఎదురైంది. మాస్కోలో వార్షిక విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన్ను ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, దాని వల్ల వచ్చే ప్రమాదాల గురించి ప్రశ్నించారు. ఆ ప్రశ్న అడిగింది అచ్చం పుతిన్ వలే ఉన్న మరో వ్యక్తి. లైవ్‌లో తన డబుల్‌ను చూడగానే రష్యా అధ్యక్షుడు అవాక్కయ్యారు. ఇంతకీ అదేలా సాధ్యమనుకుంటున్నారా? అదంతా కృత్రిమ మేధ మాయనండి! ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్‌నసతో అచ్చం పుతిన్ పోలిన ఓ కృత్రిమ వ్యక్తిని సృష్టించారు. ఎఐ పుతిన్ విలేకరుల సమావేశంలో రష్యా అధ్యక్షుడితో మాట్లాడారు. 'నేను సెయింట్ పీటర్స్‌బర్గ్ స్టేట్ యూనివర్శిటీ విద్యార్థిని. మి మ్మిల్ని ఓ ప్రశ్న అడగాలనుకుంటున్నా. మిమ్మల్ని పోలిన వ్యక్తులు చాలా మంది ఉన్నారన్నది నిజమేనా? ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో మన జీవి తాలకు ఎలాంటి ముప్పు ఉందనుకుంటున్నారు?' అని ఆ పుతిన్ డబుల్ ప్రశ్నించారు. ఆ ఏఐ మాయను చూసి ఒకింత ఆశ్చర్యపోయిన పుతిన్, కాసేపు మౌనంగా ఉన్నారు. ఆ తర్వాత రష్యా అధినేత మాట్లాడుతూ,' నన్ను పోలిన తొలి వ్యక్తివి నువ్వే. నువ్వు నాలాగే ఉండొచ్చు. నాలాగే మాటాడొచ్చు. కానీ అచ్చం నాలాగే ఉండే వ్యక్తి నాలాగే మాట్లాడే వ్యక్తి ఒకే ఒక్కరు ఉన్నారు. అది నేనే అని అన్నారు. అయితే అప్పటికే కొన్ని గంటల పాటు విలేకరుల సమావేశంలో ఉన్న పుతిన్, ఈ ప్రశ్నతో ఒకింత అసహానానికి గురైనట్లు తెలుస్తోంది. ఏదేమైనా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. అచ్చం పుతిన్‌ను పోలిన వ్యక్తులు రష్యాలో చాలా మంది ఉన్నారని గత కొన్నేళ్లుగా ప్రచారం జరుగుతోంది. రష్యా అధ్యక్షుడి అనారోగ్యాన్ని దాచిపెట్టేందుకు, చాలా బహిరంగ కార్యక్రమాల్లో ఆ నకిలీ పుతిన్‌లే పాల్గొంటారనే వదంతులున్నాయి. అయితే వీటిని క్రెమ్లిన్ ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంది. ఇదిలా ఉండగా, గత 24 యేళ్లుగా రష్యాను పాలిస్తూ, మరోమారు అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నారు.

# రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకోవడం ఎవరి తరం కాదు

## ఏపి సమాచార మంత్రి వేణు




**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకోవడం ఎవ్వరి తరం కాదని ఏపీ సమాచార,పౌరసంబంధాల శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ(వేణు) స్పష్టం చేసారు.ప్రజల మధ్యకు వెళ్ళి వారి కష్టసుఖాలను తెలుసుకుని,వారి సంక్షేమం కోసం సీఎం జగన్ గత నాలుగన్నర ఏళ్ళుగా చర్యలు తీసుకున్నారన్నారు.ఒక స్ధిరమైన కార్యచరణ ఇవి ముందుకు నడుస్తున్నాయన్నారు.ఆ క్రమంలో దేశంలో ఎక్కడా లేని రీతిలో రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం రాష్ట్రంలో అమలవుతుందన్నారు.శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పథకం పరిధిలో ఉచిత వైద్యసేవల పరిమితిని రూ.25లక్షల వరకు పెంచుతూ సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం పేరు మార్చినట్లు జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు.ఈ నెల 18 నుంచి ఆరోగ్యశ్రీకార్డుల పంపిణీ ప్రారంభమవుతుందన్నారు.ఈ నెల 19 నుంచి ప్రతి నియోజకవర్గంలో అయిదు గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు పర్యటించి ఈ కార్డుల గురించి వివరిస్తారని తెలిపారు.ఆరోగ్యం గురించి పేద వారికి ప్రభుత్వం ఎంతటి వ్యయానికైనా భరించి వైద్యం అందిస్తుందన్నారు.రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల కోసం రూ1897కోట్లుకుపైగా వ్యయం చేయడం జరిగిందన్నారు.ఈ ఏడాది రూ,4400కోట్లుకుపైగా వ్యయం చేసారన్నారు.ఇది వైఎస్సార్ కుటుంబం ప్రవేశపెట్టిన కార్యక్రమం అన్నారు.మధ్యలో చంద్రబాబు ఈ కార్యక్రమాన్ని నిర్వీర్యం చేసారన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు అడ్డంకులు సృష్టించాలని చంద్రబాబు పడరాని పాట్లు పడ్డారన్నారు.తప్పుడు ప్రచారంతో ప్రజలను నమ్మించాలని చూసాడన్నారు.అబద్దానికి నిర్వచనం చంద్రబాబు అన్నారు.ఆరోగ్యశ్రీ అంటే సంజీవిని అన్నారు.దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ఈ పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చారన్నారు.ఈ కార్యక్రమాన్ని మెరుగు పర్చి సీఎం జగన్ అమలు చేస్తున్నారన్నారు.ఆరోగ్య శ్రీ పరిమితిని పెంచుతూ నేటి మంత్రి మండలి సమావేశంలో తీసుకున్నామన్నారు.రాష్ట్రంలో 51 రోజుల పాటు దేశంలోనే అతిపెద్ద టోర్నమెంట్ "ఆడుదాం,ఆంధ్రా" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.మంచి క్రీడాస్ఫూర్తితో పాటుగా యువతలో మంచి ఆరోగ్యంతో కూడిన శారీర దారుఢ్యం పెరుగుతుందన్నారు.సామాజిక ఆలోచనా విధానంలో సంస్కరణ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు బ్రాండ్ అంబాసిడర్ను కుడా బ్రాండ్ అంబాసిడర్గా ఉంటారన్నారు.

## చివరి ఘడియల్లో సైతం ప్రజాసేవలోనే గడిపిన షేక్ సాబ్జీ - చంద్రబాబు సంతాపం

**అమరావతి, డిసెంబర్ 15,ప్రభాతవార్త ప్రతినిధి:** పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతిపట్ల తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సంతాపం తెలిపారు.రోడ్డుప్రమాదంలో ఆయన మరణించటం అత్యంత విషాధకరమని పేర్కొన్నారు.. అంగన్వాడీల పోరాటానికి మద్దతు తెలిపి అంతలోనే అనంత లోకాలకు వెళ్లిపోవటం విచారకరమని నివాళులర్పించారు.. తన చివరి ఘడియల్లో సైతం ప్రజాసేవలోనే గడిపిన షేక్ సాబ్జీ మృతికి తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తున్నానని, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని చంద్రబాబు ట్వీట్ చేశారు.



కానిస్టేబుల్ కుటుంబానికి రూ.30లక్షల ఆర్థిక సాయం అందించిన సీఎం జగన్

## విధి నిర్వహణలో అమరుడైన కానిస్టేబుల్ కుటుంబానికి సిఎం ఆర్థిక సాయం

**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** విధి నిర్వహణలో అమరుడైన కానిస్టేబుల్ సత్యకుమార్ కుటుంబానికి సీఎం జగన్ తన కార్యాలయంలో రూ.30లక్షల ఎక్స్గ్రేషియోను అందజేసారు.ఏపీఎస్పీకి చెందిన కానిస్టేబుల్ సత్యకుమార్ కడప నుండి బాకారపేటకు విధి నిర్వహణలో భాగంగా బైక్ వస్తుండగా చెట్టువిరిగిపడి మరణించారు.ఆయన కుటుంబం గురించి డీజీపీ కెవి రాజేంద్రనాధ్రెడ్డి సీఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఆ కుటుంబ దీనస్ధితిని గమనించిన సీఎం జగన్ తన కార్యాలయానికి దివంగత కానిస్టేబుల్ సత్యకుమార్ భార్య, కుమారుడిని తన కార్యాలయానికి పిలిపించి. రూ.30లక్షల చెక్కును డీజీపీ రాజేంద్రనాధ్ సమక్షంలో అందజేసారు.ఆ కుటుంబానికి ప్రభుత్వం అన్ని వేళల్లోను అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.సత్యకుమార్, భార్య,పిల్లలకు విద్యా,ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.

## పంట కాలువలో గుర్తుతెలియని మహిళ, చిన్నారి మృతదేహాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు పరిధిలోని చినలంక వద్ద ప్రధాన పంట కాలువలో శుక్రవారం మద్యాహ్నం గుర్తు తెలియని మహిళ, చిన్నారి మృతదేహాలు లభ్యమయ్యాయి. కొత్తపేట - ముక్కామల ప్రధాన పంట కాలువలో సుమారు 35 ఏళ్ళ వయస్సు గల మహిళ ఎరుపు రంగు పంజాబీడ్రస్సు, నలుపురంగు ఫ్యాంటు, 13 ఏళ్ళ వయస్సు గల చిన్నారి నీలంరంగు గౌను ధరించి ఉన్నారు. జంట మృతదేహాలు కాలువలో కొట్టుకొచ్చినట్లు పోలీసులకు సమాచారం రావడంతో సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను బయటకు తీయించారు.

పంచనామా నిర్వహించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. గుర్తు తెలియని మృతదేహాల వివరాలు తెలిస్తే అంబాజీపేట పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు_న్నట్లు హెచ్సీ వీజీఎం ప్రసాద్ తెలిపారు.

## ముంబైలో 'డి' కంపెనీ - విజయనగరంలో 'బి' కంపెనీ!

### టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి

**విజయనగరం, డిసెంబర్ 15 ప్రభాతవార్త ప్రతినిధి** ముంబైని దావూద్ ఇబ్రహీం కంపెనీ ఎలా దోచేసిందో మంత్రి బొత్స సత్యనారాయణ కంపెనీ కూడా విజయనగరం జిల్లాని అలా దోచేసిందని, బొత్స కంపెనీ ఆస్తుల విలువ మూడు వేల కోట్ల రూపాయలకు చేరిపోయిందనితెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి బొత్స సత్యనారాయణ మీదా, ఆయన సన్నిహిత కుటుంబ సభ్యుల మీదా తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. గత ఐదేళ్ళలో విజయనగరం జిల్లా ఎలాంటి అభివృద్ధికీ నోచుకోకపోగా కనీ వినీ రీతిలో దోపిడీకి గురైందన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నెల్లిమర్ల, గజపతినగరం ఎమ్మెల్యేలు బడుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య పార్ట్నర్లుగా ఉన్న బొత్స కంపెనీ ఈ ఐదేళ్ళలోనే విచ్చలవిడి అవినీతితో రెండు వేల కోట్లు దోచేసిందని ఆరోపించారు. భూ కబ్జాలు చేయడంతో పాటు వ్యాపారులను కూడా బెదిరించి సొమ్ము వెనకేసుకున్నారని దుయ్యబట్టారు. మజ్జి శ్రీనివాసరావు చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో చేస్తున్న భూ దందాలకు అంతే లేదని, గరివిడి ఫెర్రో ఎల్లాయీస్కు చెందిన వందలాది ఎకరాలు కబ్జా చేశారని పట్టాభి ఆరోపించారు. భోగాపురం ఎయిర్పోర్ట్కు చెందిన ఐదు వందల ఎకరాలను కూడా మాయం చేశారని, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడు ఏకంగా భూ నిర్వాసితుల నష్ట పరిహారాన్ని కూడా దిగమింగారని ధ్వజమెత్తారు. ఈ కంపెనీ ఇసుకను దోచేయడంతో పాటు జిల్లాలోని సుమారు 210 రైస్ మిల్లుల నుంచి ఊక కూడా తినేస్తున్నారని ఎద్దేవా చేశారు. మంత్రిగా ఈ ఐదేళ్ళలో జిల్లాకు ఏం చేశారో కనీసం ఒక్కటైనా చెప్పగలరా అని ఈ సందర్భంగా బొత్సను సవాల్ చేశారు. తోటపల్లి కాలువల్లో పూడిక కూడా తీయడం లేదని, కనీసం గేట్లకు గ్రీజు వేయించలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నారని పట్టాభి ఆక్షేపించారు. మరో పాతికేళ్ళు అధికారంలో ఉంటామని బొత్స చేసిన వ్యాఖ్యలను అపహాస్యం చేశారు. అధికారం ఎందుకని బొత్సని అడుగుతూ ఆస్తులు పెంచుకోవడానికా లేక జిల్లాని మరింత దోచుకోవడానికా అని ప్రశ్నించారు. స్వంత సంపద పెరిగిన నేపథ్యంలో ఈ కంపెనీలో వాటాలు పంచుకునేందుకు సంబంధించి బొత్స-మజ్జి శ్రీనివాసరావు మధ్య, బొత్స-బడుకొండ అప్పలనాయుడు మధ్య అంతర్యుద్ధం జరుగుతోందని తీవ్ర ఆరోపణలు చేశారు.ఇవన్నీ వాస్తవాలు కాదని చెప్పే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్రాని సర్వ నాశనం చేసింది వైసీపీయేనని, రుషికొండను బోడి గుండుగా మార్చడం తప్పించి వైసీపీ చేసిందేమీ లేదని ఘాటుగా విమర్శించారు. విశాఖ రైల్వే జోన్ కార్యాలయానికి భూమి ఎందుకివ్వలేదని, విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి ఎందుకు మాట్లాడడం లేదని పట్టాభి ఈ సందర్భంగా సీఎం జగన్ను ప్రశ్నించారు. ఎంపీ విజయసాయి రెడ్డి కుటుంబ సభ్యులు విశాఖ పరిసరాల్లో లక్షల గజాలు దోచుకుందని ఆరోపించారు. ఈనెల 20వ తేదీన జరగబోయే నారా లోకేష్ యువగళం ముగింపు సభ ద్వారా జగన్ రాజకీయ పతనానికి పునాది పడబోతోందని, పసుపు సునామీతో వైసీపీ గుండెల్లో రైళ్ళు పరుగెట్టనున్నాయని జోస్యం చెప్పారు. పార్టీ పొలిట్బ్యూరో సభ్యుడు అశోక్ గజపతి రాజు, విజయనగరం నియోజకవర్గ ఇన్ఛార్జ్ అదితి గజపతి రాజు, పార్టీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కిమిడి నాగార్జున, ఐవీపీ రాజు తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.



## సెన్సార్ బోర్డు సభ్యునిగా 'బ్నిం'

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 15, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆత్రేయపురం అగ్రహారానికి చెందిన భమిడిపాటి నరసింహమూర్తి కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యులుగా నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్రప్రభుత్వం నుంచి ఆయనకు ఉత్తర్వులు అందాయి. ఆత్రేయపురంలో ఈయన తండ్రి ఆయుర్వేద వైద్యునిగా సేవలందించి దివంగతులయ్యారు. ఈయన అంగవైకల్యాన్ని జయించి కుంచె పట్టి గొప్ప కళాకారునిగా ఎదిగారు. ఎటువంటి చిత్రాన్నైనా అవలీలగా వేసి మెప్పించగలిగారు. ఈయన ప్రముఖ సినీ దర్శకులు బాపుకు అనుంగు శిష్యుడిగా గుర్తింపు పొందారు. బాపూ రమణలు మృతిచెందిన అనంతరం వారి పేరున అకాడమీని స్థాపించి హైదరాబాదులో పురస్కారాలు అందజేస్తున్నారు. ఈయన ఆత్రేయపురం నుంచి సికింద్రాబాద్కు కళాకారుడిగా ఎదిగేందుకు మకాం మార్చారు. ఎన్నో సీరియల్స్కు కథ మాటలు సహకారాన్ని అందించారు. ఉత్తమ కళాకారుడుగా పలుమార్లు నంది అవార్డులను సైతం గెలుచుకున్నారు. ఈయనకు చిత్ర పరిశ్రమతో మంచి అనుబంధం కూడా ఉంది. ఆత్రేయపురంలో వేద పండితుల వంశం నుంచి చక్కటి మాట చాతుర్యం, చిత్రాలను వేయడం, ఆయనకు అనేక కథల పుస్తకాలను సైతం వెలువరించి ప్రసిద్ధిగాంచారు. ఈయన తన కథలు, సీరియల్స్, చిత్రాలను వేయడం ద్వారా ఆత్రేయపురంను భారతదేశ చిత్రపటంలో నిలిపారు. సెన్సార్ బోర్డు సభ్యులుగా ఈయనను నియమించడం పట్ల ఈ ప్రాంతంలో పలువురు ప్రముఖులు, కవులు కళాకారులు, చిత్ర దర్శకులు, సాంస్కృతిక సంఘాలు, జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రంలో మహిళలకు రక్షణ ఏదీ?

### వైఎస్సార్సీ 55 నెలల పాలనలో లక్షా 48వేల నేరాలు

### బాధితులకు న్యాయం చేయలేని మహిళా మంత్రులు

### మీడియా సమావేశంలో టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ



**అమరావతి, డిసెంబర్ 15,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాన్ని పాడుపడ్డ కొంపలా తయారుచేసిన హీనచరిత్ర సిఎం జగన్కే దక్కిందని టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ వ్యాఖ్యానించారు. 55నెలల వైకాపా పాలనలో లక్ష 48వేల నేరాలు మహిళలపై జరిగితే ఏం చర్యలు తీసుకున్నారని ఆమె ప్రశ్నించారు. శుక్రవారం టిడిపి జాతీయ కార్యాలయంలో అనురాధ మీడియాతో మాట్లాడారు.. వైకాపా పాలనలో మహిళలపై అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోయాయని అన్నారు. సిఎం, హోంమంత్రి ఎపుడైనా వీటిపై సమీక్ష చేశారా? అంటూనిలదీశారుఏ.. ఎవరికైనా న్యాయం చేశారా? అంటూ నిలదీశారు.. కల్తీమద్యం, ల్యాండ్ కబ్జాలు, అప్పులు, అత్యాచారాల్లో ఎపి నెం1 స్థానంలో ఉంటే, యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించటంలో అథమ స్థానంలో ఉందన్నారు. ఎస్సీ,ఎస్టీ మహిళలపై 223 అత్యాచారాలు జరిగినాఏం చర్యలు తీసుకోలేదని కేంద్రానికి స్వయంగా సాంఘిక సంక్షేమ శాఖ నివేదిక ఇవ్వటం సిగ్గుచేటన్నారు.. సిగ్గు అనే పదం వైకాపా బ్లడ్లోనే లేదన్నారు. టిడిపి హయాంలో మహిళలకు ఆస్తిహక్కు, రిజర్వేషన్లు, డ్వాక్రా, విద్య, వైద్య అన్ని రంగాల్లో మహిళలకు పెద్దపీట వేయటం జరిగిందన్నారు. చంద్రబాబు హయాంలో గుంటూరుజిల్లా దాచేపల్లిలోఓ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడు భయంతో ఉరివేసుకున్నాడని, లా అండ్ ఆరానడర్ అంటే అలా ఉండాలన్నారు.. వైకాపా ప్రభుత్వం అంటే ఎవరికీ భయం లేదని,నమ్మకం లేదని అన్నారు.. మహిళా సంక్షేమం అనిచెప్పే జగన్రెడ్డి మహిళా సంహారం చేస్తున్నారని విమర్శించారు.. రాష్ట్రంలో ప్రతిగంటకు ఒక లైగింక వేధింపు , ప్రతి 3 గంటలకు ఒక హత్య, ప్రతి 8 గంటలకు ఒక అత్యాచారం, ప్రతి 12 గంటలకు ఒక కిడ్నాప్ వంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు.. రోజుకు 9మంది బాలికలు, 20 మంది మహిళల మిస్సింగ్ కేసులు నమోదవుతున్నాయని తెలిపారు.. వీటిపై ఏ సమీక్ష చేశారు, ఏం న్యాయం చేశారని ప్రభుత్వాన్ని ఆమె ప్రశ్నించారు.. 55నెలల వైకాపా పాలనలో 1లక్ష, 48వేల నేరాలు మహిళలపై జరిగితే ఏం చర్యలు తీసుకున్నారని నిలదీశారు.. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో గ్యాంగ్రేప్నకు గురైన బాధితురాలిని పరామర్శించటానికి తమ పార్టీ అధినేత చంద్రబాబు వెళితే వాసిరెడ్డి పద్మ విమర్శించటం సిగ్గుచేటని అనురాధ అన్నారు ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్న రజనీ జరిగిన సంఘటనపై మౌనంగా ఉన్నారని గుర్తుచేశారు. మంత్రులు పరిపాలనను గాలికొదిలేశారని దుయ్యబట్టారు. బాధితులకు న్యాయంచేయలేని పదవులు ఉంటే ఎంత? లేకుంటే ఎంత? గుంటూరులో రమ్య, నరసరావుపేటలో బిటెక్ విద్యార్థిని అనూష, పులివెందులలో నాగమ్మపై ఇలా ఎన్నో అత్యాచారాలు జరిగాయన్నారు.

# శ్రీమహావిష్ణువును ఆరాధించే ధనుర్మాసం

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 15 ప్రభాతవార్త** కాలాన్ని కొలిచేందుకు మనం అనేక కొలమానాల్ని వాడు తాము. వాటిలోచాంద్రమాన, సౌర మానాలు ముఖ్యమైనవి. చంద్రుడు ఏనక్షత్రంలో ఉంటే దానిని బట్టి చంద్రమానం లెక్కిస్తారు. సూర్యుడు ఒక్కొరాశిని దాటడాన్ని బట్టి సౌరమానాన్ని లెక్కిస్తారు. సూర్యుడు ప్రవేశించిన సమయాన్ని సంక్రమణం అంటారు. ఈనెల 16 నుంచి వచ్చేనెల 15వ తేదీ వరకు ధనుర్మాసం ఉంటుంది. సూర్యుడు ధనస్సు రాశిలో ప్రవేశించిన సమయం ధనస్సంక్రమణం. కాగా ధనస్సులో సూర్యుడు ఉండే కాలం ధనుర్మాసం అంటారు. మానవులకు ఒక ఏడాది, దేవతలకు ఒకరోజు అంటారు. ఈలెక్కను ఉత్తరాయణం రాత్రి, దక్షిణాయనం పగలుగా భావించబడు తోంది. సూర్యుడు కర్కాటక రాశిలో ప్రవేశించుట కర్కాటక సంక్రమణం అంటారు. అక్కడ నుంచి దక్షిణాయనం ప్రారంభం. అనగా..ఇది రాత్రి కాలం. మకరరాశిలో ప్రవేశించు సమయం మకర సంక్రమణం. ఇక్కడి నుంచి ఉత్తరాయణం. అనగా..పగలుగా భావన. ఇలా భావించినపుడు..దక్షిణాయణమునకు చివరిది.. ఉత్తరాయణమునకు ముందుది అయిన ధనురామాసం ప్రాతఃకాలం వలె పవిత్రమైంది. సాత్వికమైన ఆరాధనలకు ప్రధానమైనది. కనుక సత్వగుణ ప్రధానమైన విష్ణువును ఈనెలలో ఆరాధిస్తారు. ఈనెల విష్ణుమూర్తికి ప్రీతికరమైనది. గోదాదేవి కథ ఈమాసానికి సంబందించిందే. సూర్యుడు ధనూరాశిలో ప్రవేశించడాన్ని పండుగ నెలపెట్టడం అని కూడా అంటారు. ఈనెల రోజులు ఇంటి ముందు పండుగ హడావుడిని గుర్తు చేస్తూ ప్రతిరోజు ఇంటిముందు రంగవల్లులు వేసి మద్యలో గౌరమ్మను ఏర్పాటు చేయడం ఆనవాయితీ.



తిమూర్తులుగా కొలువబడే ముగ్గురు ప్రధాన దేవుళ్ళలో విష్ణువు ఒకడు.

# తిరుమల సమాచారం

## రేణిగుంట విమానాశ్రయంలో శ్రీవాణి టిక్కెట్లు ఇక తిరుమలలోనే జారీ

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం విమానాల్లో వచ్చే ప్రయాణీకుల సౌకర్యార్థం తిరుపతి విమానాశ్రయంలో ఆఫ్లైన్లో ప్రతిరోజూ జారీచేస్తున్న శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లు కౌంటర్ మూసివేశారు. ఈ కౌంటర్ను తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో పున:ప్రారంభించారు. ప్రతిరోజూ విమానాశ్రయంలో 100 శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లును టిటిడి జారీచేసేలా కౌంటర్ను ఏర్పాటుచేసిన విషయం విదితమే. అక్కడ కౌంటర్కు అనుమతిలేని కారణంగా శనివారం(నేటినుండి)నుండి ఈ కౌంటర్ను తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలోనే నడుపుతారు. విమాన ప్రయాణీకులు బోర్డింగ్ పాస్ సమర్పించిన తరువాత కౌంటర్లోని సిబ్బంది భక్తులకు యదావిధిగా శ్రీవాణి దర్శన బ్రేక్ టిక్కెట్లు ఆఫ్లైన్లో ఇవ్వడం జరుగుతుంది. ఈ కౌంటర్ను మార్పుచేయడాన్ని ప్రయాణీకులు గమనించాలని టిటిడి కోరింది.

## నెలరోజులు సుప్రభాతసేవ రద్దు

### - రేపటి నుండి ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు



**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రతిరోజూ తెల్లవారుజామున నిద్రనుండి మేల్కొలిపేందుకు నిర్వహించే సుప్రభాతసేవ ధనుర్మాసం ఆరంభంతో రద్దవుతుంది. సుప్రభాతం స్థానంలో పవిత్రమైన ధనుర్మాసంలో గోదాదేవి తిరుప్పావై పాశురాళ్ళ ప్రవచనంతో ఆలయ అర్చకులు ,జీయంగార్లు మేల్కొలపడం ఆనవాయితీ. రేపటి నుండి 2024 జనవరి 14వతేదీ వరకు వెంకన్న ఆలయంలో ధనుర్మాసంతో తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. నెలరోజులపాటు రోజుకో తిరుప్పావై ప్రవచనంతో స్వామివారిని మేల్కొలపనున్నారు. ఉదయం గంటల నుండి 8గంటల వరకు తిరుప్పావై పాశురాలను పారాయణం చేస్తారు. తిరుమల లోని పెద్దజీయంగారి మఠంలో తిరు ప్పావై పాశురాల పారాయణం నిర్వహించి,భక్తులందరూ పఠించేలా ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తారు.

## వైకుంఠ ఏకాదశికి విస్తృత ఏర్పాట్లు

### -23వతేదీ నుండి జనవరి 1వరకు వైకుంఠద్వార దర్శనం

### - ఆ పదిరోజులు సిఫార్సులు స్వీకరించరు

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ ఏడాది కూడా పది రోజుల వైకుంఠద్వార దర్శనాలకు తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది. ధనుర్మాసంలో ఏకాదశిఘడియలు వైకుంఠ ఏకాదశిగా వైష్ణవాలయాలలో అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఈఏడాది డిసెంబర్ 23వతేదీ శనివారం వైకుంఠ ఏకాదశి, 24న ఆదివారం వైకుంఠ ద్వాదశి ఘడియలతో బాటు అదనంగా మరో ఎనిమిదిరోజులు పవిత్రమైన మోక్షమార్గం "వైకుంఠద్వారం"తెరచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. ఇందుకోసం 22వతేదీ శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత తిరుమలేశుని ఆలయంలో పవిత్రమైన వైకుంఠ ద్వారాలను ఆగమోక్తంగా ఆలయ అర్చకులు తెరచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాజ్యాంగ పరిధిలోని ప్రముఖులను, విఐపిలను అనుమతినిస్తారు. ఉదయం 5గంటల నుండి సామాన్యభక్తులకు మోక్షమార్గంలో మూలవిరాట్టుతో బాటు వైకుంఠద్వారం దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,ఆలయడిప్యూటీ ఇఒ లోకనాథం కార్యాచరణ రూపొందించారు. పవిత్రమైన దనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన తిరుమలలో ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం ఊరేగుతుంది. శ్రీదేవిభూదేవిసమేతంగా మలయప్పస్వామి వారు విశేష అలంకరణలో స్వర్ణరథాన్ని అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో ఊరేగనున్నారు. కాగా 24వతేదీ ద్వాదశిరోజు పవిత్ర పుష్కరిణిలో స్వామివారి చక్రత్తాళ్వార్కు చక్రస్నాన మహోత్సవం జరిపిస్తారు.



## వెంకన్నకు మొక్కులు తీర్చుకున్నా

### - శ్రీవారి సేవలో సినీనటి దీపికాపదుకొణే

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నానని బాలీవుడ్ నటి దీపికాపదుకుణే తెలిపారు. దేవుడి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు చెప్పారు. శుక్రవారం ఉదయం ఆమె విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయం వద్దకు చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. శ్రీవారి తీర్థప్రసాదాలుఅందజేశారు.



## 19న విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

### - ఆలయంలో కోయిల్ ఆళ్వార్తిరుమంజనం

**తిరుమల,డిసెంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ నెల 23వతేదీ వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు వచ్చే మంగళవారం 19వతేదీ ఆలయంలో ఉదయం మహాయజ్ఞంలా ఆలయ శుద్ధి చేపడతారు. ఉదయం 6గంటల నుండి 10 గంటల వరకు ఆనందనిలయంలోని మూల విరాట్టు సన్నిధి నుండి మహద్వారం వరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధిచేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. అనంతరం స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు. ఈ సందర్భంగా 19వతేదీ మంగళవారం విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. 18వతేదీ సోమవారం విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు.

## జాతీయ నాయకుల త్యాగాలు మరువలేనివి: పవన్కళ్యాణ్



**అమరావతి, డిసెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ నాయకులు 'ఉక్కు మనిషి' సర్దార్ వల్లబాయ్పటేల్, 'అమరజీవి' పొట్టి శ్రీరాములు వర్థంతిని జనసేన కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా జనసేన అధ్యక్షుడు పవన్కళ్యాణ్, పార్టీ పీఏసి చైర్మన్ నాదెండ్ల మనోహార్ తదితరులు పటేల్, పొట్టిశ్రీరాములు చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. జాతీయ నాయకుల త్యాగాలు మరువలేనివని ఈసందర్భంగా పవన్కళ్యాణ్ స్మరించుకున్నారు.

# ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి బాధాకారం: బాలకృష్ణ

**అమరావతి, డిసెంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** రోడ్డుప్రమాదంలో ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి చెందారని తెలవటంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు.. ప్రజలకు ఆయన అందించిన సేవలు మరువలేనివని, ప్రజల పక్షాన గళమెత్తే గొంతు మూగబోయిందనే ఆలోచన నా మనసు కలచివేస్తోందని అన్నారు. సాబ్జీ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని బాలకృష్ణ తెలిపారు.. ఈ విషాద సమయంలో సాబ్జీ కుటుంబం ధైర్యంగా ఉండేశక్తిని వారికి కలగజేయాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.



# ఫుడ్‌పాయిజన్‌తో విద్యార్థులకు అస్వస్థత

**వింజమూరు(నెల్లూరు) ,డిసెంబర్15,ప్రభాతవార్త** : శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వింజమూరులో శ్రీనేతాజీవికాస్ విద్యాసంస్థలోని విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్ కావడంతో రెండురోజులుగా 30మంది విద్యార్థులు అస్వస్థతకు గురై సామాజిక ఆరోగ్యకేంద్రంలో చికిత్స పొందుతున్నారు. డిడిఒ శ్వేతాబిల్లా , వైద్యాధికారి మధులు విద్యార్థులకు అవసరమైన ఫ్లూయిడ్‌ను అందజేశారు. ఈసందర్భంగా డిడిఒ మాట్లాడుతూ నేతాజీ విద్యార్థులు రెండురోజులుగా కడుపునొప్పి , విరేచనాలు, వాంతులతో వైద్యశాలకు వచ్చారని హాస్టల్లో ఆహారం కానీ, కలుషితమైన నీటిని తాగడం వలన ఇలా జరిగి ఉంటుందన్నారు.
ప్రస్తుతం వాతావరణాన్ని అనుసరించి కాచి చల్లార్చిన నీటిని,వేడివేడిగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం మంచిదన్నారు.



# కొబ్బరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## – ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నాఫెడ్ హెడ్ వినయ్ కుమార్

## – ఇప్పటి వరకు 1400 మెట్రిక్ టన్నుల కొబ్బరి కొనుగోలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** నాఫెడ్, ఆయిల్ ఫెడ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొబ్బరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ, తెలంగాణా రాష్ట్రాల నాఫెడ్ హెడ్ వి.వినయ్‌కుమార్ సూచించారు. అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న కొబ్బరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వినయ్‌కుమార్ విలేఖర్లతో మాట్లాడుతూ అంబాజీపేట, కొత్తపేటలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 1,400 మెట్రిక్ టనున్నల కొబ్బరిని కొనుగోలు చేశామన్నారు. రైతులు వద్ద నుండి కొనుగోలు చేసిన కొబ్బరికి సంబంధించి సుమారు రూ.3కోట్లు ఆయా రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. మిగిలిన సొమ్ములను వారం రోజుల్లోగా ఆయా ఖాతాలకు జమ చేస్తామన్నారు. ఈ నెలాఖరు వరకు నాఫెడ్ కేంద్రంలో కొబ్బరి కొనుగోలు చేస్తామన్నారు. మార్కెట్ ధర కంటే నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రంలో అధిక ధర ఉందని రైతులు ఈ విషయాన్ని గమనించి విక్రయాలు చేసుకోవాలన్నారు. కేంద్రప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరతో 2024లో తిరిగి నాఫెడ్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు నాఫెడ్ కేంద్రంలో ఉన్న కొబ్బరిని, రికార్డులను పరిశీలించారు. రైతులు తీసుకువచ్చిన దరఖాస్తులను తనిఖీ చేశారు. కేంద్రానికి వచ్చిన కొబ్బరి నాణ్యతపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. నాఫెడ్ బ్రాంచ్ మేనేజర్ టి.ఎన్ శర్మ, ఏపీ ఆయిల్ ఫెడ్ మేనేజర్ యు.సుధాకరరావు, కృషీవల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ ఛైర్మన్ గణపతి వీరరాఘవులు, ముత్యాల జమ్మీలు ఆయన వెంట ఉన్నారు.

# చిన్నారిని చిదిమేసిన స్కూల్ బస్సు

## చక్రాల కిందపడి మూడేళ్ల బాలుడి మృత్యువాత

**హైదరాబాద్ (కుషాయిగూడ), డిసెంబరు 15, ప్రభాతవార్త :** బస్సు చక్రాల కింద పడి మూడేళ్ల చిన్నారి బతుకు చితికి పోయిన హృదయ విదారకమైన ఉదంతం చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చర్లపల్లి బి.ఎన్.రెడ్డి నగర్ కాలనీలో స్థానికంగా నివసించే మంగ అనే మహిళలకు ముగ్గురు పిల్లలు. తాగుడుకు బానిసైన భర్త వదిలేయడంతో ముగ్గురు పిల్లలతో కలిసి తల్లిదండ్రుల వద్ద ఉంటూ ఇళ్ళల్లో పాచి పని చేసుకుంటూ ముగ్గురు పిల్లలను పోషించుకుంటోంది. పెద్ద పిల్లలు ఇద్దరినీ శ్రీ సాయి మోడల్ స్కూల్ చదివిస్తుంది. రోజూ మాదిరిగానే శుక్రవారం ఉదయం ప్రణయ్ (3)తో పాటు తన అక్క, అన్నను బస్సు ఎక్కించేందుకు వాళ్ళ అమ్మమ్మ ఇంటికి సమీపంలో ఉన్న కూడలి వద్దకు వచ్చింది. పక్కనే ఉన్న అరుగుపై మృత బాలుడు ప్రణయ్‌ను కూర్చోబెట్టిన ఆమె పిల్లలు ఇద్దరినీ బస్సు ఎక్కించింది. ఈలోగా ప్రణయ్ అరుగు దిగి రోడ్డుపైకి పరుగెత్తుకుంటూ రావడం ఎవరూ గమనించలేదు. డ్రైవర్ బస్సును ముందుకు కదిలించడం, చక్రాలకింద పడి ప్రణయ్ తల చితికి మాంసం ముద్దలా మారడం క్షణాల్లో జరిగిపోయింది. విషయం గమనించిన స్థానికులు బస్సు డ్రైవర్‌ను పట్టుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వై.మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నేటితో లాసెట్ రెండో విడత కౌన్సెలింగ్ వెబ్‌ఆప్షన్లకు తుదిగడువు

### 19న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లా కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహిం చిన లాసెట్-2023, పీజీ లాసెట్-2023కి సంబంధించిన రెండోవిడత కౌన్సెలింగ్‌కు సంబం ధించిన వెబ్ ఆప్షన్లకు నేడు(శనివారం) తుది గడువు. రెండో విడత కౌన్సెలింగ్‌లో భాగంగా ఈ నెల 11 నుంచి 13 వరకు దరఖాస్తులకు అవకాశం కల్పించగా.. 14 నుంచి నేటి వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. నేడే వెబ్ ఆప్షన్లకు ఎడిట్ సౌకర్యం కూడా అకాశమిచ్చారు.



**విజయవాడ,డిసెంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం ఏర్పాటు కోసం అమరవీరులు చేసిన త్యాగాల స్ఫూర్తిగా సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అమరజీవి పొట్టి శ్రీరాములుచేసిన త్యాగం మరువలేనిదన్నారు,ఆ త్యాగాన్ని వృధా

# అమరజీవి పొట్టి శ్రీరాములు, భారత రత్న సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు సిఎం జగన్ నివాళి

కానివ్వమన్నారు.పటిష్టమైన ఆర్థిక వ్యవస్థతో జాతీయ స్థాయిలో సంక్షేమ రాష్ట్రాన్ని ఆవిష్కరించాలనే లక్ష్యంతో ముందడుగులు వేస్తున్నామన్నారు.అన్ని అవాం తరాలను తట్టుకుని సంక్షేమంలోను, అభివృద్ధిలోను పలు సంస్కరణలు తీసుకుని వస్తున్నామన్నారు.భారత దేశమంతటిని సంఘటితంగా ఉంచే క్రమంలో దీరోదాత్తంగా వ్యవహారించిన దివంగత ఉప ప్రధాని.భారత రత్న సర్దార్ వల్లబాయ్ పటేల్ అనితర సాధ్య నేతని అభివర్ణించారు.తాడేపల్లి తన కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యక్తిగత కార్యాలయ ప్రాంగణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు,సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతుల సందర భంగా వారి చిత్రపటాలకు ముఖ్యమంత్రి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడున్నర ఏళ్ళ తమ పరిపాలనలో అత్యధికంగా సంక్షేమానికి,అభివృద్ధి ప్రాధాన్యతను ఇచ్చామనా న్నరు.పేదరిక నిర్మూలనే కీలక లక్ష్యంగా తమ ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందన్నారు.అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. ఈబీసీల కోసం ప్రత్యేకంగా సంక్షేమ పథకాన్ని అందిస్తున్నారు.ఈబీసీ నేస్తం పేరుతో ఈ పథకం కింద పేదలైన అగ్రవర్ణ మహిళలకు ఏడాదికి రూ.15వేల ఆర్థిక చేయూతను అందిస్తామన్నారు.45 ఏళ్ళు దాటిని 60 ఏళ్ళ నిండని మహిళలకు ఈ పథకం ద్వారా లబ్ది సమకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ,మంత్రి బొత్స సత్యనారాయణ, ఎంపీ నందిగం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

## – డిఆర్ఎం మనీష్ అగర్వాల్

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 15 ప్రభాతవార్త** రైల్వే అభివృద్ధికి విశేష కృషి చేసిన పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకు తమ యంత్రాంగం శాయాశకర్తుల కృషి చేస్తోందని డిఆర్ఎం మనీష్ అగర్వాల్ అన్నారు. స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో శుక్రవారం జాతీయ పెన్షన్ అదాలత్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఎం మనీష్ అగర్వాల్ మాట్లాడుతూ.. ప్రతి రైల్వే ఉద్యోగి కూడా తాను ఏదో ఒక రోజు ఉద్యోగ విరమణ చేయాల్సిందేనన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని పెన్షనర్లసమస్యలను సాధ్యమైనంత వరకు సానుకూలంగా పరిష్కరించేందుకు శాయాశక్తులా కృషి చేయాలన్నారు. పెన్షన్ అదాలత్‌లో వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 190 కేసులు నమోదుకగా, వీటిలో 145 కేసులను పరిష్కరించి రూ.18.50 లక్షల రూపాయల బకాయిలను లబ్దిదారులకు పంపిణీ చేశామన్నారు. మిగిలిన 45 కేసులను కూడా వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మనీష్ అగర్వాల్, సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్, సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్‌బాబులు పలువురు సీనియర్ పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రైల్వే పెన్షనర్ల సంఘాల నాయకులు మస్తాన్‌వలి, సుంకన్న, పివివి ప్రసాద్‌రావు, జాఫర్ సాధిక్ అధిక సంఖ్యలో పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు పర్సనల్, అకౌంట్స్ విభాగాలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల నిరసనకు మద్దతు

## ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించాలి: పవన్

**అమరావతి, డిసెంబర్ 15,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లకు పొరుగు రాష్ట్రాల కంటే రూ.వెయ్యి ఎక్కువ ఇస్తానని ప్రతిపక్షనేతగా హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక రూ.వెయ్యి తక్కువ వేతనాలు ఇవ్వటాన్ని ఏమనాలి? అని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ప్రశ్నించారు. మాట తప్పటం అంటే ఇదే అని అన్నారు. ఈ విషయాన్నే గుర్తుచేసి నిరసన తెలియజేస్తుంటే వేధింపులకు గురిచేయటం పాలకుల నైజాన్ని తెలియజేస్తోందని పవన్ పేర్కొన్నారు.. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు బద్దలుకొట్టి పంచనామాలు చేస్తామని చిరుద్యోగులను బెదిరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 52 వేల అంగన్‌వాడీ కేంద్రాల్లో లక్ష మందికిపైగామహిళలు కార్యకర్తలుగా, హెల్పర్లుగా నామ మాత్రపు వేతనాలతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వారికి వేతనాలు పెంచాలని, అదేవిధంగా సుప్రీం కోర్టు తీర్పు మేరకు గ్రాట్యూటీ విధానాన్ని వీరికి వర్తింపజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.
ఈ చిరుద్యోగుల ఆర్థిక ఇబ్బందులపై మానవతా దృక్పథంతో స్పందించాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు చేస్తున్న నిరసన కార్యక్రమాలకు జనసేన మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పవన్ శుక్రవారం సాయంత్రం ప్రకటన చేశారు.

# ప్రజాభీష్టానికి అనుగుణంగా రాష్ట్రంలో పాలన

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికా రం చేపట్టిన తరువాత ప్రజాభిష్ఠానికి అనుగుణంగా పాలన కొనసాగు తోన్న దని అందులో భాగంగా ఫార్మాసిటీని రద్దుచేశామని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలు కోరుకునే ప్రజా పాలనను సమర్థవంతంగా చూపారని ఆయన అన్నారు. ఒకవైపు నిర్బంధాల ఇనుప కంచెలను తొలగించి ప్రజావాణితో ప్రజలకు పాలకులు దగ్గరైనారని ఆయన చెప్పారు. పాలకులు అంటే సేవకులు ప్రజల మధ్యలో ఉండాలని రేవంత్‌రెడ్డి చేసి చూపించారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామిలను అమలులో భాగంగా మహాలక్ష్మిలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం మొదలైందని అన్నారు. ఆరోగ్యశ్రీ ప్రారంభించి 10లక్షలకు వైద్య ఖర్చులు పెంచామని తెలిపారు.

### గోడమీది పిల్లులు చూసి భయపడొద్దు : నిరంజన్

కాంగ్రెస్‌పార్టీ విజయం కోం పనిచేసిన నాయకులు, కార్యకర్తలు భయపడవద్దు ధైర్యంగా ఉండాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు నిరంజన్ అన్నారు. పార్టీవిజయం కోసం చిత్తశుద్ధితో పనిచేసినవారికి న్యాయం జరుగుతోంది అని ఆయన అన్నారు. గోడమీది పిల్లులు వుంటాయి.. వారిని చూసి భయపడొద్దని ఆయన కోరారు.

# అదనంగా పోస్టులను చేర్చి మెగా డిఎస్సీ నిర్వహించాలి

## రాష్ట్ర బిఎడ్, డిఎడ్ అభ్యర్థుల సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీని నిర్వహిస్తామని ప్రకటించిన నేపథ్యంలో కొత్తగా చేర్చనున్న ఉపాధ్యాయ పోస్టులను చేర్చిన తరువాతన మెగా డీఎస్సీకి పరీక్షలను నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర బీఎడ్, డీఎడ్ అభ్యర్థుల సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. తాము అధికారంలోకి రాగానే మొదటి కేబినెట్ సమావేశంలోనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం కోసం మెగా డీఎస్సీకి ఆమోదం తెలుపుతామని కాంగ్రెస్ ప్రకటించిన నేపథ్యంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రాంమోహన్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత 5 సంవత్సరాలుగా 4 లక్షల మంది అభ్యర్థులు మెగా డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. కానీ గత ప్రభుత్వం ఎన్నికల ముందు హడావిడిగా కేవలం 5089 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేసిందని రాంమోహన్‌రెడ్డి విమర్శించారు. ఉపాధ్యాయుల నియామకం కోసం జారీ చేసిన నోటిఫికేషన్‌లో చాలా జిల్లాల్లో అరకొర పోస్టులతో అన్యాయం చేశారని అభ్యర్థులు ఆందోళనలు చేసినా ప్రభుత్వం పోస్టులను పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి మెగా డీఎస్సీ అంశాన్ని చేర్చినందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీఎడ్, డీఎడ్ అభ్యర్థులు ఆ పార్టీకి ధన్యవాదాలు తెలుపుతున్నారని.. ఇప్పుడు అదనంగా పోస్టులను కూడా కలిపి డీఎస్సీ పరీక్షలను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## నేడు ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్ టీచర్స్ మీటింగ్

### పాఠశాల విద్య డైరెక్టర్ ఆదేశాలు

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్ టీచర్స్ మీటింగ్(పీటీఎం)ను నిర్వహించనున్నారు. రాష్ట్రం లో ఉన్న పాఠశాలల్లో నేడు(శనివారం) పీటీఎం సమావేశాలను నిర్వహించాలని పాఠశాల విద్య డైరక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసనపై సమీక్షించడంతోపాటు.. విద్యార్థులకు సంబంధించిన నైపుణ్యాలపై వారి తల్లిదండ్రులతో చర్చించి తగిన నిర్ణయాలు తీసు కోవాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో జరిగేలా చూడాల పాఠశాల విద్య డైరెక్టర్ జిల్లా విద్యాశాఖాధికారులను ఆదేశించారు. వారు ఎంఈవోలను ఆదేశించి అన్ని పాఠశాలల్లో సమా వేశాలు తప్పకుండా జరిగేలా చూడాలన్నారు. అలాగే పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరిం చుకునేలా వారి స్థాయిలో ఉన్న వాటిపై చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. తొలిమెట్టుపై సమీక్షించుకోవాలని సూచించారు. వాటిపై నిర్ణయం తీసుకోవాలన్నారు.

# బిసిల డిమాండ్లు పరిష్కరించేలా చర్యలు తీసుకోండి

## ప్రత్యేక మంత్రిత్వ శాఖ.. బడ్జెట్‌పై కేంద్రానికి సిఫారసు చేయండి

### జాతీయ బిసి కమిషన్ ఛైర్మన్‌కు ఎంపి. ఆర్.కృష్ణయ్య వినతి



హాంసరాజ్ గంగారామ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఉన్న బిసిల డిమాండ్లను పరిష్కరించే విధంగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలని జాతీయ బిసి కమిషన్ ఛైర్మన్ హంసరాజ్ గంగారం ను బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య కోరారు. ఈమేరకు శుక్రవారం ఢిల్లీలోని కమిషన్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు, కేంద్రబడ్జెట్‌లో బిసిల అభివృద్ధికి రెండు లక్షల కోట్లు కేటాయించే విధంగా కేంద్రానికి సూచించి విద్యా, ఉద్యోగ, శిక్షణ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లగడిచినా 56శాతం జనాభా గల బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయకపోవడం వల్ల బిసికులాల అభివృద్ధి జరగడం లేదన్నారు. కేంద్రం ప్రభుత్వం దేశంలోని 75కోట్లమంది బిసిలకు 2వవేలకోట్లు కేటాయించి అవమానించిందన్న కృష్ణయ్య దేశవ్యాప్తంగా ఉన్న పలుడిమాండ్లను ఛైర్మన్ పరిశీలించి కేంద్రానికి సిఫారసు చేయాలని కోరారు.

# ఘనంగా బంగ్లాదేశ్ లిబరేషన్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహిద్దాం

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఇన్‌చార్జి ఆర్గనైజేషన్ మహేశ్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** బంగ్లాదేశ్ లిబరేషన్ వార్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించాలని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్, ఇన్‌చార్జీ ఆర్గనైజర్ మహేశ్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు.
ఇందులో భాగంగా హైదరాబాద్ లోని ఇందిరా భవన్‌లో శనివారం మధ్యాహ్నం 12గంటలకు "బంగ్లాదేశ్ లిబరేషన్ వార్ 1971" సినిమా ప్రదర్శిస్తారు. ఏఐసిసి పిలుపుమేరకు జరిగే బంగ్లాదేశ్ లిబరేషన్ గోల్డెన్‌జూబ్లీ ఉత్సవాలను కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు పార్టీ కార్యకర్తలు నాయకులుఅందరు వీలైనన్ని చోట్ల చేయాలని ప్రజలకు ఉక్కు మహిళ భారత తొలి మహిళా ప్రధానమంత్రి ధైర్యసహాసాలు వివరించాలని ఆయన కోరారు. జిల్లా కేంద్రాలలో కూడా ప్రొజెక్టర్లు ఏర్పాటుచేసి తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్ పంపినలింక్‌ను ప్రదర్శిం చాలని మహేశ్‌గౌడ్ ఆదేశించారు.

# జిఒ 317తో ఇబ్బంది.. మమ్మల్ని బదలీ చేయండి

## సిఎం రేవంత్‌కు పంచాయతీ కార్యదర్శుల వినతి

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం అమలు చేసిన జీవో 317తో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలంగాణ పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు శుక్రవారం ప్రజావాణిలో సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల తాము తీవ్రంగా నష్టపోయామనీ, సర్వీసు కోల్పోవడంతో పాటు 300 కి.మీ.పైగా దూరానికి బదిలీ చేయబడ్డామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రెండేళ్ల కింద జీవో 317ను తీసుకొచ్చింది. దీని కారణంగా పల్లెల్లో విధులు నిర్వర్తిస్తున్న గ్రామ స్థాయి ఉద్యోగులైన పంచాయతీ కార్యదర్శులను దూరతీరాలకు బదిలీ చేశారు. ఈ విధంగా జరిపిన ట్రాన్స్‌ఫర్‌లలో సుమారుగా 250 మంది పంచాయతీ కార్యదర్శులకు తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొంటున్నారు. కొత్త గ్రామ పంచాయతీలు పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం ఏర్పడ్డాయి. ఈ చట్టం ప్రకారం వీటికి ఎలాంటి గ్రేడ్లు లేవు.
అయినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా చట్టంలోని అసలు ఉద్దేశ్యానికి భిన్నంగా బదిలీలకు గత ప్రభుత్వం దిగిందని ఆరోపించారు. ఇదిలా ఉండగా, అప్పటి పంచాయతీరాజ్ కమషనర్ రెండేళ్ల కింద ఒక ప్రొసీడింగ్ తీసుకొచ్చారు.

# నామినేటెడ్ పదవుల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావు



**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళలకు నామినేటెడ్ పదవులు ఇవ్వ డంలో ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి మగవారితో ధీటుగా మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు నేతలు పనిచేశారని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు అన్నారు. శుక్రవారం ఇందిరాభవన్‌లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో మహిళా కాంగ్రెస్ కార్యక్తలు ముందువరసలో ఉండాలని అన్నారు. సోనియా గాంధీ ఎంతో ప్రాధన్యతతో ఈ సంక్షేమ పథకాలకు రూపకల్పన చేశారని ఆమె అన్నారు.
మహిళలకు అనే కార్పొరేషన్‌ల ఛైర్మన్ పదవులు ఇవ్వాలని కేవలం మహిళా కమిషన్, మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్, ఉమెన్‌వెల్ఫేర్ ఆర్‌వోలకు మాత్రమే మహిళలను పరిమితం చేయకూడదని ఆమె కోరారు.మైనింగ్, సివిల్‌సప్లై ఫుడ్ కార్పొరేషన్ ట్రాన్స్‌పోర్టు శాఖలో బ్రూవరేజీ, వంటి అనేక కార్పొరేషన్లు నిర్వహించే సమర్థత మహిళలకు ఉందని ఆమె అన్నారు. మహిళా కాంగ్రెస్‌ను సంస్థాగతంగా మరింత బలోపేతం చేసి పార్లమెంట్ ఎన్నికలలో 17 ఎంపి సీట్లు గెలిచేలా చేస్తామని ఆమె వివరించారు,. బిఆర్ఎస్,బిజెపి, అమాద్మీ, బిఎస్‌పి,ఎంఐఎం పార్టీల నుంచి రాజీ నామాచేసి కాంగ్రెస్‌లో చేరినవారికి ఆమె కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నీలం పద్మ, సదాలక్ష్మి, దుర్గారాణి,రజిత, ఉషశ్రీ, లక్ష్మి,కవిత మాధవి, సత్యప్రసన్న, విజయలక్ష్మి, వనిత, సరళ,రాజేశ్వరి, జయమ్మ, వసంత, తైసిన్‌సుల్తానా, పుష్పరెడ్డి, విదయ సుభాషిణి, అమృత, సంగీత ,లతా, రమాదేవి, అనిత, ఉమ, మండల పార్టీఅధ్యక్షులు బ్లాక్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఇక మేడారం పనులపై దృష్టి పెట్టండి!

**మేడారం, ప్రభాతవార్త :** ఇక మేడారం పనులపై దృష్టి పెట్టమని ఏ శాఖ అధికారులు కూడా ఆలస్యం చేస్తే బాగోదని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మేడారాన్ని శుక్రవారం సందర్శించి ఐటిడిఏ క్యాంపు కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం జాతర పరిసరాల్లో పర్యటించారు. ఇప్పటికి ఎప్పుడో నిధులు మంజూరు కావాల్సి ఉందని, ఎన్నికల నిర్వహణ మూలంగా ప్రజాప్రతినిధులు, అదికారులు విధుల నిర్వహణ పోయినందువల్ల జాతర పనులు వెనుకపడి పోయాయన్నారు. ఇప్పుడు కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం మేడారంపై దృష్టి పెట్టింది. ముఖ్యంగా ప్రతిపాదనలు ఇది వరకే పంపిన ప్రకారంగా ఫైళ్ళు దగ్గర ఉంచుకుని పనుల వద్దకు వెళ్ళండి. పనులు చేపట్టి ప్రారంభించి భక్తులకు అనుగుణంగా చేపట్టాలన్నారు. భక్తులు ఎక్కువగా పొరుగు రాష్ట్రాల నుండి వస్తున్నారు. అంతర్గత రోడ్ల మరమ్మత్తు, జంపన్నవాగుల నల్లాల పనులు దేవాదాయ శాఖ అధికారులు, కూలిన కళ్యాణ కట్టల నిర్మాణం పారిశుద్ధ్య పనులపై దృష్టి పెట్టాలన్నారు. అధికారులందరూ పాత వాళ్లే అయినందున ఇబ్బందులు ఏమీ తలెత్తవన్నారు. ఏమైనా సమస్యలు ఏర్పడితే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలన్నారు.

### ఐటిడిఏ అధికారులు కూడా మేడారంలోనే..

జాతర పనుల్లో బాగంగా ఐటిడిఏ అధికారులు అంతా మేడారంలోనే సగ భాగం పనులను చూసు కుంటారని తెలిపారు. భక్తుల రద్దీ పెరిగినందున ఎప్పటికప్పుడు పనులు వేగం చేయాల్సి ఉంటుంది. గతంలో జరిగినట్లు కాకుండా వచ్చే ఫిబ్రవరిలో జరిగే మహాజాతర ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారు. కాబట్టి అధికారులు ఏమర పాటు ఉండకూడదు. అధికారులంతా స్థానికంగా ఉంటారు. మంత్రులు పనులపై దృష్టి పెడతారని తెలిపారు.

### 18న జాతరపై మంత్రుల సమీక్ష

ఈ నెల 18వ తారీఖున ఇద్దరు మంత్రులు వస్తున్నారని, జాతరపై సమీక్ష నిర్వహిస్తారని అన్ని శాఖల అధికారులు చేపట్టిన పనులకు సంబంధించిన ఫైళ్ళు వెమ్మటి తీసుకురావాలి. గతంలో మాదిరిగానే విషయం అడిగినా నాపై అధికారులు రాలేదు .. వాళ్లకు తెలియజేస్తాను .. అనేది లేకుండా మంజూరైన నిధులెన్ని ఎక్కడెక్కడ చేపడతారో సమీక్షలోనే సమాధానం ఉంటుంది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, మరికొందరు మంత్రులు పనులపై శ్రద్ధ చూపుతారని ఆయన అన్నారు.

# ఫ్రెండ్‌షిప్‌కు ఇంపార్టెన్స్

కింగ్ నాగార్జున అక్కినేని రొమాన్స్,ఫ్యామిలీ డ్రామా ఎమోషన్స్‌తో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ'తో రాబోతున్నారు. ఫస్ట్-టైమర్ విజయ్ బిన్నీ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈచిత్రంలో ఫ్రెండ్‌షిప్‌కు కూడ ఇంపార్టెన్స్ ఉంటుంది. సినిమాలోని ఆ లేయర్‌ను ఒక గ్లింప్స్



ద్వారా రివీల్ చేశారు.. అల్లరి నరేష్ కీలక పాత్రలో నటిస్తున్నారు. అంజి పాత్రను ఒక గ్లింప్స్ ద్వారా పరిచయం చేశారు.. ఇది కేవలం పాత్రను పరిచయం చేయటానికి కాదు, అల్లరి నరేష్‌తో నాగార్జునకు ఉన్న రిలేషన్‌ను చాలా అద్భుతంగా చూపించింది.. గ్లింప్స్ నుచూస్తే నరేష్, నాగార్జునతో స్నేహపూర్వక సంబంధాన్ని పంచుకునే సరదా వ్యక్తిగా కన్పించారు. నాగార్జున, అల్లరి నరేష్‌ను కలిసి చూడటం కనులపండువగా ఉంది.. అల్లరి నరేష్ సినిమాకు పెద్ద వాల్యూ అడిషన్.. శివేంద్ర దాశరథి పల్లెటూరి వాతావరణాన్ని అద్భుతంగా చూపించగా, ఎంఎం కీరవాణి తన ఆకర్షణీయమైన సంగీతంతో విజువల్స్‌కు మరింత అందాన్ని తీసుకొచ్చారు. ఈసినిమా టీజర్‌ను త్వరలో విడుదల చేస్తామని గ్లింప్స్ ద్వారా ప్రకటించారు. ఈచిత్రంలో ఆషికా రంగానంద్ హీరోయిన్‌గా నటిస్తోంది..ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై నిర్మాత శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని హై బడ్జెట్‌లో భారీస్థాయిలో నిర్మిస్తున్నారు.. పవన్ కుమార్ సమర్పిస్తున్నారు. ఆస్కార్ విజేత చంద్రబోస్ లిరిక్స్ అందిస్తున్నారు. ఈచిత్రం వచ్చేఏడాది జనవరిలోసంక్రాంతికి రిలీజ్ కానుంది.

# ఆర్జీవీ పొలిటికల్ డ్రామా 'వ్యూహం'

ఏపి సిఎం జగన్ రాజకీయ జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలను ప్రతిబింభించేలా ప్రముఖ దర్శకుడు రాంగోపాల్‌వర్మ 'వ్యూహం' సినిమాను రూపొందించారు.. ఈసినిమాను రామదూత క్రియేషన్స్ బ్యానర్‌లో నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ నిర్మించారు.. ఈసినిమాలో వైఎస్ జగన్ పాత్రలో అబ్దుల్ నటించారు,, వైఎస్‌భారతి పానరతలో మానస కన్పించింది.. సెన్సార్ అడ్డంకులను దాటుకుని వ్యూహం సినిమా క్లీన్‌యుసర్టిఫికెట్ అందుకుంది.. ఈనెల 29న గ్రాండ్‌గా విడుదల కానుందని మేకర్స్ తెలిపారు.. కాగా శుక్రవారం ఈచిత్రానికి సంబంధించి ట్రైలర్-2ను విడుదల చేశారు. ఈసందర్భంగా రామ్‌గోపాల్‌వర్మ మాట్లాడారు.. సెన్సార్ అడ్డంకులతో మా వ్యూహం సినిమా ఆగిపోయినపుడే చెప్పానని, అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని ఆపలేనట్టే.. మా సినిమా థియేటర్లలోకి రావటాన్ని అడ్డుకోలేరని ..అది ఇవాళ జరిగిందన్నారు. కథలో వైఎస్‌ఆర్ మరణం



మొదలై జగన్ అరెస్ట్, ఆయన పార్టీ పెట్టి సిఎం అవటం వంటి అంశాలను ప్రేక్షకులకునచ్చేలా రూపొందించటం జరిగిందన్నారు.నాకు అర్ధమైన కోణంలో రూపొందించిన చిత్రమన్నారు. వ్యక్తిగతంగా తనకు రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన లేదన్నారు. నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ, దేవుడు కొందరిచేత కొన్ని పనులను లోకకళ్యాణం కోసం చేయిస్తుంటాడని, అలా నాతో ఈసినిమా చేయించాడని భావిస్తున్నానని అన్నారు. ఆర్జీవీ అనే వ్యక్తిని ఎవరూ డబ్బుతో కొనలేరనేది నా అభిప్రాయం అని అన్నారు. ఆయనది వెలకట్టలేని మనస్థత్వం అని అన్నారు. వంగవీటి తర్వావత నేను వర్మగారితో చేస్తున్న సినిమా ఇది అన్నారు. కలిసి సినిమా చేయాలని అనుకున్నామని అలా వ్యూహం, శపథం మొదలయ్యాయని చెప్పారు. వీలైనన్ని ఎక్కవ థియేటర్లలో వ్యూహంను విడుదల చేస్తున్నామని తెలిపారు.


# ఆది సాయికుమార్ 'రుధిరాక్ష'

యంగ్ డైనమిక్ ఆది సాయికుమార్ హీరోగా, వెర్సటైల్ యాక్టర్స్ జెడి చక్రవర్తి, సత్యరాజ్ ప్రధాన పాత్రల్లో 9 స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో తెరకెక్కుతున్న పాన్ఇండియా చిత్రం 'రుధిరాక్ష' . శివశంకర్ దేవ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని రాజు జువ్వల నిర్మిస్తున్నారు. డార్క్ థ్రిల్లర్ నేపథ్యలో రూపొందనున్న ఈచిత్రానికి సంబంధించిన పూజా కారక్రమం



రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా జరిగింది. తొలి సన్నివేశానికి సముద్రఖని క్లాప్ ఇచ్చారు.. రామ్ తాళ్లూరి కెమెరా స్విచ్చాన్‌చేశారు. తొలి సన్నివేశానికి దర్శకుడు దేవ్ దర్శకత్వం వహించారు. హైటెక్నికల్ వాల్యూస్‌తో తెరకెక్కించనున్నారు. హర్షవర్ధన్‌రామేశ్వర్ సంగీతం అందిస్తున్నారు.. రెగ్యులర్ షూటింగ్ రామోజీ ఫిల్మ్‌సిటీలో ప్రారంభం కానుందని మేకర్స్ తెలిపారు.

# విజయ్ దేవరకొండపై అసభ్యకరంగా ప్రసారం చేసిన వ్యక్తి అరెస్టు



ప్రముఖ హీరో విజయ్‌దేవరకొండ వరుసగా సినిమాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఆయనపై అసభ్యకర కథనాలు ప్రసారం చేసిన ఓవ్యక్తిని పోలీసులు అరెస్టుచేశారు.. యూట్యూబ్ చానల్ వేదికగా ఆయనపై అవమానకరంగా ప్రసారం చేశాడని పోలీసులు తెలిపారు..దీంతో సైబర్‌క్రైమ్‌పోలీసులకు అందిన ఫిర్యాదుమేరకు నిందితుడికి కౌన్సెలింగ్ ఇచ్చి, వీడియోలను, ఛానల్‌ను డిలీట్ చేయించారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.




లేటెస్ట్ ఫొటో షూట్: మానుషీ చిల్లర్

# 'బబుల్‌గమ్' సూపర్‌హిట్ అవుతుంది: రాఘవేంద్రరావు


రవికాంత్ పేరేపు దర్శకత్వంలో యంగ్ హీరో రోషన్ కనకాల తొలిచిత్రం బబుల్‌గమ్.. ప్రమోషనల్ కంటెంట్‌కు ఇప్పటికే మంచిస్పందన వచ్చింది.. ఈసినిమా టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పానన్స వచ్చింది. డిసెంబర్ 29న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. శుక్రవారం థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదలచేశారు.. దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు, ప్రముఖ దర్శకుడు



అనిల్ రావిపూడి, హీరో రానా దగ్గుబాటి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ట్రైలర్‌లో చూపించిన కథాంశం ఆకట్టుకుంది.. సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేశాయి. రాఘవేంద్రరావు మాట్లాడుతూ, సుమ మొహం ఆనందంతో ఇపుడే వెలిగిపోతోందని అన్నారు.బబుల్‌గమ్ లో సూపర్‌హిట్ కళ కన్పిస్తోందన్నారు. బబుల్‌గమ్ మాదిరిగానే ఈసినిమా మెల్లగా స్టార్ట్ అయి సూపర్‌హిట్ టాక్‌తో ఎండ్ అవుతుందన్నారు.. రోషన్,మానస కెమిస్ట్రీ చాలా బాగుందన్నారు.. సినిమా కచ్చితంగా చాలా బాగా ఆడుతుందన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని తెలిపారు. కచ్చితంగా ఘన విజయం సాధిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అనిల్ రావిపూడి, రాగా దగ్గుబాటి, రోషన్, చిత్ర దర్శకుడు రవికాంత్ పేరేపు, మానస చౌదరి, వివేక్ కూచిభొట్ల, శ్రీచరణ్ పాకాల మాట్లాడారు.

# నానిచే 'శబ్దం' ఫస్ట్‌లుక్ రిలీజ్

వైశాలి ఊవీతో సూపర్‌హిట్‌ను అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్‌లు రెండోసారి మరో ఇంట్రెస్టింగ్ సూపర్ నాచురల్ క్రైమ్ థ్రిల్లర్ శబ్దం కోసం చేతులు కలిపారు.. 7జి ఫిల్మ్స్ శివ, అల్ఫా ఫ్రేమ్స్ కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎస్.భాను ప్రియ శివ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఆది పినిశెట్టికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఈసినిమా ఫస్ట్‌లుక్‌ను విడుదలచేశారు. నాచురల్ స్టార్ నాని చేతులమీదుగా పోస్టర్‌ను లాంచ్ చేశారు. హీరో కొన్ని విచిత్రమైన శబ్దాలను రికార్డు చేస్తూ కన్పిస్తుండగా, అనేక పక్షులు ఆకాశంలో ఎగురుతాయి.. స్పోర్ట్స్ కళ్లజోడు ధరించి ఆది స్పాట్‌లో కెమెరా , ఫ్లాష్‌లైట్‌లను గమనించటం ఫస్ట్‌లుక్‌లో ఆకస్తికరంగా ఉంది.. ఈ టెర్రిఫిక్ ఫస్ట్‌లుక్ పోస్టర్ సినిమాపై ఆసక్తిపెంచుతోంది. వైశాలి చిత్రంలో చాలా రైన్ బేస్డ్ సన్ని వేశాలు ఉండగా, శబ్దం మూవీలో చాలా సన్నివేశాలు పర్వతాలు, పర్యాటక ప్రదేశాల్లో చిత్రీకరించారు.. అలాగే ఈసినిమాలో సౌండకు సంబంధించి ప్రత్యేక సన్నివేశాలు ఉంటాయని మేకర్స్ తెలిపారు. సిమ్రాన్, లైలా, లక్ష్మీమీనన్,రెడిన్‌కింగ్స్లీ, ఎంఎస్ భాస్కర్, రాజీవ్ మీనన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.



# న్యూఇయర్ రోజున 'సర్కారు నౌకరి'

ప్రముఖ సింగర్ సునీత కుమారుడు ఆకాష్ హీరోగా పరిచయం అవుతున్న చిత్రం సర్కారు నౌకరి... ఈచిత్రంలో భావన హీరోయిన్‌గా నటిస్తోంది.. ఆర్కే టెలీ షో బ్యానర్‌పై దర్శ కేంద్రుడు కె.రాఘ వేంద్రరావు నిర్మిస్తున్నారు.. గంగన మోని శేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు.. తాజాగా ఈచిత్రం రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఈచిత్రం న్యూఇయర్ రోజున వచ్చేఏడాది జనవరి 1వ తేదీన థియేటర్లలో ఘనంగా విడుదల కానుందని మేకర్స్ తెలిపారు. సోషల్ డ్రామా కథతో ఆద్యంతం ఆకట్టు కునేలా ఈచిత్రాన్ని రూపొందించినట్టు తెలిపారు. ఈసినిమా రాఘవేంద్రరావు శైలికి భిన్నంగా ఉంటూనే ఇప్పటి జనరేషన్ అభిరుచులకు తగ్గట్టు ఉంటుందని తెలిపారు. ఇప్పటికే రిలీజ్ చేసిన సాంగ్స్‌తోపాటు టీజర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. సినిమా ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందని యూనిట్ పేర్కొంది.



# 'సలార్'లో పాత్రల మధ్య భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి: ప్రభాస్

ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ప్రెస్టీజియస్ సినిమాను రూపొందిస్తూ తనదైనస్టైల్‌లో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న భారీ నిర్మాణ సంస్థ హోంబలే ఫిలిమ్స్... ఈసంస్థనుంచి భారీ బడ్జెట్ చిత్రంగా రూపొందిన సలార్ సీజ్‌ఫైర్.. డిసెంబర్22న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది.. పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్‌నీల్ రూపొందించారు. దీంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. రీసెంట్‌గా ప్రభాస్ తన లేటెస్ట్ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ సలార్ సీజ్‌ఫైర్ గురించి మాట్లాడారు.. సలార్ చిత్రంలో పాత్ర మధ్య చక్కటి ఎమోషన్స్ ఉంటాయని తెలిపారు. ప్రేక్షకులు ఇప్పటి వరకుచూడని పాత్రలో నన్ను చూస్తారన్నారు. నేను, ప్రశాంత్



నీల్‌కలిసి చేయాలనకున్నపుడు సినిమా ఎలాం ఉంటే అందరినీ ఆకట్టుకుంటుందనే విషయాలపై కలిసి బాగా చర్చించామన్నారు.. నా మైండ్‌లో ఉన్న ఆలోచనలను ఆయన ముందు పెట్టానని తెలిపారు.. ఇద్దరం కలిసి వర్క్ షాప్స్ చేశామని, సరదాగా సాగేసినిమాగా పూర్తిచేశామని తెలిపారు. నేను సినీ జర్నీ ప్రారంభించి 21 ఏళ్లు అవుతున్నాయని, తనతో ఎపుడు షూటింగ్ చేస్తానా? అని ఆసక్తిగా ఎదురుచూసినట్టు తెలిపారు. షూటింగ్ ప్రారంభమైన నెలరోజుల్లోనే ఇద్దరం మంచి స్నేహితులమయ్యామని తెలిపారు. సలార్‌సినిమాలో నా పాత్ర కోసం తానేమీ ప్రత్యేకంగా కష్టపడలేదని, క్యారెక్టర్ డిమాండ్ మేరకు కండలు పెంచాలని ప్రశాంత్ ముందే చెప్పారని అన్నారు. ఆయన చెప్పినట్టే నేను మారాను అని అన్నారు.ఇది నాకు సాధారణమైన విషయం మాత్రమే అని ప్రభాస్‌చెప్పుకొచ్చారు.సలార్ సీజ్ ఫైర్‌లో రెండు ప్రధాన పాత్రల మధ్య చక్కటి సోదర భావాన్ని ప్రేక్షకులు చూసానతరని, ఇప్పటికే సెన్సార్ కార్యక్రమాలుపూర్తయ్యాయని వెల్లడించారు.. సినిమా వ్యవధి 2 గంటల 55 నిముషలుగా ఖరారైందని వెల్లడించారు. డిసెంబర్22న హోంబలే సంస్థ ఇపుడు ఆడియెన్స్‌ను అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియనన్స ఇచ్చేందుకు రెడీగా ఉందన్నారు. క్రిస్మస్ సీజన్‌లోసలార్ సినిమాను రిలీజ్ చేయటంతో ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయని తెలిపారు. ఈచిత్రంలో పృధ్వీరాజ్ సుకుమారన్, శ్రుతిహాసన్,జగపతిబాబు వంటివారు ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు.

# 'మట్కా' రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్



మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్,పలాస శ్రీదేవి సోడా సెండర్ ఫేమ్ కరుణకుమార్ దర్శకత్వంలో మట్కా చిత్రంతో పాన్‌ఇండియన్ అరంగేట్రం చేస్తున్నారు.. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల, మోహన్ చెరుకూరి భారీ కాన్వాయ్‌పై హైబడ్జెట్, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతోఈచిత్రాని నిర్మిస్తున్నారు.. ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ శుక్రవారం హైదరా బాద్‌లో ప్రారంభమైంది.. ప్రస్తుతం జరుపుకుంటున్న షూటింగ్ కోసం ఓ భారీసెట్‌ను నిర్మించారు.. ఈ కథ 1958, 1982 మధ్య జరిగినందున, యూనిట్ 50,80ల నాటి పరిసరాలను అద్భుతంగా రీ క్రియేట్ చేస్తున్నారు.. యావత్ దేశాన్ని కదలించిన యదార్ధ సంఘటన ఆధారంఆ, మట్కా కథను రూపొందించారు.. 24 ఏళ్ల స్పాన్ కలిగిన కథలో వరుణ్‌తేజ్ నాలుగు విభిన్నమైన గెటప్‌ల్లో కన్పించనున్నారు. వరుణ్‌తేజ్‌కు హయ్యస్ట్ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌గాఉండే ఈసినిమా కోసం ఆయన పూర్తి మేకోవర్ అవుతున్నారు. నోరా ఫతేహి, మీనాక్షిచౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. నవీన్‌చంద్ర,కన్నడ కిశోర్ కీలకపాత్రల్లో కన్పించనున్నారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

# విరాజ్ అశ్విన్‌కు అంత గొప్ప చిత్రమవుతుంది...

యూత్‌ఫుల్ హీరో విరాజ్ అశ్విన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం జోరుగా హుషారుగా... పూజిత పొన్నాడ హారోయిన్.అనుప్రసాద్ దర్శకుడు.. శిఖర అండ్ అక్షర ఆర్ట్స్ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై నిరీష్ తిరువీధుల నిర్మించిన ఈచిత్రం శుక్రవారం విడుదలై సూపర్‌హిట్ టాక్ అందుకుంది. ఈనేపథ్యంలో చిత్ర దర్శకుడు అనుప్రసాద్ మాట్లాడారు.ఆయన మాటల్లోనే..



దర్శకుడిగా పరిచయం కావటం నా ఎనిమిదేళ్ల కల.. ఈ రోజు కోసంఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నాను... తప్పకుండా ఈచిత్రం అందరినీ అలరిస్తుందని నమ్ముతున్నా.. ఈస్ట్ గోదావరి జిల్లాలోని పెద్దాపురం మా ఊరు.. చిన్నప్పటి నుంచి సినిమాలంటే ఇష్టం... అందుకే చదువుకు పూర్తికాగానే తర్వాత జాబ్ వదిలేసి సినిమా రంగంలోకి వచ్చాను... అవకాశం కోసం లైట్‌మెన్‌గా, జూనియర్ ఆర్టిస్టుగా కూడ పనిచేశాను. షార్ట్‌ఫిలింస్‌లో నా ప్రతిభ చూసి దర్శకుడిగా నిరీష్‌గారు నాకు అవకాశం ఇచ్చారు. ఇది కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.. ఎమోషన్ కామెడీతోపాటు మంచి సంగీతంతో కూడిన సినిమా ఇది.. సాధారణ జీవితంలో ఒక మిడిల్‌క్లాస్ అబ్బాయికి జరిగే అన్ని సంఘట నలు ఈచిత్రంలో ఉటాయి.. విలేజ్ నుంచి సిటీకి వచ్చిన సంతోష్ అనేకుర్రాడు ఎలాంటి సంఘటనలు ఎదుర్కొంటాడు.. దాని వల్ల అతని జీవితంలో జరిగే మార్పులేంటి అనేది ఆసక్తికరంగా చూపించటం జరిగింది.. సాయికుమార్ ఇందులో సూర్యనారాయణ అనే చేనేతకార్మికుడి పాత్రలో అలరించారు.. ప్రేమను మనసులో దాచుకుంటారు. చిత్రంలో ఈ పాత్ర కీలకంగా ఉంటుంది.. విరాజ్ తండ్రిపాత్రలో ఆయన నటించారు.. ఇందులో ఓ యూనిక్ పాయింట్ కూడ ఉంది. ప్రతి మిడిల్ క్లాస్ అబ్బాయికి కనెక్ట్ అవుతుంది... ఇప్పటి వరకు ఏ సినిమాలో టచ్‌చేయని ఓ పాయింట్‌ను ఇందులో టచ్ చేశాం.. ప్రేక్షకులకు కావాల్సిన ఎంటర్‌టైన్‌మెంట్ ఎమోషన్ ఈచిత్రంలో ఉంది.. సినిమా చూసిన వారు నవ్వుతూ థియేటర్ నుంచి బయటకొస్తారు. సినిమాలో పాత్రలన్నీ సరదాగా ఉంటాయి. ప్రేక్షకులు హ్యాపీగా ఫీలవుతారు.. అందుకే ఈ టైటిల్ పెట్టాం. విజయ్ దేవరకొండకు అర్జున్‌రెడ్డి మూవీ తర్వాత గీత గోవిందం సినిమా ఎలాంటి ఇమేజ్ తెచ్చిందో. విరాజ్‌కు బేబి తర్వాత జోరుగా హుషారుగా అలాంటి చిత్రమిది.

# ప్రధాని మెచ్చిన బెజ్జిపురం మహిళలు !



**వారంతా ఒకప్పుడు ఇల్లే ప్రపంచంగా బతికిన ఇల్లాళ్లు.. చాలీ చాలని ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకొచ్చి నిరుపేద గృహిణులు.** కానీ, ఇప్పుడు వారంతా స్థానికంగా దొరికే గోగునారతో, కుట్టు నైపుణ్యాలతో తమ తలరాతలే మార్చుకున్న విజయ గీతికలు. ఈ గెలుపే తాజాగా తిరుపతిలో ప్రధాని నరేంద్ర మోదీ చేసిన మన్‌కీబాత్ ప్రసంగంలో ప్రశంసలు అందుకునేలా చేసింది. శ్రీకాకుళం జిల్లా బెజ్జిపురం యూత్‌క్లబ్ గెలుపు ఇది.

'మార్పు కావలంటే మొదటి అడుగు మనమే వేయాలి. అదే అందరినీ అభివృద్ధి బాటలో నడిపిస్తుంది అని నమ్మారా ఊరి యువత. అంతే, అందరూ కలిసి మూడు దశాబ్దాల క్రితం బెజ్జిపురం యూత్ క్లబ్ పేరుతో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. సాగు కష్టాల నుంచి కుటుంబాలను గట్టెక్కించేందుకు గృహిణులకు చేయూత నివ్వాలనుకున్నారు. ఇందుకోసం 1993లో 15మంది మహిళలతో ఓ బృందం ఏర్పాటు చేశారు. వీరు మరో వందమందిని చేర్చుకొని గాయత్రి జ్యూట్ క్రాఫ్ట్ పేరుతో సంఘంగా ఏర్పడ్డారు. వీరందరికీ యూత్ క్లబ్ సభ్యులు.. వివిధ రకాల చేతివృత్తుల తయారీలో శిక్షణ ఇప్పించడమే కాదు..గడపదాటి బయటకు రాలేని వారికోసం ఇంటికే ముడిసరకుని తెచ్చి ఇవ్వడం, తయారైన ఆ వస్తువులను సేకరించి మార్కెటింగ్ చేయడం వంటి బాధ్యతలన్నీ ఈ క్లబ్ ప్రతినిధులే తీసుకుంటారు. మొదట్లో సంప్రదాయ శైలి ఊయలలు, చేతిసంచులు చేసేవారు. క్రమంగా ఆధునిక అవసరాలు తగ్గట్టు ల్యాప్‌టాప్ బ్యాగులు, గృహోపకరణాలు, మ్యాట్‌లు లాంటి 80 రకాల వినూత్న ఉత్పత్తులను రూపొందిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు. ఢిల్లీ, ముంబయి, కోల్‌కతా, హైదరాబాద్, తమిళనాడు, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లో జరిగే జాతీయ స్థాయి ఎగ్జిబిషన్లలో పాల్గొంటూ మన్ననలు పొందుతున్నారు. కొందరు సొంతంగా స్టోర్లను పెట్టి రాణిస్తున్నారు. విదేశాలకూ వీటిని ఎగుమతి చేస్తున్నారు.

**ఆరువేలమందికి శిక్షణ..** కేవలం బెజ్జిపురం మహిళలే కాదు.. ఎక్కడివారైనా ఇక్కడ శిక్షణ తీసుకోవచ్చు. వీరికి నాబార్డు, డిఆర్‌డిఎ, కేంద్ర అభివృద్ధి మంత్రిత్వశాఖలు శిక్షణ, రుణసాయం చేస్తున్నాయి. అలా రాష్ట్రవ్యాప్తంగా 6500 మంది మహిళలు శిక్షణ పొందారు. వీరిలో 150 మందికిపైగా వ్యాపారవేత్తలుగా స్థిరపడ్డారు. శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాల్లో 769 మందికి హస్తకళలు, జ్యూట్ క్రాఫ్ట్, తోలు బొమ్మల తయారీని నేర్పించారు. వేల



మందికి గోగునార ఉత్పత్తుల్లో శిక్షణ ఇచ్చారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా 80 రకాల ప్రొడక్టులను తయారు చేస్తున్నారిక్కడ. సంస్థ రూ.80లక్షలకు పైగా టర్నోవర్‌నీ సాధిస్తోంది. ఈ పురోగతిని గుర్తించే తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ మన్‌కీబాత్‌లో ప్రశంసలు కురిపించారు. ❑

# జుట్టు సౌందర్యానికి మామిడి ఆకులు..



**నోరూరించే మామిడి పళ్లు తినాలంటే వేసవి వచ్చేవరకు ఎదురు చూడక తప్పదు.** అయితే మామిడి ఆకులు కోసుకోవడానికి ఎప్పుడూ ఇబ్బంది ఉండదు. అందుకే వివాహాది శుభ కార్యాలు, పండుగలు, పర్వదినాలలో గుమ్మాలకు మామిడాకు తోరణాలు కట్టుకుంటూనే ఉన్నాం. ఇంతేనా? జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరగడానికి, ఆరోగ్య సంరక్షణకు కూడా మామిడి ఆకులు ఉపయోగపడతాయని పరిశోధకులు చెబుతున్నారు. మామిడి ఆకులలో జుట్టు కుదుళ్లు బలంగా ఉండటానికి అవసరం అయ్యే కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచే ఎ,ఇ,సి విటమిన్లు ఉండటం వల్ల ఇది సాధ్యం అవుతుందని పరిశోధనలు రుజువు చేస్తున్నాయి. మామిడాకులలో పైన చెప్పుకున్న విటమిన్లతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా సమృద్ధిగా ఉండటం వల్ల వీటిని ఉపయోగించిన వారికి జుట్టు బాగా పెరుగుతుంది. అంతేకాదు.. తలపై మామిడి ఆకులను ఉంచి, వాటిని కప్పుతూ ఏదైనా పలుచని క్లాత్‌ను కట్టుకోవడం ద్వారా తలనొప్పి తగ్గుతుంది. తలలో రక్తనాళాలు దెబ్బతినకుండా ఉంటాయి. రక్త ప్రసరణ పెరుగుతుంది.

**ఎలా ఉపయోగించాలి ?..**

- తాజా మామిడి ఆకులు కొన్ని తీసుకుని కాసిని నీళ్లు చేర్చి మిక్సీలో వేసుకుని లేదా రుబ్బుకుని పేస్ట్‌లా చేసుకోవాలి. దానికి పెరుగు లేదా ఆలివ్ నూనెను. చేర్చాలి. ఈ పేస్ట్‌ను చివళ్ల నుంచి కుదుళ్ల వరకు పటి ంచాలి. ఆరేదాకా ఉంచి, ఆ తరవాత మైల్డ్ షాంపూతో స్నానం చేయాలి.
- మామిడి ఆకులను ఎండలో ఎండబెట్టి మెత్తగా పౌడర్‌లా చేసుకోవాలి. తరువాత పేస్ట్‌లా చేసుకుని బ్లాక్ టీని కలిపి మిశ్రమంలా తయారు చేసుకోవాలి. ఇలా తయారైన మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించాలి. ఇలా చేస్తే జుట్టుకు మంచి పోషణ అందటంతోపాటు నల్లగా మారుతుంది.
- మదుమేహంతో బాధపడేవారు కొన్ని మామిడి ఆకులను శుభ్రంగా కడిగి నీళ్లలో ఉడకబెట్టి కషాయంలా కాచుకోవాలి. గోరువెచ్చగా అయ్యాక వడపోసి తాగాలి. ఇలా క్రమం తప్పకుండా కొన్ని రోజులపాటు చేయడం వల్ల మధుమేహం అదుపులోకి వస్తుంది. ❑

# ఫ్యాషన్ ట్రెండ్ డిసెంబరం రంగు



లేత ఊదా రంగులో విరబూసే డిసెంబరు పూలను ఎప్పుడైనా చూశారా? ప్రశాంతతకు చిహ్నంగా కనిపించే వీటి ఛాయే ఇప్పుడు ఫ్యాషన్ ట్రెండ్. పాశ్చాత్య దేశాల్లో పూసే లైలాక్ పూల వర్ణాన్ని పోలి ఉండటంతో దీన్ని ఆ పేరుతోనూ పిలుస్తుంటారు. పట్టుచీర, లాంగ్ గౌన్, లెహెంగా, హ్యాండ్‌బ్యాగ్.. ఏదైనా సరే, ఈ కలర్‌లో ఎంచుకోవడమే ఇప్పటి శైలి. కట్టుకున్నవారి అందాన్నీ రెట్టింపు చేసే ఈ కలర్‌ని సినిమా తారల నుంచి కాలేజీ యువత వరకూ అంతా ఫాలో అయిపోతున్నారు. చూస్తే మీరూ మనసు పడటం ఖాయం.







## చెలి చిట్కా

**బల్లపై పడిన క్యాండిల్ మైనం తొలగాలా?**

అయితే ఇలా చేసి చూడండి. అది పడిన చోట పేపర్ వేసి దానిపై ఐరన్ బాక్స్‌తో వేడయ్యాక కొద్దిగా రుద్దండి. మైనమంతా కరిగి కాగితానికి

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో మానసిక సమస్యలు-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

పిల్లల సహజ వికాసానికి అడ్డంకి కాకుండా ఇతరులశైలి ఉండాలి. ఐడెంటిటీ క్రైసిస్‌ని రూపొందించాలి.

**హోమియో చికిత్స : ఆర్స్ ఆర్బ్ 30 :** ఒంటరితనం భరించలేరు. మనిషి తోడుండాలి. ఏదో అయిపోతుందని భయం, ఆందోళన, మానసికంగా, శారీరకంగా అస్థిమితంగా ఉంటారు. ఒక చోట కుదురుగా కూర్చోలేరు. బట్టలు కొద్దిగా నలిగినా, మురికిగా ఉన్న వేసుకోరు. స్వార్థపూరితమైన భద్రతా రాహిత్యంతో బాధపడేవారికిది మంచి మందు.

**కేమోమిల్లా 30:** బాధకు ఓర్చుకోలేరు. ఓదార్చటానికి ఆటవస్తువులు అందిస్తే నేలకేసి కొడతారు. ప్రతి దానికి తీవ్రంగా స్పందిస్తారు. పెంకితనం ఎక్కువ. మోటుగా ప్రవర్తిస్తారు. కోపంతో తిట్లు తిడతారు. ఓర్పుఉండని పిల్లలకి కేమోమిల్లా మంచి మందు.

**ట్యూబిర్క్యులినమ్ :** అలిగితే వస్తువుల్ని నేలకేసి కొడతారు. నేలమీదపడి దొర్లుతారు. రాళ్లతో తలుపుల్ని, కిటికీల్ని కొడతారు. సన్నగా ఉండి ఒళ్ళు చేయక తరుచు జలుబుతో బాధపడే పిల్లలు, ప్రయాణాలు, బజార్ల వెంట తిరగటం వీరికి మహా సరదా. వంశంలో టి.బి. వ్యాధి ఉంటుంది. చేసే పనిని సగంలో వదిలేసి కొత్తపని చేసే పిల్లలకిది మంచి మందు.

**లేకసిస్ :** వీరికి అసూయ ఎక్కువ. గారాబంగా పెరిగిన వీరు రెండో బిడ్డరాగానే ఆ బిడ్డని కొట్టడం, గిచ్చడం ఇంట్లోవన్నీ నాకే కావాలనుకుని ఆలగడం చేసే పిల్లలకిది మంచి మందు.

**ఫాస్ఫరస్:** సున్నిత స్వభావం గల మీరు వీపు మీద చేయిపెట్టి నిమురుతుంటే ధైర్యంగా ఉంటారు. చీకటన్నా, ఉరుములన్నా తత్తర, ఏవో ఆకారాలు, నీడలు కన్పిస్తున్నాయంటారు. జాలి స్వభావం, ఇతరుల సానుభూతిని కోరుకుంటారు. భయాందోళనలతో ఒంటరిగా ఉండ లేరు. తనకేమన్నా అవుతుందని పిల్లలు భయపడుతుంటారు. జ్వరం వచ్చినా, చిన్న సమస్య వచ్చినా భయపడే పిల్లలకిది మంచి మందు.

**లైకోపోడియం:** పరీక్షలంటే టెన్షన్ భయం. పరీక్షల్లో మార్కులు బాగానే వచ్చిన లెక్కల్లో మాత్రం వెనుకబడి ఉంటారు. స్కూలు టైం అయిందని ఎంతో హడావిడి చేస్తారు.

**ఇగ్నేషియా :** ఎప్పుడు ఏ మూడ్‌లో ఉంటారో తెలియదు. ఎదురుచెపితే సహించలేరు. విమర్శ తట్టుకోలేరు. వెక్కి వెక్కి ఏడుస్తారు. టీచర్‌కాని, ఎవరైనా తిడితే నిద్రలో నిట్టూర్పులతో గాలి పీలుస్తుంటారు. టీచర్ కోపగిస్తే ఫిట్స్ వచ్చే పిల్లలకిది మంచి మందు.

**ఆరంమెంట్ :** ఆత్మవిశ్వాసం లేకపోవడం వల్ల ఏమి చేయలేమని అనుకుంటారు. మందలిస్తే మడిపడతారు. టీచర్లని, ఎవ్వరిని లెక్క చేయరు.

మానసికంగా కుంగిపోతారు. విచిత్ర స్వభావం పెద్దయిన తర్వాత ఆత్మహత్యకి పాల్పడేది ఈ కోవకు చెందిన పిల్లలే వీరు తల్లిదండ్రులకి సమస్యగా తయారవుతారు.

**సైలీషియా :** ఏ పని పూర్తిగా చేయలేమని భయంతో ముందుకు పోలేరు. కోపం ఎక్కువ. పిరికివారు. పెంకిఘటాలు, ఎవ్వరితో వాదానికి దిగరు. కాని ఇతరులు తమను గురించి పట్టించుకోవడం ఇష్టముండదు. నిరాశ, దిగులుతో చిన్నదానికి ఏడుస్తుంటారు.

**నక్స్ వామికా:** ఏమన్నా తప్పే, కోపం వస్తే నోటికి వచ్చినట్లు మాట్లాడుతారు. కసురుకుంటారు. పిచ్చిపట్టినట్లు ఆందోళన, ఆవేశపడే పిల్లలకిది మంచి మందు. ఇవేగాక ఆర్జెంటమ్, నైట్రికం, బెల్, పల్సటిల్లా, కాల్కేరియా, మెర్క్‌సాల్ మందుల్ని కూడా లక్షణాల్ని బట్టి వాడుకోవచ్చు. ❑

# ముగ్గులకు ఆహ్వానం



ముగ్గుల సీజన్ వచ్చేసింది. న్యూఇయర్, సంక్రాంతి పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడు తున్నారు. ఈ సందర్భంగా వార్త 'చెలి' కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది... **సూచనలు**

- ☛ మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- ☛ పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ☛ ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ☛ ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- ☛ మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ☛ ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- ☛ కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- ☛ గత సంవత్సరం పంపిన ముగ్గులను [illegible]

**మా చిరునామా:**

**ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్,
హైదరాబాద్-500080.
మెయిల్ : cheli@vaartha.com**


# కల్పవృక్ష సందేశం



వరాహపురాణంలోని **'అశ్వత్థమేకం, పిచుమంధమేకం, న్యగ్రోధమేకం, దశపుష్ప జాతీం ఈద్వేద్వే తథా దాడిమమాతులింగే పంచామ్రవాపీ నరగకం న యాతీ'** అనే శ్లోకానికి రావి, నిమ్మ, మర్రి ఒక్క చెట్టు చొప్పున, రెండు దానిమ్మ రెండు మాధీఫలం, ఐదు మామిడిచెట్లు, పది పూలమొక్కలు నాటితే నరకానికి వెళ్లరని భావం. **మా కాకమీబరముద్ వృహో వనస్పతి మశస్తీర్వి హి నీనశః మోత సూరో ఆహా ఏదాచన గ్రీవ అదధతే వేః** అనే రుగ్వేదసూక్తానికి-పక్షులను చంపే డేగలా ప్రర్తించవద్దు. వృక్షాలను నరకొద్దు. అవి సర్వజీవులకూ రక్షణ-అని అర్థం. చెట్లుకూ సంతోషం, దుఃఖం ఉంటాయి అని మనుస్మృతి వివరించింది. క్షీరసాగర మథనంలో కల్పవృక్షం ఆవిర్భవించింది. చెట్లును పూజించాలనే సందేశం అందులో ఉంది. కొన్ని ఆహారం అందిస్తే, ఇంకొన్ని ఔషధప్రాయాలు. మరికొన్ని దేవతాసమానం. ధాత్రీ నారాయణమూర్తిగా ఉసిరి చెట్టును పూజిస్తాం. తులసిచెట్టును లక్ష్మీదేవిగా ఆరాధిస్తాం. మేడిచెట్టునే పూజిస్తే మానసిక వేదనలు తొలగుతాయి. అశ్వత్థ నారాయణుడిగా పిలుచుకునే రావిచెట్టు త్రిమూర్తులకు ప్రీతికరమైంది. ఎండకు ఎండి, వానకు తడిచే చెట్లు మనల్ని ఎండావానల నుంచి కాపాడతాయి. దుఃఖాన్ని వదిలి, ఆశాభావాన్ని రేకెత్తించటం కోసం వృక్షాలను పెంచి పోషిద్దాం. ❑

ఆధ్యాత్మికం

# ముడతలను తొలగించేద్దాం..



వాతావరణ కాలుష్యం, సరైన జీవన శైలిని అనుసరించక పోవడం.. కారణమేదైతేనేం? 30ల్లోకి రాగానే చాలామందిలో ముడతలు కనిపిస్తున్నాయి. అందానికి చోటు చేసే వీటిని తగ్గించడమెలా అని ఆలోచిస్తున్నారా? అయితే వీటిని పాటించేయండి.

- రోజూ రాత్రి నిద్రపోయే ముందు ముఖానికి కొబ్బరి నూనెను రాయండి. ఇందులోని మాయిశ్చరైజింగ్ గుణాలు తేమను అందివ్వడమే కాదు.. క్రమేణా ముడతల్ని తగ్గించడంలోనూ సాయపడతాయి. స్పూను తేనెలో కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి మాస్క్ వేయండి. పావుగంట అయ్యాక గోరువెచ్చని నీటితో శుభ్రం చేసినా ఫలితం ఉంటుంది. తేనె చర్మానికి తేమను అందిస్తే.. నిమ్మరసంలోని విటమిన్ సి చర్మానికి సాగే గుణాన్ని అందిస్తుంది.
- వృద్ధాప్య ఛాయలు చాలామందిలో ప్రారంభమయ్యేది కళ్ల వద్దే. కనుల పక్కన గీతల్లా కనిపిస్తూ అందాన్ని తగ్గించేస్తాయి. రోజూ రాత్రి నిద్రపోయే ముందు దోసకాయ ముక్కలను చక్కాల్లా కోసి, కళ్లమీద ఉంచుకోండి. ఇది కళ్ల అలసటనే కాదు పక్కన వచ్చే గీతలనూ తొలగిస్తుంది.
- గుడ్డులోని తెల్లసొనను బాగా గిలకొట్టి, ముఖానికి మాస్క్‌లాగా వేయాలి. పూర్తిగా ఆరాక గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకుంటే సరి. ఇది చర్మాన్ని బిగుతుగా చేస్తుంది.
- గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మంపై వృద్ధాప్యఛాయలకు కారణమయ్యే ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి. గ్రీన్ టీని చల్లారనిచ్చి ముఖానికి రాయాలి. 10 నిమిషాలయ్యాక గోరువెచ్చని నీటితో కడిగినా చాలు. మెటిమల సమస్య ఉండదు, మోము కాంతిమంతంగా మెరుస్తుంది కూడా. ❑

# పసికూనల చేతిలో పాక్, భారత్ ఓటమి



**న్యూఢిల్లీ:** అండర్19 ఆసియా కప్‌లో ఒకేరోజు రెండు రికార్డులు నమోదయ్యాయి. పసికూనలైన బంగ్లాదేశ్, యుఎఇల చేతుల్లో మాజీ ఛాంపియన్లు భారత్, పాకిస్థాన్‌లు ఓటమి పాలయ్యాయి. సెమీఫైనల్‌మ్యాచ్‌ల్లో తొలుత యుఎఇ పాకిస్థాన్‌ను మట్టికరిపించగా తర్వాత మ్యాచ్‌లో బంగ్లాదేశ్ టీమిండియాకు షాకిచ్చింది. ఫలితంగా యుఎఇ బంగ్లాదేశ్ జట్లు ఫైనల్‌కు చేరాయి. దుబాయి వేదికగా డిసెంబరు 17న ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. మ్యాచ్‌లపరంగాచూస్తే పాకిస్థాన్‌తోజరిగిన తొలిసెమీఫైనల్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన యుఎఇ 47.5 ఓవర్లలో 193 పరుగులుచేసి ఆలౌట్ అయింది. పాక్ పేసర్ ఉబెయిద్‌షా 43/4 వికెట్లు తీసాడు. యుఎఇ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ ఆయాన్‌ఖాన్ 55తోరాణించాడు. ఓపెనర్ ఆర్యాన్ష్‌శర్మ46, డిసౌజా 37 పరుగులుచేసారు. తర్వాత బరిలోకి దిగిన పాక్ యుఎఇ బౌలర్లు మూకుమ్మడిగా అటాకింగ్‌చేయడంతో 49.3 ఓవర్లలోనే 182 పరుగులకు ఆలౌట్ అయింది. పాక్ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ సాద్‌బేగ్ 50, ఆజాద్ అవైస్ 41పరుగులతో రాణించారు. యుఎఇ బౌలర్లలో అయ్యాన్ అహ్మద్,హార్ధిక్‌చెరో రెండు వికెట్లు తీస్తే రెహ్మాన్‌ధృవ్, బదామి తలో వికెట్ తీసారు. ఇక బంగ్లాతోజరిగిన రెండో సెమీఫైనల్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన యువభారత్ 42.4 ఓవర్లలో 188 పరుగులుచేసింది. భారత్ ఇన్నింగ్స్‌లో ముషఫీర్‌ఖాన్ 50, మురుగన్ అభిషేక్ 62 పరుగులుచేసారు. బంగ్లా బౌలర్ మరూప్ నాలుగు వికెట్లుతీసాడు. అనంతరం లక్ష్యఛేదనలో బంగ్లాదేశ్ 42.5 ఓవర్లలో ఆరువికెట్ల నష్టంతో విజయ తీరాలకు చేరింది.




# ముంబయి ఇండియన్స్ కెప్టెన్‌గా హార్ధిక్ పాండ్యా

**ముంబయి:** గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్ధిక్ పాండ్యను ఆల్‌క్యాష్‌ట్రేడింగ్‌లో దక్కించుకున్న ముంబయి ఇండియన్స్ జట్టు మరోసంచలన నిర్ణయం తీసుకుంది. జట్టు కెప్టెన్‌ను కూడా మార్చింది. హార్ధిక్ పాండ్యాకు కెప్టెన్ బాధ్యతలను అప్పగించింది. దీనితో పదేళ్లుగా ఉన్న రోహిత్‌శర్మ ఇప్పటినుంచి కేవలం ప్లేయర్‌గా మాత్రమే కనిపిస్తాడు. ఐపిఎల్‌లో అత్యంత విజయవంతమైన జట్టుగా భారీ ఫ్యాన్‌ఫాలోయింగ్ ఉన్న జట్టుగా ముంబయి ఇండియన్స్‌కు పేరుంది. 2013లో ముంబయి ఇండియన్స్ జట్టుకు రోహిత్ కెప్టెన్‌గా వచ్చాడు. పదేళ్లుగా ముంబయి జట్టుకు అనేక విజయాలు తెచ్చాడు. రికార్డు స్థాయిలో ఐదుసార్లు ఐపిఎల్‌విజేతగా ముంబయి జట్టును నిలిపాడు. కెప్టెన్‌గా జట్టుపైనా, ఫ్యాన్స్‌పైనా తన ముద్రవేసాడు. ఈ క్రమంలో రోహిత్ కెప్టెన్‌గా లేని ముంబయి ఇండియన్స్‌జట్టును ఊహించడం ఫ్యాన్స్‌కు కొంత కష్టమే. పాండ్యా 2022 సీజన్‌ముందు జరిగిన వేలంలో గుజరాత్ టైటాన్స్ జట్టుకు మారిపోయాడు. తొలిసీజన్‌లో ఆజట్టును విజేతగా నిలిపి తన నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి చూపించాడు. 2023 సీజన్‌లోకూడా గుజరాత్ టైటాన్స్ జట్టుఫైనల్‌చేరింది. ఫైనల్‌లో చెన్నై జట్టుచేతిలో ఓటమి చవిచూసింది. 2024 వేలానికిముందు పాండ్యా మళ్లీ తన సొంతగూటికి చేరిపోయాడు. ఆల్‌క్యాష్‌ట్రేడ్‌లో భాగంగా ముంబయి ఇండియన్స్‌ను హార్ధిక్ సాధించింది. అందరి అంచనాలు తల్లకిందులుచేస్తూరోహిత్‌ను తప్పించి పాండ్యాకు పగ్గాలిచ్చింది.

# పేసర్ చేతన్ సకారియాకు బిసిసిఐ ఝలక్



**ముంబయి:** టీమిండియా యువ బౌలర్ ఢిల్లీ కేపిటల్స్ మాజీ పేసర్ చేతన్ సకారియాకు బిసిసిఐ ఊహించని షాక్ ఇచ్చింది. ఐపిఎల్ 2024 వేలానికి ముందు ఈసౌరాష్ట్ర బౌలర్‌ను అనుమానిత బౌలింగ్ యాక్షన్ కలిగిన బౌలర్ల జాబితాలోచేరినచంది. బిసిసిఐ సకారియాను పూర్తిగా నిషేధించకపోయినా ఆతని బౌలింగ్ యాక్షన్‌పై అనుమానాలున్నాయి. బిసిసిఐ చర్యతో 25 ఏళ్ల చేతన్ సకారియా భవిష్యత్తు ఇపుడు ప్రశ్నార్థకం అవుతోంది. సకారియాతో పాటు మరో ఆరుగురు బౌలర్లపేర్లను కూడా ఈజాబితాలోప్రకటించింది. కాగా ఐపిఎల్‌కు సంబంధించి ఆటగాళ్ల రిలీజ్‌ప్రక్రియలోభాగంగా ఢిల్లీకేపిటల్స్ ఇటీవలే సకారియాను రిలీజ్‌చేసింది. ఆతడు తిరిగి 2024 ఐపిఎల్ వేలంలో తనపేరును నమోదుచేసుకున్నాడు. ఈ వేలంలో సకారియా 50 లక్షల బేస్‌ప్రైస్ విభాగంలో 27 నంబరుతో రిజిస్టరు అయ్యాడు. సకారియా ఇప్పటివరకూ ఐపిఎల్‌లో 19 మానయచ్‌లు ఆడాడు.చ రెండు టి20లో, ఒక వన్డేలో టీమిండియాకు ప్రాతినిధ్యం వహిం చాడు. ఇకఇతర బౌలర్లపరంగాచూస్తే ముంబయి నుంచి తనుష్ కోటియన్, కేరళనుంచి రోహన్ కున్నుమనమల్, గుజరాత్‌నుంచి చిరాగ్ గాంధీ, కేరళనుంచి సల్మాన్ నిజార్, విదర్బ నుంచి సౌరభ్ దూబే, హిమాచల్‌నుంచి అర్పిత్ గులేరియా, కర్ణాటక నుంచి మనీశ్‌పాండే, కర్ణాటకనుంచే కెఎల్ శ్రీజిత్‌లు ఈ అనుమానిత బౌలర్ల జాబితాలో ఉన్నారు.




# న్యూయార్క్ స్టేడియంలో భారత్ పాక్ టి20 మ్యాచ్

**న్యూఢిల్లీ:** క్రికెట్‌ప్రపంచంలో భారత్ పాక్ జట్లమధ్య మ్యాచ్ అంటే ఆ క్రేజేవేరు. టోర్నీ ఏదైనా వేదిక ఏదైనా ఈ రెండుజట్లు పోటీపడుతున్నాయంటే మాత్రం స్టేడియం నిండిపోతుంది. తాజాగా వన్డే ప్రపంచకప్ 2023లోకూడా ఇదే కనిపించింది. మోతేరా స్టేడియం వేదికగా జరిగిన ఈ టోర్నీలో సుమారు లక్షా 30 వేలమందికిపైగా ఫ్యాన్స్ వీక్షించారు. వచ్చే ఏడాది జూన్ మొదటివారంలో వెస్టిండీస్,అమెరికా వేదికలుగా టి20 ప్రపంచకప్ 2024 ప్రారంభం అవుతుంది. టోర్నీలోభాగంగా లీగ్‌స్టేజ్‌లో భారత్ పాకిస్థాన్ జట్లు తలపడతాయి. దాయాదులమధ్య జరిగే పోరును అమెరికా వేదికనే నిర్వహించాలని అంతర్జాతీయ క్రికెట్‌కౌన్సిల్ ప్లాన్ చేస్తోంది. తమదేశంలోని 3 స్టేడియాల్లో టోర్నమెంట్ నిర్వహిస్తామని అమెరికా తెలిపింది. ఫ్లోరిడాలోని బ్రొవార్డ్‌పార్క్, టెక్సాస్‌లోని గ్రాండ ప్రైరీ స్టేడియం, న్యూయార్క్‌లో మాత్రం తాత్కాలికంగా స్టేడియంలు ఏర్పాటుచేస్తున్నారు. ఈ స్టేడియంలోనే భారత్ పాక్ మ్యాచ్ నిర్వహించాలని నిర్ణయించారు.

భారత్ జట్టుకుఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్‌వల్ల మ్యాచ్‌లు షెడ్యూలు చేస్తుందనితెలుస్తోంది. భారత్ అమెరికాలమధ్య పదిన్నరగంటల వ్యత్యాసం ఉంటుంది. భారత్‌లోని ప్రేక్షకులు వీక్షించేలా మ్యాచ్‌లు ప్రసారంచేయాలని నిర్ణయించారు. వచ్చే ఏడాది జూన్ నాలుగునుంచి 30వరకూ టి20 ప్రపంచకప్ జరుగుతుంది. 20 జట్లు పోటీ పడుతుంటే వీటిని నాలుగు గ్రూపులుచేసారు.

# టి20 తరహాలోనే టి10 లీగ్ నిర్వహణకు బిసిసిఐ యోచన!

**న్యూఢిల్లీ:** 16 సీజన్లపాటు ఐపిఎల్‌ను విజయవంతంగా నిర్వహించిన భారత క్రికెట్ నియంత్రణమండలి బిసిసిఐ మరో కొత్త లీగ్ నిర్వహించేందుకు యోచిస్తోంది. ఈ లీగ్‌ను కూడా ఐపిఎల్ తరహాలోనే భారీప్రణాళికలతో రూపొందిస్తోంది. అయితే ఈ లీగ్‌ను టి20 ఫార్మాట్‌లో కాకుండా టి10 ఫార్మాట్‌లో నిర్వహించాలని నిర్ణయించింది. ఈ లీగ్ నిర్వహణకు సెప్టెంబరు అక్టోబరు మాసాలను పరిశీలిస్తున్నారు. భారత్‌తోపాటు విదేశాల్లోనూ ఈ రెండునెలల్లో పెద్ద టోర్నీలేవీ లేకపోవడంతో సెప్టెంబరు అక్టోబరు మాసాలయితే కొత్త లీగ్ నిర్వహణకు అనువుగా ఉంటాయని బిసిసిఐ పెద్దలు చర్చించారు. ఆరంభదశలోనే ఉన్నా స్పాన్సర్‌చేసేందుకు బడా కంపెనీలు ఎగబడుతున్నాయి. కొత్త లీగ్‌ప్రతిపాదనను బిసిసిఐ కార్యదర్శి జైషా లేవనెత్తగా బిసిసిఐ పెద్దలందరూ సానుకూలంగానే స్పందించారు. బిసిసిఐ ఆధ్వర్యంలో ఐపిఎల్ 2008లో ప్రారంభించారు. అప్పటినుంచి క్యాష్‌రిచ్ లీగ్ నిరంతరాయంగడా 16 సీజన్లు కొనసాగింది. తదుపరి సీజన్ సన్నాహకాలు కూడా ప్రారంభం అయ్యాయి. ఈసీజన్‌కు సంబంధించిన వేలం ఈనెల 19న దుబాయిలోజరుగుతుంది.

# రూ.లక్ష కోట్లకు పెరిగిన పిఎన్‌బి టర్నోవర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** పంజాబ్ నేషనల్ బ్యాంకు రికార్డు సృష్టించింది. ఈ అత్యుత్తమ పనితీరు శుక్రవారం ట్రేడింగ్‌లో రూ.లక్ష కోట్ల మైలురాయిని దాటి బ్యాంకు మార్కెట్ కేపిటలైజేషన్‌ను పెంచింది. ఈ ముఖ్యమైన ఘనతను సాధించిన మూడవ ప్రభుత్వ రంగ బ్యాంక్‌గా నిలిచింది. పిఎన్‌బి షేరు 2.33శాతం పెరిగి నాలుగున్నరేళ్ల గరిష్ట స్థాయి రూ.92కి చేరుకుంది. ఈ సంవత్సరం పిఎన్జీ స్టాక్ ఒక్కొక్కటి రూ.56.80 నుంచి ప్రస్తుత ట్రేడింగ్ రూ.90.50కి పెరిగింది. ఇది 59.33శాతం ఆకట్టుకునే లాభాన్ని సాధించింది. సెప్టెంబర్ త్రైమాసికంలో బ్యాంకు నికర వడ్డీ ఆదాయంలో 20శాతం, 4.4 శాతం క్యూఒక్యూ పెరుగుదల రూ.9,923 కోట్లుగా నివేదించింది. అయితే ఇది నికర వడ్డీ మార్జిన్‌ని 3.11శాతం నుంచి 3.24శాతం వద్ద పోస్ట్ చేసింది. 2023-24లో 3.21శాతం. సెప్టెంబరు 30, 2023తో ముగిసిన త్రైమాసికంలో బ్యాంకు ప్రీ-ప్రొవిజన్ ఆపరేటింగ్ లాభం 6,216 కోట్లకు చేరుకుంది. ఇది అంతకుముందు సంవత్సరం ఇదే




త్రైమాసికం 5,567 కోట్ల రూపాయలతో పోలిస్తే 11.67శాతం వృద్ధిని నమోదు చేసింది. కేటాయింపులు సంవత్సరానికి 29.8శాతం తగ్గి రూ.3,444 కోట్లకు పడిపోయాయి. కేటాయింపులలో తగ్గుదల, నిర్వహణ లాభాల వృద్ధిలో మెరుగుదల కారణంగా బ్యాంకు రెండవ త్రైమాసికం 2024లో రూ.1,756 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. ఇది 14 త్రైమాసికాల్లో అత్యధికం, 327శాతం వైవైవై మెరుగుదల. గత యేడాది ఇదే కాలంలో బ్యాంకు రూ.411 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. అదే సమయంలో మరొక పిఎస్‌యు బ్యాంకు బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా జూన్ 19న రూ.లక్ష కోట్ల మార్కెట్ కేపిటలైజేషన్ క్లబ్‌లో చేరింది. దాని షేర్ విలువ ఒక్కొక్కటి 193.15 రూపాయలకి చేరుకుంది.

# జోరు తగ్గని సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, డిసెంబరు 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ అనుకూల పవనాలతో మార్కెట్లు గ్రీన్ స్థిరపడ్డాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 969 పాయింట్లు పెరిగి 71,483 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 273 పాయింట్లు పెరిగి 21,456 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టిసిఎస్, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐఎన్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, ఎన్‌టిపిసి, విప్రో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఏసియన్ పెయింట్స్, ఎల్‌అండ్‌టి, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా రిలయన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టైటాన్ కంపెనీ, హిందుస్థాన్ యూనిలీవర్, సన్‌ఫార్మా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐటిసి, మారుతి సుజుకి, భారతీ ఎయిర్‌టెల్, నెస్లే ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. యుఎస్ బాండ్



రాబడి తగ్గుదల, భారత్ అప్‌గ్రేడ్ చేసిన జిడిపి అంచనా, తగ్గుతున్న చమురు ధరలతో సహా అనుకూలమైన దేశీయ కారకాలతో స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 3,70,644 షేర్లు లేదా పేపర్ ఆధారిత ప్యాకేజింగ్ సొల్యూషన్‌లను అందించే కాన్‌పాక్ ట్రెండ్స్‌లో 6.35శాతం వాటాను దాదాపు రూ.50 కోట్లకు కొనుగోలు చేయడానికి లావాదేవీల పత్రాలను ఒకే చేశాయి. డిసెంబరు 15న జెఎం ఫైనాన్షియల్ షేర్లు 11శాతం పెరిగాయి. భారీ బ్లాక్ డీల్ తర్వాత పవర్‌గ్రిడ్ కార్ప్ షేర్లు 1.3 శాతం లాభపడ్డాయి. రెండు బంచ్‌ల లో సుమారు 7 మిలియన్ షేర్లు చేతులు మారినట్లు తెలుస్తోంది.

# వేల కోట్ల అప్పులు తగ్గింపు బాటలో అదానీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** అదానీ గ్రూప్ ఎక్కువగా రుణాలను కలిగి ఉందని, వాస్తవ విలువ కంటే అధిక లెవరేజ్ పొందిందంటూ గతంలో అనేక వార్తలు వచ్చాయి. దాంతో పాటు హిండెన్‌బర్గ్ రిపోర్ట్‌తో షేర్ విలువ బాగా తగ్గిపోయింది. అయి తే ఆ సమయంలో చాలా రుణాలను కంపెనీ గడువు కంటే ముందే చెల్లించి తన పొటెన్షియల్‌ను నిరూపించుకుంది. వచ్చే యేడాది రూ.15వేల కోట్లు విదేశీ కరెన్సీ బాండ్‌లు మెచ్యూర్ అవుతుండడంతో అదానీ గ్రూప్ నగదు చెల్లింపులు, కొత్త బాండ్ విక్రయాల ద్వారా డెట్ రీఫైనాన్సింగ్ పూర్తి చేయాలని చూస్తోంది. ఇందుకోసం ప్రణాళికలను రూపొందిస్తోంది. 2019లో విక్రయించిన అదానీ గ్రీన్ హోల్డింగ్ కంపెనీ బాండ్లలో రూ.6200 కోట్లు తిరిగి చెల్లించడానికి, వచ్చే యేడాది సెప్టెంబర్‌లో మెచ్యూర్ అయ్యే నగదు, అందుకు సమానమైన లిక్విడిటీ పూల్‌ను రూపొందించడానికి కృషి చేస్తున్నట్లు గ్రూప్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. జులై నాటికి అదానీ పోర్ట్స్‌కి చెందిన రూ.5,400 కోట్ల రుణాలను నగదు రూపంలో చెల్లించడానికి సైతం అదానీ గ్రూప్ సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఇప్పటికే ఈ యేడాది రూ.2700 కోట్లు నగదును చెల్లించింది. మే నెలలో మెచ్యూర్ అయ్యే అదానీ గ్రీన్‌కు చెందిన రూ.4,100 కోట్ల బాండ్ రీఫైనాన్స్ కోసం రూ.3,400 కోట్లు సమీకరించడానికి రుణదాతలతో అదానీ గ్రూప్ చర్చలు ప్రారంభించింది. అయితే 20యేళ్ల కాలానికి దీర్ఘకాలిక నిధులను సమీకరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు గ్రూప్ వర్గాలు తెలిపాయి. మొత్తం అదానీ గ్రూప్ సంస్థలు సుమారు రూ.62 వేల కోట్లు రుణాలను కలిగి ఉన్నాయి. హోల్డింగ్ కంపెనీలతో పోలిస్తే, నగదు ప్రవాహాన్ని సృష్టించే ఆపరేటింగ్ కంపెనీల్లో రీఫైనాన్సింగ్ సులభం అవుతుందని తెలిసింది. దాంతో అదానీ గ్రూప్ రీపేమెంట్ వ్యూహంలో భాగంగా దీన్ని ఎంచుకున్నట్లు విశ్లేషకులు తెలిపారు. నాన్-కన్వర్టబుల్ డిబెంచర్ల విక్రయం ద్వారా రూ.5వేల కోట్లు, నాన్-క్యుములేటివ్ రెడీమబుల్ ప్రిఫరెన్స్ షేర్ల ద్వారా అదనంగా రూ.250 కోట్లు సమీకరించే ప్రణాళికలను కంపెనీ ఇటీవల ప్రకటించింది. కంపెనీ గుజరాత్‌లోని ముంద్ర పోర్ట్‌తో సహా భారతదేశం అంతటా 13 పోర్ట్‌లు, టెర్మినల్‌లను నిర్వహిస్తోంది. అలాగే అదానీ పోర్ట్స్ శ్రీలంకలోని ఒక కంటైనర్ టెర్మినల్ కోసం ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి 4600 కోట్ల రూపాయల రుణాన్ని పొందింది.

# 20.58 బిలియన్ డాలర్లకు వాణిజ్యలోటు

## వాణిజ్యం

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** భారత వాణిజ్య లోటు నవంబరు నెలలో 20.58 బిలియన్ డాలర్లకు తగ్గిందని ప్రభుత్వ గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. దిగుమతులు 4.3శాతం తగ్గి 54.48 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అదే గత ఏడాది ఇదేనెలలో 56.95 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు వాణిజ్యశాఖ వెల్లడించింది. ఎగుమతులపరంగా కూడా 2.8 శాతం తగ్గి 33.90 బిలియన్ డాలర్లకు తగ్గాయి. గత ఏడాది ఇదేనెలలో 34.89బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వాణిజ్య లోటు ఎగుమతులు, దిగుమతుల మధ్య ఉన్న తేడానే లోటుగా పరిగణిస్తారు. ఇక ఏప్రిల్-నవంబరు మధ్యకాలంలో ఎగుమతులు 6.51 శాతం తగ్గి 278.8 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. దిగుమతులుపరంగా ఎనిమిదినెలల కాలానికిగాను 8.67శాతం తగ్గి 445.15 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వాణిజ్యశాఖ కార్యదర్శి సునీల్ భర్త్వాల్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మందగమనం ఉన్నప్పటికీ భారత్ ఎగుమతులు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. వాణిజ్యలోటు మాత్రం 31.46 బిలియన్ డాలర్లకు పెరిగిందన్నారు. గత ఏడాది గణాంకాలను ఈ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యేనాటికి అధిగమిస్తామని, ధరల తగ్గుదల కారణంగా కొంత మేర సానుకూల వృద్ధి కనిపిస్తోందని




ప్రస్తుతం స్థితిగతులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం భౌగోళిక స్థితిగతుల కారణంగా ఎగుమతులు కొంతమేర దెబ్బతిన్నాయి. ద్రవ్యోల్బణం పెరగడం, ఆర్థిక మందగమనం వంటివి అగ్రరాజ్యాల్లో కనిపిస్తున్నాయి. దీనికితోడు రష్యా ఉక్రెయిన్‌యుద్ధం, చైనా తైవాన్, చైనా అమెరికా, ఇజ్రాయిల్ పాలస్తీనా యుద్ధాలు కూడా కొంత ఎగుమతులపై ప్రభావం చూపిస్తున్నాయి. ఫిబ్రవరి నుంచి జులై వరకూ ఎగుమతులు ప్రతికూలంగా ఉన్నాయన్నారు. తదనంతరం వాణిజ్యశాఖ హేతుబద్ధీకరణ తర్వాతఎగుమతులు 3.88 శాతం వరకూ ఆగస్టునెలలో పెరిగాయి. మళ్లీ సెప్టెంబరు నెలలో 2.6శాతం తగ్గినట్లు వాణిజ్య శాఖ వివరించింది. ప్రపంచ వాణిజ్య సంస్థ అంచనాలప్రకారం చూస్తే విశ్వవ్యాప్త వాణిజ్యం 0.8శాతం పెరుగుతుందని అంచనా వేసింది.

# త్వరలో తగ్గనున్న పెట్రోడీజిల్ ధరలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు యేడాది కాలంగా మారకుండా స్థిరంగా కొనసాగుతున్నాయి. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినా, దేశీయంగా మాత్రంపెట్రోల్, డీజిల్ ధరలు తగ్గడం లేదు. దీంతో పెట్రోలియం కంపెనీలు లాభాల్లో కొనసాగుతున్నాయి. కానీ సామాన్యుడి భారం కొనసాగుతోంది. అందుకే తగ్గిన ధరల ప్రయోజనం వినియోగదారులకు అందించేందుకు కేంద్రం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. తగ్గిన ముడి చమురుధరల కారణంగా పెట్రోల్‌పైలీటరుకు రూ.17, డీజిల్‌పై రూ.3-4 లాభాన్ని పొందుతున్నాయి. నివేదిక ప్రకారం చమురు మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఒఎంసిలతో ముడి, రిటైల్ ధరల పరిస్థితులపై చర్చించింది. చమురు మార్కెటింగ్ కంపెనీలు ఇప్పుడు లాభాలను ఆర్జిస్తున్నందున, ప్రజలకు కొంత ఉపశమనం కలిగించడానికి ప్రభుత్వం ఈ విషయంపై చర్చలు ప్రారంభించిందని నివేదిక పేర్కొంది. ప్రస్తుత ముడి చమురు ధరల పరిస్థితిపై ఆర్థిక మంత్రిత్వ శాఖ, చమురు మంత్రిత్వ శాఖ చర్చిస్తున్నాయి. గత మూడు త్రైమాసికాల్లో బలమైన లాభాల కారణంగా ఒఎంసిల మొత్తం నష్టాలు తగ్గాయి. ఐఒసి, బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్ అనే మూడు ఒఎంసిల ఉమ్మడి లాభం గత త్రైమాసికంలో రూ.28వేల కోట్లుగా ఉందని నివేదికపేర్కొంది. ఒఎంసిల అండర్ రికవరీ ముగిసిందున వినియోగదారులు కూడా ప్రయోజనాలను పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. ఒకవేళ పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గి నట్లయితే దేశంలో ద్రవ్యోల్బణం తగ్గే అవకాశం ఉంది.

# శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ కస్టమర్లకు కేంద్రం హెచ్చరిక..

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** భారత ప్రభుత్వం స్మార్ట్‌ఫోన్లకు సంబంధించి భద్రతా హెచ్చరికలను జారీ చేసింది. ప్రత్యేకంగా శాంసంగ్ గెలాక్సీ ఫోన్లపై వినియోగదారులను అలర్ట్ చేసింది. శాంసంగ్ గెలాక్సీ ఫోన్‌లలో సెక్యూరిటీ లోపాలు ఉన్నాయని, వెంటనే తమ ఫోన్‌లను అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్‌నస టీమ్ (సిఇఆర్‌టి-ఇన్) నుంచి ఈ హెచ్చరికలు వచ్చాయి. శాంసంగ్ పాత, కొత్త మోడల్‌లలో భద్రతలో పాలున్నట్లు స్పష్టం చేసింది. శాంసంగ్ గెలాక్సీ ఫోన్లలో భద్రత లోపాలున్నట్లు పేర్కొంది. సైబర్ నేరస్తులు లక్షల మంది శాంసంగ్ ఫోన్‌లలోని వ్యక్తిగత డేటాను తస్కరించే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించింది. ఇప్పటికే ఉన్న శాంసంగ్ వినియోగదారులు తమ ఫోన్ ఆపరేటింగ్ సిస్టమ్ లేదా ఫర్మ్‌వేర్‌ను వెంటనే అప్‌డేట్ చేసుకోవాలని కోరింది. శాంసంగ్ ఫోన్‌లలో లోపాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో సైబర్ నేరస్తులు యూజర్ల వ్యక్తి గత డేటాను దొంగిలించే ప్రమాదం ఉందని పేర్కొంది. యూజర్లు శాంసంగ్ సంగ్ ఆండ్రాయిడ్ వెర్షన్ 11, 12, 13, 14లోని ఆపరేటింగ్ సిస్టంను అప్‌డేట్ చేసుకోవాలని వివరించింది. భారత ప్రభుత్వం ఈ వారంలో అదనపు భద్రతా హెచ్చరికలను జారీ చేసింది.



# బిసిసిఐకి భారీ రాబడులు

**ముంబై, డిసెంబర్ 15:** ప్రపంచంలో అత్యంత ధనికమైన క్రికెట్ బోర్డుగా భారత క్రికెట్ నియంత్రణ సంస్థ బోర్డు ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసిసిఐ)కు పేరుంది. గత ఐదు ఆర్థిక సంవత్సరాల్లో రూ.27,411 కోట్ల మొత్తం ఆదాయాన్ని ఆర్జించింది. క్రికెట్ రెగ్యులేటరీ బాడీకి మీడియా హక్కులు, స్పాన్సర్‌షిప్‌లు, ఇంటర్నేషన్ క్రికెట్ కౌన్సిల్ నుంచి ఆదాయం వస్తోంది. 2021-22 ఆర్థిక సంవత్సరానికి బిసిసిఐ రూ.1,159 కోట్ల ఆదాయపు పన్ను చెల్లించింది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో బిసిసిఐ ఆదాయపు పన్ను రూపంలో రూ.844.92 కోట్లు చెల్లించింది. 2019-20లో చెల్లించిన రూ.881.29 కోట్ల కంటే కొంచెం తక్కువగా ఉంది. 2019లో బోర్డు రూ.815.08 కోట్లను పన్నులుగా చెల్లించింది. 2017లో చెల్లించిన రూ.596.63 కోట్ల కంటే ఎక్కువ. 2021-22 ఆర్థిక సంవత్సరానికి బిసిసిఐ రూ.7,606 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.